
ఆంధ్రదేశగ్రంథాలయసంఘము బెజవాడ

# గ్రంథాలయ సర్వస్వము

ధాత, మాఘము — మార్చి, ౧౯౩౭



వారణాసీపురమునందలి దేవళములు

సంపుటము ౧౧

సచిత్రమాసపత్రిక
బెజవాడ

సంచిక ౧౦

# ఉత్తమ గ్రంథముల కానుక

ఆంధ్రదేశగ్రంథాలయ సంఘసభ్యులై, చందాలుచెల్లించిన గ్రంథాలయములవారికి మాత్రమే.

**I. గీతాభూమిక**

౧౧౮ పుటలు - స్టిఫ్ బైండు - మేలుకాగితము - అమూల్యగ్రంథము. శ్రీ అరవిందయోగీంద్రుని బంగాళి గ్రంథమునకు శ్రీ గొట్టిపాటి వెంకటసుబ్బయ్యగారి తెనుగు అనువాదము. ఇది శ్రీ చల్లపల్లి రాజాగారి ఔదార్యమువలన లభించినది, పోస్టేజీ ఉచితము.

**II. వల్లూరి సూర్యనారాయణరావు, బి. ఏ., బి. ఎల్. గారిచే ప్రకటితములగు ఉత్తమ గ్రంథములు.**

పై గ్రంథములు కానుకగా పొందగోరు గ్రంథాలయములవారు దిగువ చిరునామాకు వ్రాయవలెను.

కార్యదర్శి,
ఆంధ్రదేశ గ్రంథాలయసంఘము, బెజవాడ.

షరా:— "గీతాభూమిక :" భీమవరము - తణుకు - తాడేపల్లిగూడెము - రేపల్లె - తెనాలి - బెజవాడ ధర్మవరము తాలూకాలలోని గ్రంథాలయములవారు ఆ యాతాలూకా గ్రంథాలయసంఘముల నుండియు, బెజవాడ-గుంటూరు, కాకినాడ, విశాఖపట్టణములలోని గ్రంథాలయములవారు ఆయా పట్టణగ్రంథాలయ సంఘముల నుండియు పై గ్రంథమును పొందగలుగుదురు.

---

# గ్రంథాలయ సర్వస్వము

చందా : ఆంధ్రదేశ గ్రంథాలయసంఘ సభ్యులకు సభ్యత్వపుచందాతో రు 3 లు మాత్రమే.
ప్రతినెల 5-వ తేదీని వెలువడును.

వ్యాసములు:-గ్రంథాలయశాస్త్రము - ఆంధ్ర వాఙ్మయము, ఆంధ్రాభ్యుదయము, జాతీయ పునర్నిర్మాణములను గూర్చిన అనుభవ పూర్వకములైన వ్యాసములు, గ్రంథాలయ సంఘముల యొక్క నివేదికలు, వృత్తాంతములు, గ్రంథముల విమర్శనములు ఇందు ప్రకటింపఁబడును.

పటములు:—గ్రంథాలయ భవనములయు, గ్రంథాలయ సభలయు, గ్రంథాలయసేవకులయు, సంస్థలయు పటములు ఇందు ముద్రింపఁబడును. ఫోటోలుపంపువారు బ్లాకులఖర్చులు తామే భరింపవలెను. లేదా బ్లాకులుచేయించి పంపవలెను.

### హెచ్చరిక

ఈ పత్రిక ప్రతినెల ౫-వ తేదీని వెలువడును; కావున వ్యాసములను పంపువారు ఏ నెల పత్రికయందు అవి ప్రకటింపవలెనో దాని వెనుకటినెల 15-వ తేదీకి పూర్వమే పంపవలయును. పటములను వెనుకటినెల 1-వ తేదీకి పూర్వమే పంపవలయును.

### ప్రకటనముల రేట్లు

| | |
|---|---|
| ఒకసారి 1 పుటకు | రు 20-0-0 |
| ఒకసారి ½ పుటకు | రు 12-0-0 |
| ఒకసారి ¼ పుటకు | రు 6-0-0 |

వివరములకు :—

మేనేజరు, గ్రంథాలయసర్వస్వము, బెజవాడ.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘము.

# చందాదారులకు హెచ్చరిక!

౧౯౩౬ సం॥ ము అక్టోబరు నెలసంచికలో గ్రంథాలయసర్వస్వము వీ. పీ. గా పంపనక్కఱలేకుండ చందాసొమ్ము మనిఆర్డరుగా పంపవలెనని చందాదారులకు మనవిచేసియుంటిని. నామనవిని మన్నించి కొందఱు చందాలు పంపిరి. వారికెల్లరకును పెక్కువందనములు. చందాలు పంపవలసినవారు మఱికొందఱు ఉన్నారు. అట్టివారు అందఱును ఈసంచిక అందినవెంటనే తమ చందాసొమ్ము త్వరలో మనిఆర్డరుగా 'మేనేజరు గ్రంథాలయసర్వస్వము గవర్నరుపేట బెజవాడ.' అనుచిరునామాకు పంపకోరెదను. ఏకారణముచేతఁగాని అటుల పంపఁజాలనివారు తమ చందా ఎప్పుడు పంపుదురో తెలుపుచు జాబువ్రాయవలెను. ఎటులయినను వారిచందాలు ఏప్రిలు ౫ తేదీ లోపున మాకార్యస్థానమునకు చేరవలెను. అటుల చందాపంపనివారికి ఏప్రిలు సంచికరానిచో అది వారిలోపమే అగునుగాని మాలోపమెంతమాత్రము కాదని హెచ్చరించుచున్నాము. ఏప్రిలు నుండి క్రొత్తసంవత్సరము ప్రారంభమగును.

ది ౫—౩—౧౯౩౭,
బెజవాడ.

మారేపల్లి రామచంద్రశాస్త్రి,
కార్యనిర్వాహక సంఘాధ్యక్షుఁడు.

---

# ఏలూరు హిందూ యువజన సంఘము.

ఈ సంస్థతాలూకు 1936 సం॥ డిశంబరు ఆఖరుకు తేల్చబడిన ఆదాయ వ్యయముల పట్టిక సంగ్రహము.

| జమ | | ఖర్చు. | |
|---|---|---|---|
| రు 86,212-10-6 | శాశ్వతనిధి ధర్మము. | శాశ్వత ధర్మకర్తల బాకీలు | రు 12,386- 7-[illegible] |
| 920- 0-0 | వడ్డీల తాలూకు ప్రత్యేకించిన ధర్మము. | స్థిరాస్తి. | 51,427- 2-0 |
| | | గ్రంథములు. | 17,329-12-6 |
| 4,116- 6-6 | బాధ్యతలు. | ఫర్నిచరు వగైరా. | 6,461- 9-0 |
| | | ప్రోనోటూ బాకీలు వగైరా. | 3,632- 0-0 |
| | | ఓతానిలవ. | 12- 2-1 |
| రు 91,249- 1-0 | | | రు 91,249- 1-0 |

ఏలూరు,
ది 7—1—37.

కె. మధుసూదనరావు,
రెజిష్టర్డు అకౌంటెంటు.

# విషయసూచిక


| విషయము. | | | పుట. |
|---|---|---|---|
| ౧. మూగవోయినయది గొంతు | ... | ... | 363 |
| ౨. స్వాగతము మీకు శాసనసభ్యులార ! | ... | ... | 364 |
| ౩. స్వయం సంపూర్ణత్వమునకు తావులేదా? | ... | ... | 366 |
| ౪. అహంభావము | ... | ... | 368 |
| ౫. గ్రామస్థుల అజ్ఞానమును తొలగించు సాధనములు ఏవి ? | | ... | 369 |
| ౬. మన గోసంపద | ... | ... | 373 |
| ౭. లోకవార్తాలహరి | ... | ... | 377 |
| ౮. పడవలు - రాకపోకల సౌకర్యములు | ... | ... | 381 |
| ౯. పంచదార పరిశ్రమ | ... | ... | 383 |
| ౧౦. గ్రంథాలయోద్యమము గ్రామస్థుల కెట్లు సహాయ పడగలదు? | | ... | 384 |
| ౧౧. సాటిలేని జీతబత్తెములు | ... | ... | 385 |
| ౧౨. బ్రిటిషుఇండియాలో ప్రజల ఆరోగ్యస్థితి - వైద్యసహాయము | | ... | 386 |
| ౧౩. ఇండియా బడ్జెట్టు | ... | ... | 389 |
| ౧౪. గ్రంథవిమర్శనము | ... | ... | 391 |
| ౧౫. స్త్రీనీతి రత్నావళి. | ... | ... | 393 |
| ౧౬. లౌకిక దర్పణము | ... | ... | 394 |
| ౧౭. ఖురాన్ షరీఫ్ వాక్య రత్నావళి | ... | ... | 394 |
| ౧౮. నివేదికలు | ... | ... | 395 |
| ౧౯. మిడుతలదండుపై దండయాత్ర | ... | ... | 398 |
| ౨౦. గ్రంథాలయ వృత్తాంతములు | ... | ... | 399 |
| ౨౧. సంపాదకీయములు | ... | ... | 400 |

3

RSVM01A164

# గ్రంథాలయసర్వస్వము.

| సంపుటము ౧౦ | ధాత - మాఘము - మార్చి ౧౯౩౭ | సంచిక ౧౦ |
| --- | --- | --- |

సంపాదకులు:

గాడిచెర్ల హరిసర్వోత్తమరావు, ఎం. ఏ.

మారేపల్లి రామచంద్రశాస్త్రి.

అయ్యంకి వేంకటరమణయ్య.

## మూగవోయినయదిగొంతు!

శ్రీ కొమర్రాజు వినాయకరావుగారు

తెలిచలువయుపల మ్మస్మదీయహృదయ;
మాత్మయందున చైతన్య మనుభవింపఁ
గొట్టుకొనుచున్నయది కోర్కి-గుబురుకొనగ!
ఓతరుణశిల్పి! యాలించు; నాతలంపు
మనమునం దిడి మన్నించు; తనువు దిద్ది
నీ కళాదృష్టితో యులి తాకిఁ వైచి
భువన మోహనమూ ర్తిత్వమును వెలార్పు!

*  *  *  *

మధుర భావమహాంభోధి మానసమ్మ
నాయది, నవకవీశ! యానంద మొదవ
గీతికా గంధకౌసుమ కీర్తి కావ్య
మాలికా స్వరూప మొసగుమా! రచించి.

*  *  *  *

మూగవోయినయది గొంతు! సాగి రాదు!
మంజు మధుగాన వాహినుల్ మ్రానుపడియె!
దివ్యగాయక! గళవీణఁ నవ్యశక్తి
వోసి, భావతంత్రుల మీటవోయి! మొరయుఁ
అమృత మధురతరంగిత మాత్మగీతి!

# స్వాగతము మీకు శాసనసభ్యులార!

ఇప్పుడే ఎన్నికలు ముగిసినవి. మద్రాసు శాసన సభలకు సభ్యు లేర్పడినారు. మూడు పార్టీలు ఈదక్షిణ రాజధానిలో గెలుపు గోరి సమరము సల్పినవి. కాంగ్రెసు పక్షమువారు బహుళ సంఖ్యాకులుగా విజయము గాంచినారు.

ఏయే పక్షమువారికి ఎన్నిస్థానములు లభించినది తెలుపుపట్టిక క్రింద నిచ్చితిమి.

| | |
|---|---|
| కాంగ్రెసు | 159 |
| స్వతంత్రులు | 24 |
| జస్టిసు | 15 |
| ఆంగ్లేయులు, ఆంగ్లో - యిండియనులు | 9 |
| ముస్లిము లీగు | 4 |
| ముస్లిం పార్లమెంటరీ బోర్డు | 3 |
| పీపిల్సు పార్టీ | 1 |
| | 215 |

ధరావతులను కోల్పోయినవారు

పీపిల్సు పార్టీవారు 63 మంది అభ్యర్థులను నిలువబెట్టిరి. వీరిలో ఒకరు మాత్రమె గెలిచిరి. నిర్ణీతసంఖ్యవోట్లు రానందున 23 మంది ధరావత్తులను కోల్పోయిరి. జస్టిసు పక్షమువారు 126 మంది అభ్యర్థులను నిలువబెట్టిరి. వీరిలో 15 మంది మాత్రమె గెలిచిరి. 14 మందికి ధరావత్తు పోయినది. ఏపక్షమునకు చేరనివారు 182 మంది ఎన్నికలయందు పోటీచేసిరి. వీరిల్లో 54 మందికి ధరావత్తులు పోయినవి. ఈవిధమున మొత్తము మీద 91 మందికి ధరావత్తులు పోయినవి. తలవనితలంపుగ ప్రభుత్వమువారికి రూ 22750/- ఆదాయము ఈమూలకముగా నేర్పడినది.

* * * *

వోట్లమొత్తముసంఖ్యలనుబట్టి చూచినను ఈ కోస్తాలో కాంగ్రెసుపార్టీకే మహత్తమ విజయము కన్పించుచున్నది. పోటీ లేకుండా యూరోపియనేతర స్థానములు 15 టికి అభ్యర్థులు గెలిచిరి. అందులో 8 కాంగ్రెసువారివి. 4 జస్టిసు వారివి. 3 ఇతరులవి ఎలెక్షనులో వేయబడిన వోట్లు మాకు తెలిసినంతవరకు 41,16,630. ఇందులో కాంగ్రెసువారికి వచ్చినవి 26,95,782 అనగా నూటికి 66. ఇదేరీతిని లెక్క తేల్చగా జస్టిసుకు నూటికి 17. పీపిల్సుపార్టీకి 4½. ఇతరులకు 12½ వచ్చినవి.

* * * *

ఇండియా అంతటను అప్పరు ఛేంబరు ఎలెక్షనులలో ఆసభలో మెజారిటీ కాంగ్రెసు వారు పొందగలిగినది మన కోస్తాలోనే. 46 స్థానములలో 27 టిని వీ రాక్రమించిరి. లోయరు చేంబరులో ఆరుకోస్తాలలో కాంగ్రెసుకు మెజారిటీలు కలిగినవి. అందులో నంతట మనకోస్తాయే అగ్రస్థానము వహించినది. మనకోస్తాలో నూటికి 74 స్థానములు కాంగ్రెసుకు లభించినవి; బీహారులో 63.75; మధ్యపరగణాలలో నూటికి63; ఒరిస్సాలో 60; సంయుక్త పరగణాలలో 58.3; బొంబాయిలో 50.3.

* * * *

గెలిచినట్టి సభ్యు లందరకును స్వాగత మందిచ్చుచున్నాము. వోట్ల సమరము వోట్లునిర్ణయముజరిగిన తరువాత నడువరాదని వీ రెల్లరును జ్ఞాపక ముంచుకొనదగును. ఏ రైతు తనకు వోటిచ్చినాడా, ఏయూరు తనకు వోటువేసినద్దా, ఎవ్వరు వేయలేదా యను చింత వీ రెవ్వరికిని ఉండతగదు.

దేశము పరతంత్రమయి యున్నది. రైతు బీదపడి యున్నాడు. గ్రామజీవనము కృశించి నశించి యున్నది. విజ్ఞానము విలుప్తమయి యున్నది. వ్యవహారములు చెలరేగినవి. ఐక్యత చెడియున్నది. అటవీశాసనముబోటి కఠోర శాసనములు గ్రామవాసిని నిరాశాపరవశుని గావించినవి. తానిచ్చిన నేటివోటు తనకష్టముల నపనయించునని, తనకన్నముపెట్టునని, సామాన్య జీవి ఆశించుచున్నాడు. కాబట్టి అతని సేవయే పరమావధిగా పార్టీలను మరచి, పరస్పరవిరోధములను మరచి, శాసనసభ్యులు కృషిసల్ప వలసి యున్నారు.

* * * *

పరిపాలనాసౌకర్యమునకై రాష్ట్రము జిల్లాలుగా విభజింపబడినది. ప్రతిజిల్లాకును నేటి శాసనసభలలో నలుగురికి తక్కువగాని ప్రతినిధు లున్నారు. వీరు నిరంతర పరిశ్రమచేసి తమకు గల కాలమును సద్వినియోగ పఱచి ప్రజాసేవ యొనర్తురనుటకు సందేహములేదు. కాని వీరిలో పల్వురు ఇతర కార్యాసక్తులుగా నున్నారనుటయు నిజమె. తమతమ వృత్తులలో పనిచేసి జీవనము సంపాదించుకొనక వీరిలో ననేకులు జీవితము గడపజాలరు. కాబట్టి ప్రతిజిల్లాలోనిప్రతినిధులును శాసనసభా కార్యమునకు ప్రత్యేకకార్యస్థానమును ఒద్దికగా నేర్పఱచికొని, సమర్థులగుకార్యపరులను నియమించుకొని సౌకర్యములు కోరునట్టి ప్రతిగ్రామమునకును సేవయొనర్చునట్టి సంస్థగా ఆకార్యాలయమును నిర్వహింపవలసి యుందురు. గ్రామగ్రామములోను ఉచితమగు గ్రామసంస్థ లేర్పఱచి, ప్రజలతో సంబంధము పెట్టుకొని వారికోర్కెల నీడేర్ప ప్రయత్నించ వలసి యుందురు. అక్షరజ్ఞతను వ్యాపింపజేసి, యుక్తవయస్సు వచ్చిన ప్రతి వ్యక్తికిని వోటు సంపాదించి యిచ్చి తమప్రాతినిధ్యపు విలువను విస్తరింపజేసికొనవలసి యుందురు. సర్వభేదాభిప్రాయముల సమన్వయము ప్రజలజీవితమునకు ఎంతవరకు సమకూర్చ వచ్చునో అంతవరకు సమకూర్చి ప్రజాసేవ కుంటువడక జరుగునట్లేర్పఱుప వలసియుందురు. గ్రంథాలయోద్యమము ఈమహత్కార్యమున ప్రజాప్రతినిధులకు తోడునీడగా ఉపచరింపగల దని నమ్మదగియున్నది. దీనిని వినియోగించుకొనుభారము ప్రజాప్రతినిధులదే యని ప్రత్యేకము చెప్ప నక్కర లేదు.

* * * *

దేశమాతను గొల్చెడు ధీరులార!
సర్వజన సేవగోరెడు సరసులార!
విమలయశమును వాంఛించు వీరులార!
స్వాగతము మీకు శాసన సభ్యులార!.

గా॥ హ॥


# వీణ

తెనుగు మాసపత్రిక

సా॥ చందా డిసెంబరువరకు రు 2 లు

తేలప్రోలు - కృష్ణాజిల్లా.

# ప్రతిభ

త్రైమాసపత్రిక

సంవత్సరచందా రు 2 లు

నవ్యసాహిత్యపరిషత్తు, గుంటూరు.

# స్వయం సంపూర్ణత్వమునకు తావు లేదా?

శ్రీ గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు

పందొమ్మిదివందలపదునెనిమిదిలో ముగిసిన యుద్ధానంతరము స్వయంసంపూర్ణత్వమనేమాట ప్రచారములోనికి వచ్చినది. ఒక్కొక్క దేశము కూడ తనకుకావలసిన కూడు, గుడ్డ, నివాసము, సంరక్షణోపాయములు, తానే నిర్మించుకొనుటకు ప్రయత్నించినది. అట్టిప్రయత్నము ఎంతవఱకే యే దేశములలో సాగిన దనే విమర్శతో మన కిప్పుడు పని లేదు. మన దేశముబోటి అంకితమైన దేశాలకు మాత్రము ప్రభుత్వాలవారు ఈ సూత్రాన్ని సమన్వయము చేయ లేదు. కారణము వేరేమీ కాదు. సామ్రాజ్యాలేలేప్రభుత్వాలన్నీకూడ విదేశవ్యాపారముమీద తమసౌఖ్యాలకు, పదవికి, ఐశ్వర్యానికి, ఆధారపడియున్నవి. సామ్రాజ్యభాగాలలో స్వయంసంపూర్ణత్వ సూత్రాన్ని అమలులోపెట్టితే ఈ ఆధారము చెదరిపోతుంది.

* * * *

నిజంగా స్వయంనిర్ణయసూత్రము గెలువగలదా ప్రయోజనకారేనా అనే విషయము ఆలోచింపతగ్గది.

* * * *

ఇది గెలువగల దనటానికి ఎక్కువవ్యాఖ్యాన మక్కఱ లేదు. ప్రపంచంలో నేటిదినము జనసంఖ్య రమారమి రెండునూర్లకోట్లు. ఇందులో చాల ఎక్కువ భాగము అనగా నూటికి 98.4 వంతులు ఏయే దేశమువారు ఆయా దేశములో నివసిస్తూ యున్నారు. రెండుకోట్ల ఎనబదిలక్షలు మాత్రము వేరే దేశాల్లో ప్రవాసమున్నారు. అంటే అర్థ మేమి? ఏదేశములో ప్రజలు ఆదేశములో మేలుగానో కీడుగానో జీవనము చేస్తూన్నారన్నమాట. వీరందరిని ఆ దేశము భరిస్తున్న దన్నమాట.

* * * *

నిజమే, కొన్ని దేశాలలో ఆ దేశములోని ప్రజలకు తగిన భోజన సామగ్రి తయారు కావడము లేదు. వస్త్రము కొన్నిచోట్ల చాలతక్కువ పడుచున్నది. కాని ఇందుకు కారణము దేశాలలో సదుపాయాలు లేక పోవడము కాదు. ఆవశ్యకమైతే బహు జనాన్ని భరింపగలదేశాలు లేక పోవడము గాదు. మరేమంటే కొన్ని దేశాల్లో పనికిమాలినవస్తువులు అఖండంగాఉత్పత్తిచేయడము. స్థానికంగా అవసరమైనాఅవసరముకాకపోయినా, పనికివచ్చినా పనికి రాకపోయినా, ఇతర దేశాలమీద వానిని తోయడము, ఆ దేశాల ప్రజలనిర్మాణకౌశలము నశింప జేయడము, మొదటి కారణము. అన్ని దేశాల్లోను ప్రజల్లో కొంత భాగమైన పనిపాటలు చేయకుండ సోమరులుగా కూర్చొని భోగాలు అనుభవించడానికి అలవాటు పడడము రెండవ కారణము. విస్తారమైనభూభాగము గలిగి జనసాంకీర్ణ్యము లేకుండ వుండే ఆఫ్రికా, ఆస్ట్రేలియా ఇత్యాది దేశాలను కొన్నికొన్ని రాష్ట్రాలవాళ్లు ఏనాడో కలగబోయేతమసంతతులు సోమరులుగా బ్రతకనీ గాకయని పట్టిపెట్టుకోవడము మూడవ కారణము. స్వయం నిర్ణయసూత్రాన్ని సాధ్యమైనంతవరకు ప్రచారము లోనికి తెస్తే ఈమూడు కారణాలను నశింపజేసే పరిస్థితులు ఏర్పడు ననడానికి సందేహము లేదు. ఒక్కమారు మాత్రము జరుగవలె. స్వయంసంపూర్ణత్వము బల

వంతమయినరాష్ట్రాలు తమబలాన్ని నిలవబెట్టుకోడానికి, ఇతరుల అభివృద్ధిని అరికట్టడానికి, వినియోగించుకోనరాదు. వస్తునిర్మాణంలోను, వస్తువినిమయములోను, ప్రపంచములోని ఏప్రాంతానికి ఆప్రాంతము తనసర్వప్రజలచేత కృషి జరిపి, తనంతటతాను సుఖజీవనము చేయతగునను సూత్రం ప్రపంచాభిప్రాయముచేత మానవసంఘాన్ని కట్టివేయవలె. నిరుద్యోగులైన ప్రజలను ఖాళీదేశాలకు పంపేటటువంటి అధికారము, వారికి సౌకర్యాలను కలిగించేటటువంటి శక్తి, సర్వరాష్ట్రసమితి సంస్కరితమై వహించవలె. అంతవరకు ఏరాష్ట్రపు ప్రజలు ఆరాష్ట్రములో శాంతియుతమైన మార్గాలలో స్వయంసంపూర్ణత్వసిద్ధికి పాటుపడడము అత్యావశ్యకము. అది జరుగగలదనడానికి నేడు మన దేశంలో జరుగుతూఉండే ఖద్దరుద్యమమే సూచన.

* * *

గాంధీజీ యాజమాన్యమున ఆరంభమైన గ్రామపరిశ్రమ పునరుద్ధరణప్రయత్నము ఈ సూచనను బలపఱచుచున్నది. గ్రామపునర్నిర్మాణకార్యమునకు ఇది సాధన మగుచున్నది.

* * * *

కొందరనుకొనునట్లు స్వయంనిర్ణయ సూత్రము మనలను అనాగరతకు నడపునట్టి సూత్రము కాదు. యంత్రములద్వారా వస్తునిర్మాణమును జేయుకౌశలము ఇందు నశింపదు. ఇందు నశించునది మానవానందమును కృశింపజేసిన కేంద్రీకృత వస్తు నిర్మాణ ప్రయత్నము మాత్రమే యగును. విద్యుత్ప్రవాహము ఇంటింటికి తెచ్చుటకు సావకాశము కల్గిన ఈ దినములలో పరిశ్రమకేంద్రీకరణము అనావశ్యమనుట ఋజువైనది. కాబట్టి అత్యుత్తమ నాగరక సౌకర్యములు స్వయంసంపూర్ణత్వప్రయత్నములో లుప్తములు గావు. ఇది గమనించి లోకము కల్యాణ మొందదగియున్నది. ప్రతి వ్యక్తియు తన బాహుబల బుద్ధిబలములను ఉపయోగించి, వస్తునిర్మాతయై, ఆనందము పొందదగియున్నాడు. ఇది మహాపరివర్తనమనుట నిజము. శాంతియుతముగ జరిపినప్పుడు ఇది సులభసాధ్యము.


# ఆంధ్రవాచస్పత్యము.

ఇందు రమారమి 50,000 సంస్కృత పదములు, 30,000 తెనుఁగుపదములులు, పర్యాయపదములతో కలవు. మఱియు జాతీయములును, న్యాయములును, సంఖ్యావాచకములును, జ్యోతిష, వైద్య, వ్యాకరణ, ప్రకృతి శాస్త్రీయపదములును గలవు. నెలకు 100 పుటలు చొ॥ అచ్చగుచున్నది.

—♦ ముద్రణకు ముందు సహాయము చేయువారి పద్ధతులు ♦—

నెం 1 సహాయకులు—25 రూపాయలు ముందుగా చెల్లింపవలయును.

చందాదార్లు—అచ్చయిన అచ్చులుగల సంపుటమునకు రు 5—0—0 ను, హల్లులలో క, చ, ట వర్గముల రెండు సంపుటములకు 5—0—0 లును ఇచ్చి- రాబోవుభాగములకు 100 పుటలకు 1—0—0 చొ॥ న 10 నెలలవఱకు దయచేసినచో వారికి మిగతాభాగము లుచితము. నిఘంటువు ఖరీదు ముగిసినపిదప రు 5—0—0లు.

కొట్ర శ్యామలకామశాస్త్రి,
కరప, కాకినాడ తాలూకా, తూ॥ గో॥ జిల్లా.

# అహంభావము

శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రి గారు

అహంభావము అనగా అహంకారముయొక్క రహస్య మేమి? తాను ఇతరులందరికంటె హెచ్చు అనునదియే దీనిమూలము. సౌందర్యముచేత, ధనముచేత, విద్యచేత, అధికారముచేత, బలము చేతబలగముచేత తానితరులకంటెఅధికుడననియు, తనపలుకే నేటుగానుండవలెననుకోరిక దీనిబీజము. ఇవి అన్నియు లౌకికముగా గౌరవకారణములై యున్నవి. ఆ గౌరవమే తలతిరుగుటకు హేతు వగుచున్నది. ఆధిక్యతకు బునాదులైన పైలక్షణములు నశ్వరములు; సుస్థిరములు కావు. అందుచేత ఈ లక్షణములు మారినకొలది, గౌరవము క్షీణించుచుండును. అది తరిగినకొలందియు, దుఃఖము గలుగుచుండును. మరొకరియందు ఈ గుణములు కనుపడుచుంటచేత వారికి ఈ గౌరవము లభించుచుండును. అందుచేత రెండవవానియందు ఈర్ష్య ఏర్పడును. ఆగౌరవము తగ్గించుటకు కృషి సాగును. రంధ్రాన్వేషణము, అబద్ధము, పరనింద, మొదలగు కల్మషములు పొడసూపును. హృదయశాంతి నశించును.

* * * *

పైకారణములుగాక, ధర్మవాసనచేతపూజ్యత కలుగును. అది ప్రబలినకొలది పూజ్యత దృఢమగుచుండును. అది తరిగినచో, గౌరవము సన్నగిల్లును. ప్రబలుచున్నపుడుగూడ ఒక్క భయకారణము గలదు. ఈగౌరవము వ్యక్తిపరమనియు, తనదేహమునకనియు, భ్రమ కల్గినచో, ధర్మచ్యుతి సంభవించును. అప్పుడు పరులు చూపుగౌరవము వినాశ కారణ మగును. ధర్మసంబంధమైనకార్యములు చేయుచు, తనకేల గౌరవము కలుగ లేదని ప్రశ్నించునపుడు నష్టబీజము మొలకెత్తును. ఊపిరి పీల్చుట ఎట్లు సహజమో, ఎట్లు గర్వకారణము కాదో, అట్లే వ్యష్టిధర్మాంకురములు అవలీలగా వర్ధిల్లవలెను.

* * * *

అహంకారము నశించినఆత్మవికాసము విస్తరిల్లును. ఏకబిందువు, బిందుసందోహములుచేరును. సమిష్టిఅగును. విశ్వమే కుటుంబ మగును.

అహంకారము దైవమునెడ, ఋషులయెడ గూడ తలలెత్తును. దేవుని ఊరేగించునపుడు, ప్రతిగృహమునెదుట నిలుపుట, హారతి తీసికొనుట, అహంకారమునకు దారితీయుచున్నవి. నాబజారుకు రానపుడు నాయింటిముందర ఆగనపుడు నేను హారతి యియ్యను అని ధిక్కారముగా మారును. వికలాంగులకును దుర్బలులకును, రోగులకును, దర్శనభాగ్యము సమకూర్చుటకై ఊరేగింపును ఉద్దేశించిరి. కాని దృఢగాత్రులకు సోమరితనము కూర్చుటకు గాదు భక్తిబీజములు పెరిగినకొలదియు, భక్తుడు భగవంతునివైపునఆలయమునకే పరుగిడును. భగవంతుడు గద్దె దిగి పాదముపై వ్రాలుభక్తుని కరకమలముల లేవనెత్తును. దూడ అమ్మా! అనగానే ఆవు అంభా!యని గోలపెట్టును. రెండును పరువిడి మధ్యమార్గముననే మిళితమగును.

* * *

అహంకారవికారచిహ్నములు మహాత్ముని సంచారకాలమున బయలుపడెను. మహాత్ముని నేనే నడిపించవలెను. మాగ్రామమే ఆయన రావలెను. మాయింటికే రావలెను. మాకే పరిచయము కలిగించవలెను. మహాత్ముడున్న చోటికి బోయి దర్శించుట, మాట్లాడుచోటికి

పోయి వినుట, వచ్చినచోటనే కానుకలర్పించుట, యీ శుభగుణములు కొందరిలో కనుపడుట లేదు. సభ వేళకు రాక, ఆలస్యముగా వచ్చి మాకు దర్శనము వెంటనే కల్పించుమనుట ఇట్టిదియే. దోవలో అడ్డుగా నిలుచుట, ఆటంకములు నేర్పరుచుట మరింత విపరీతము. అహంకారమునకు తోడు, హ్రస్వదృష్టి, ఒకొక్కప్పుడు దుష్టత్వము గూడ. ఆయన సౌకర్యము ఆలోచించకపోవుట, భక్తిలో మూఢత్వము, తనకై తన గ్రామమునకై కొలదివ్యవధికోరుట, ఇచ్చినవ్యవధిని పెంచమనుట, తృప్తికాలేదనుట, స్వార్థము, ముందు తోసికొనవచ్చుట, నీచత్వముగూడ. ఆంగ్లమున మనాపోలి అన్నట్లు, పరులకు లేకుండ తనకు ఒక్కరికే అవిచ్ఛిన్న ఏకైక స్వత్వము గోరుట పరపీడాకరము. మొయిలుచాటున ఉన్నను అంధకారము బాపు మిత్రునివలె, మబ్బులో మణిగియు శాంతినొసంగు చంద్రునివలె, శరీరములో మెదిగియు ఆహారరసము లొసంగు అంతరింద్రియమువలె, ఆకులలో కాకరకాయవలె కన్నులకు కానపడక, భీరునివలె వెనుక నిల్చి, ధీరునివలె ధర్మపదము తొలంగక, పంచభూతములవలె ప్రయోజనము గోరక, తల్లివలె బిడ్డలుక్షేమమునే వాంఛించి మించి సేవచేయుట, శ్రేష్ఠము. కన్నువిసరెడి చూపును, పెదవిదాటెడి పలుకును, కరచరణముల వెల్వడు చర్యను విమర్శించుకొని, సాగువాడు ధన్యుడుగదా!

# గ్రామస్థుల అజ్ఞానము తొలగించు సాధనములు ఏవి ?

జటావల్లభుల పురుషోత్తముగారు, ఎం. ఏ.

గ్రంథాలయము దేవాలయమువలె పవిత్రమైనదనియు, ప్రతిదినము గ్రామస్థులు దీనిని దర్శింపవలెననియు చెప్పుదురు. దీనిని నేను కొంచెము సవరింతును. గ్రంథాలయము దేవాలయమువలె పవిత్రమైనదని చెప్పుట సరి కాదు. ఏలన గ్రంథాలయముకూడ దేవాలయమే. బ్రహ్మవిష్ణుమహేశ్వరు లనియెడి త్రిమూర్తులు హిందువులకు ముఖ్యదైవతములు. వీరిభార్యలగు వాణీ, లక్ష్మీ, పార్వతులుకూడ అట్లే పూజ్యదేవతలు. ఉమామహేశ్వరులకును, లక్ష్మీవిష్ణువులకును మాత్రమే యాలయములు గలవు కాని వాణీహిరణ్యగర్భుల కాలయములు లేవు. శ్రౌతకర్మలగు యజ్ఞయాగాదులలో గూడ బ్రహ్మకితర దేవతలకు వలెకాక నోటిలోనే స్తోత్రములు చెప్పబడుచున్నవి. అతనియిల్లాగు సరస్వతికిగూడ అట్లే ఆంతరంగికపూజను మనము చేయవలసియున్నది. సరస్వతికి ప్రత్యక్షరూపము గ్రంథము. ఈగ్రంథములను మనమనస్సులలో నుపాసించుటయే యీమెను మన మారాధించుమార్గము. ఇట్టి ఉపాసమున కవకాశమును గల్గించు గ్రంథరూపసరస్వతియొక్క యాలయమే గ్రంథాలయము. ఇతర దేవతలయాలయము లెట్టివో ఈ దేవాలయము కూడ అట్టిదే. కాని యిచటి విశేష మేమన, ఇచటికి వచ్చువారు ఫలములను దక్షిణలను నీయనక్కరలేదు. శ్రద్ధయను దక్షిణ నొసగిన చాలును. ఇతర దేవతలవలె కాక యీ

దేవత సద్యఃఫలము నొసగును. ఒకగంటయో రెండుగంటలో మన మీ దేవాలయములో కూర్చుండి ఉపాసన చేయుచో, దానికి తగిన జ్ఞానధనము మనకు వెంటనే లభించును. దేవాలయములేనిగ్రామమును కుగ్రామమని మనప్రాచీనులు చెప్పియున్నారు. నవయుగధర్మము ననుసరించి సరస్వత్యాలయము లేనిగ్రామమును కుగ్రామమని చెప్పవచ్చును.

### అజ్ఞానమే నీచస్థితికి కారణము

గ్రంథాలయములపవిత్రత యితర విధములచే కూడ స్థిరీకృతము కాగలదు. జ్ఞానమును వ్యాపింపజేయుట గ్రంథాలయములయుద్దేశము. జ్ఞానముకంటెను పవిత్రమైనవస్తువు మఱొకటి లేదని గీత చెప్పుచున్నది.

'నహిజ్ఞానేన సదృశం పవిత్రమిహ విద్యతే'.

మానవులకు పూజ్యత నిచ్చునర్హత లన్నిటిలోను ముందుగ నెన్నదగినది జ్ఞానము. మనువిట్లు చెప్పుచున్నాడు:

"విత్తంబంధుర్వయః కర్మవిద్యాభవతిపంచమీ
ఏతానిమాన్యస్థానానిగరీయోయద్యదుత్తరం."

(ధనము, బంధువు, వయస్సు, ప్రవర్తన, విద్య-ఇవిపూజ్యస్థానములు. ఇందుత్తరోత్తమునన్నది పూర్వపూర్వమున నున్నదానికంటె గొప్పది.)

నేటి ప్రపంచములో భారతదేశ మింత నీచస్థితి నాక్రమించి యుండుటకు మనయజ్ఞానమే కారణము. ముప్పదియారుకోట్లభారతీయులును తమపతనమును గుర్తించి నాగరక ప్రపంచముయొక్క యైశ్వర్యాభివృద్ధులను గ్రహించుచో, ఒక్కదినమైనను ఈదుస్థితియందుండుటకు సమ్మతింపరు. జ్ఞానమునకును భౌతికశ్రేయస్సునకును ఎంతసంబంధ మున్నదో తెల్పునంశము ఒకటి మీకు జ్ఞాపకము చేయుచున్నాను. తమ యధికారకాఠిన్యముచే కార్మికులనణఁగద్రొక్కి వారివలన బాగుపడు మిల్లుయజమానులు తమకార్మికులలోవిజ్ఞానము వ్యాపింపకుండజేయుటకై యత్నించుచుందురు. బొంబాయి మిల్లులలోనికార్మికులలో వయోజనవిద్యాప్రచారము సాగింప బూనుకొనినవారికి ముందుగ ఈచిక్కే కల్గినది. కార్మికులలో ప్రబోధము గలుగజేయుప్రయత్నములను మిల్లుయజమానులు ప్రతిఘటించుటలో ఆశ్చర్యము లేదు. మన మేగుఱ్ఱమును బండికి గట్టి దానిచే చాకిరి చేయించుకొన గోరుదుమో ఆ గుఱ్ఱమునకు గంతలు కట్టుట సహజము. విద్యాప్రచారము గలుగుచో ఆత్మజ్ఞాన ముదయించును. ఆత్మజ్ఞానము నొందినవాడు బంధములనుండి విముక్తు డగును. మనసంఘవిషయములో గూడ ఈజ్ఞానము లేకపోవుటయే గొప్పయనర్థమునకు కారణముగనున్నది. అగ్రవర్ణములవారిచే తిట్లను చెప్పుదెబ్బలను తినుటయే తమ ధర్మమనియు, ఈయత్యాచారముల కెదురు తిరుగుటయే మహాదోషమనియు, నిమ్నవర్ణములవారు భావించుచున్నారు. స్వస్వరూపమును గుర్తింపలేనిహేతువుచే ఈనిమ్నవర్ణములవారు గ్రామములలో పడుచున్నదుస్థితిని తలచుకొనినపుడు సంఘశ్రేయోభిలాషులకును, విజ్ఞాననిరతులకును, హృదయము తరుగుకొని పోవుననుటలో ఆశ్చర్యము లేదు.

### చదువను, వ్రాయను నేర్పుటే జ్ఞానము కాదు.

సర్వానర్థములకును మూలమైన యీ యజ్ఞానమును పారదోల వలెనన్నచో జనసామాన్యముచే గ్రంథములను చదివించుటయే ఏకైకసాధనము కాదు. పెద్దవారిని నే డక్షరములు నేర్చుకొనవలసినదని కోరుటవలన విశేషప్రయోజనముండదు. చదువురానివారికి గూడ జ్ఞానము

కల్గించుటకు గ్రంథాలయములు యత్నింపవలసియున్నవి. ప్రతిదినమునను ఆంధ్రపత్రికను గ్రంథాలయమునెదుట చదువుటయనుపద్ధతిని ప్రారంభింపుడు. 'శ్రుతపాండిత్య' మని చెప్పబడునది సామాన్య విషయము కాదు. శివాజీకి అక్షరములు రా వనుసంగతి మీకు తెలియును. అయిన నేమి? బాల్యముననే అతడుతల్లినుండియు గురువునుండియు ప్రాచీనభారత వీరులచరిత్రను మహారాష్ట్ర దేశచరిత్రను, హిందూధర్మసారమును, గ్రహించి యుండెను. వ్రాయను చదువను నేర్చినవారికికూడ జ్ఞానము లేకుండుట మనము చాలచోట్ల చూచుచున్నాము. ఇట్టిస్థితి కంటె జ్ఞానముండి చదువు లేకుండుస్థితియే మంచిది. పురాణపఠనము, ఉపన్యాసములు మున్నగు నెన్నియో సాధనములచే గ్రామస్థులకు శ్రుతపాండిత్యము కలిగింప వచ్చును.

## గ్రంథములపై రుచికల్పించుట గ్రంథాలయ సేవకుల విధి.

ఆధునికయుగములో లేఖనపఠనములు జ్ఞానమునకు ముఖ్యసాధనములుగ ఏర్పడినవి. కాన వీనికి దోహద మొసగుట తప్పదు. గ్రామస్థులకు చదువు నలవాటుచేయుట మిక్కిలి కష్టముతో గూడినపని. గ్రంథముల పైని రుచిగల్గిననేగాని వారు గ్రంథాలయమునకు వచ్చి గ్రంథములను తీసికొని చదువరు. చదువు కొంత అలవాటయిననేగాని వారికి గ్రంథములపై రుచి కలుగదు. ఈ యన్యోన్యాశ్రయదోషమును పరిహరించుట కొకమార్గము కలదు. గ్రంథాలయనిర్వాహకులు గ్రంథముల నింటింటికి తీసికొనివెళ్లి, వానిని చదువునట్లు గ్రామస్థులను ప్రోత్సహింపవలెను గ్రంథా



లయములు లేనిగ్రామములలోగూడ ఇట్లు గ్రంథములను దీసికొని యీయవలసిన బాధ్యత గ్రంథాలయసేవకులపై గలదు. కెనడాలో గ్రంథాలయములు లేని గ్రామములలో గ్రంథముల నందించుటకై ఒక బస్సు బయలు దేరుచుండును. అది దినమునకు ౨౦ గ్రామములు చుట్టి వచ్చుచుండును.

## ఎట్టిగ్రంథములను చదువవలెను?

ఈ ప్రశ్న ముఖ్యమైనదే యైనను గ్రామగ్రంథాలయములవిషయములో మాత్ర మిది మనలను బాధింప నక్కర లేదు. గ్రామస్థులకెట్టి గ్రంథములపై అభిరుచియుండునో అట్టి గ్రంథములను వారి కంద జేయవలెను. ఆ గ్రంథములు వారిని పాడుచేయునవి కాకున్న చాలును. విద్య యింత తక్కువగనున్న యీకాలములో ఇట్టి గ్రంథములనే చదువవలె నని చెప్పుట విద్యాప్రచారమున కభ్యంతరముగనే ఉండును. గ్రామములోని ప్రాథమికపాఠశాలలో చదువుకొనిన వారు కొన్ని సంవత్సరములలో మరల నిరక్షరాస్యులు గాకుండుటకై వారిచేత ఏదోయొకటి వారి యభిరుచికి తగిన దానిని చదివించుచుండుట అవసరము. వ్రాయను చదువను బాగుగ అలవాటయిన వారిలో పౌరత్వజ్ఞానమును రాజకీయ ప్రబోధమును గల్గించు గ్రంథములను చదువుటను ప్రోత్సహింపవలసియున్నది. అక్షరాస్యుల కందరకును వోటు వచ్చియున్న యీకాలములో ఇట్టివిద్య కావశ్యకత యెంతయో కలదు. అది లేనిచో ప్రజలు తమ వోటధికారమును దుర్వినియోగముచేసి, అనర్హులను శాసనసభలలోనికి పంపెదరు. అదే దేశానర్థముల కన్నిటికిని పునాది.

## తాలూకా గ్రంథాలయ సేవ.

ప్రజలకీవిధముగ ప్రబోధమును గల్గింప వలసిన బాధ్యత ప్రభుత్వము మీదను స్థానికసంస్థల మీదను గలదు. కాని మనదురదృష్టముచే ఈ సంస్థ లీధర్మమును సరిగ నెరవేర్చుట లేదు. స్వార్థత్యాగులైన యేకొలదిమంది వ్యక్తులో యీ పని చేయవలసి వచ్చుచున్నది. పరిస్థితి యిట్లున్నను తాడేపల్లిగూడెము తాలూకాలో ఉన్న సుమారు ౧౧౦ గ్రామములలోను ౫౦ గ్రామములలో గ్రంథాలయములు వెలసియున్నవని వినుటవలన నాకమితానందము కల్గినది. సుమారు నూటికేబది గ్రామములలో గ్రంథాలయములున్న తాలూకా యింకొకటి యాంధ్రదేశములో లేదని నా యభిప్రాయము. ఇంతప్రశంసనీయమగు పని యీ తాలూకాలో జరుగుటకు ముఖ్యకారణ భూతులైన శ్రీ తేతలి సత్యనారాయణగారిని శ్రీ కలిదిండి గంగరాజు గారిని అభినందించుచున్నాను.

## అమూల్యమగు సూచన

గ్రామగ్రంథాలయములను గురించి స్నేహితులొకరు ఒకసూచన చేసియున్నారు. అది అమూల్యమైనదని నేను తలచుచున్నాను. గ్రామస్థులకు తాలూకా ఆఫీసులోను, సబురిజిస్ట్రారు ఆఫీసులోను దొరకుకొన్ని యత్యావసరములైన కాగితములను గ్రామగ్రంథాలయము వారు సేకరించి యుండవలెనని వారు చెప్పియున్నారు. ఇది నిజముగ గ్రామస్థుల కపారమైనలాభమును కూర్చగలదు. తరచుగ లంచములకై సొమ్మిపోయ నవసరములేకుండ పోవును. స్వల్పవ్యయముతో అమితలాభము వచ్చును. గ్రామ గ్రంథాలయోద్యోగి 'గ్రామదినచర్య' అను పుస్తకమునుంచి దానిలో ఏనా డెవరు పుట్టిరో, ఏనా డెవరు చనిపోయిరో ఏనా డెవ రేదావాలో గెలిచిరో మున్నగు నంశములను వ్రాసి యుంచి, ఆ పుస్తకము నందరకు అందుపాటులో ఉంచుచో అది గ్రామమునకు మహోపకారము కాగలదు.

---


## హేరుటోను

భారత దేశ వనౌషధులచే తయారైన లోకోత్తరమగు ఈ సుగంధతైలము తలకు రాచి మర్దనచేయుటచే శిరోజములు సొగగా పెంచి, కాంతి నిచ్చి, కుదుళ్ళ గట్టిపరచును. మెదడునకు చలువ కలుగజేసి, జ్ఞాపకశక్తి వృద్ధి చేయును. తెల్లవెండ్రుకలను క్రమముగా నల్లపరచును. నిద్రలేమిని, విచారమును మాన్పును. వేసవికాలపు ఉష్ణోగ్రతచే కలుగు వ్యాధులనుండి కాపాడును.

## అద్భుత చికిత్స

డాక్టరు టి. బి. రాజుగారి

## తామర తైలము

ఈ తామరమందును ఉపయోగించుటచే తామర తీట, చర్మముపై మచ్చలు, కుష్ఠు మచ్చలు, నివారణ మగును.

డాక్టరు, టి. బి. రాజు,
కృష్ణా ఆయుర్వేదిక్ కెమికల్ వర్క్సు,
ఉండి (పోస్టు), పశ్చిమ గోదావరిజిల్లా.

# మన గోసంపద

శ్రీ గాంధిమహాత్ముడు

బక్రీదు పండుగరోజున ఈవ్యాసము వ్రాయుచున్నాను. బక్రీదు మహమ్మదీయులకు సంతోష దినము; హిందువులకు దుఃఖదినము; హిందువులకు దుఃఖ మేల? గోమాత హిందువులకు దైవతుల్యము; ఈసత్యమును మహమ్మదీయులు తెలిసికొని యుండియు వారు గోవులను బలు లనుపేర వధించుచున్నారు. హిందువు లందరివలెనే నేనును గోవును ప్రేమించువాడనే; శాస్త్రీయ పద్ధతులతో గోసంరక్షణము చేయుటకు నేనొక సంస్థనుకూడ స్థాపించియుంటిని; కాని బక్రీదు సందర్భమున మహమ్మదీయులపై హిందువులు కినుక వహించుటలోనే నేకీభవించి యుండలేదు. మహమ్మదీయులు గోవులను వధించుట వలన అనవసరముగ హిందువుల మనస్సుకు నొప్పి కలిగించుచున్నారు. ఇట్లు చేయుటకు వారి అజ్ఞానము, మూర్ఖతయే కారణ మనుటలో సందేహము లేదు. బక్రీదునాడుకాని ఏ ఇతరరోజున కాని మహమ్మదీయుడు గోవును వధింపవలెనను మతనియమ మెక్కడను లేదు. హిందువులు గోవును పూజించుచున్నారు కదా! హిందువులు గోవును పూజించువారైనను వారే దానిని వధించుటకు మహమ్మదీయులవశము చేయుచున్నారని కొందరు మహమ్మదీయులు వాదింతురు. అట్లైనచో మహమ్మదీయులు అజ్ఞానముగను మూర్ఖముగనున్నను, వారు గోవులను వధించుటకు హిందువులే పరోక్షముగ కారణభూతులగుచున్నారు ఎక్కడ చూచినను గోవులను అమ్మువారుహిందువులే. అట్టితరిహిందువులదుఃఖమునకు కోపమునకును కారణ మగపడదు. సంవత్సరములో ఒక్కరోజున మహమ్మదీయులు వధించుచున్నగోవులకంటె హెచ్చువధలకు హిందువులఅజ్ఞానమే కారణ మగుచున్నది.

ఏటేట జరుగుచున్న పశువధలు, పశువుల స్వాభావికమరణములను గురించిన హృదయ ద్రావక మగునట్టియు, సప్రమాణ మగునట్టియు లెక్కలను నేను సేకరించితిని. ౧౯౩౫ సం॥పు పశువులలెక్కనుబట్టి నూటికి ౮౦ పశువులు స్వభావ మగురోగములచే మరణించుచున్నవనియు, ౨౦ పశువులు వధింపబడుచున్నవనియు తేలుచున్నది. స్వాభావికమరణముల సంఖ్య స్థలబేధములనుబట్టి మారుచున్నది. ఎక్కడ పశుగ్రాసమునకు అవకాశములు బాగుగ నున్నవో, ఎక్కడ వ్యవసాయము జాగ్రత్తగ నడపబడుచున్నదో అక్కడ పశువుల స్వాభావిక మరణములు నూటికి ౨ కంటెను తక్కువగ నున్నవి; కరవుప్రదేశములలో నూటికి ౩౦ కంటెను హెచ్చుగ నున్నవి. ౧౯౩౫ వ సంవత్సరములో బొంబాయిరాజధానిలో ౨౮౪ లక్షల పశువులు ఉన్నట్లు లెక్కలవలన తెలియుచున్నది. వీటిలో తొమ్మిదిలక్షలు (నూటికి ౧౨ వంతున) స్వాభావికమరణమును పొందినవి; రెండు లక్షలు (నూటికి ౩౩ వంతున) వధింపబడినవి. ౧౯౩౫ వ సం॥ లో బ్రిటిషు ఇండియా మొత్తముమీద (బెంగాల్, బీహార్, ఒరిస్సాలతో కలపి) ౮ కోట్ల గోవు లుండెను; ౩ కోట్లకులోపుగా గేదెలుండెను. ౧౯౩౫ - ౧౯౩౦ సం॥ పు లెక్కలను పోల్చిచూచిన గోవుల అభివృద్ధికంటె గేదెల అభివృద్ధి మూడురెట్లు పెరిగిన దని కానన గును.

సామాన్యముగ గోవులయజమానులు హిందువు లనుట అందరికి తెలిసినవిషయమే. వీరు

క్షమింపరాని తమ అజ్ఞానమును పోగొట్టుకొన్నయెడల, స్వాభావికరోగములవలన కలుగు అనేక మరణములను సులభముగ నివారింప కలుగుదురు. ప్రతిసంవత్సరము ఇన్నిమరణములు కలుగుటకు కారణమేమి, ఈ సంపదలోని విపరీతపు దుబారాను నివారించుటకు ఏమిచేయగలము, ఏమిచేయవలెను - అనువిషయములను గురించిన ౨ భాగములు దిగువ ఉదహరింపనైనవి. ఒకప్పుడు గోసంపదనుబట్టియే మానవులఐశ్వర్య పరిమితిని నిర్ణయించెడివారు. అట్టి గో సమితి నేడు మనుష్యులకు పెద్దబరువైనది. ఇది నేటి కరెన్సీవిలువ దిగణీతవలెనే ఉన్నది. కాని ఉన్నభేద మిదియే. పశుక్షీణత అనగా నాణెపు విధానముతో సమతూగు గోవులనాణెములవిలువతగ్గుదల స్వప్రయత్నముచే నివారింప సాధ్యమైనది. ఈ ప్రయత్నము మూడు విధములు:-

౧. మహమ్మదీయులు తమఆహారము కొరకు కాని, బలులకొఱకు కాని గోవధలను మానవలెనని బ్రతిమాలుటలో శక్తిని వ్యర్థపఱుపరాదు. ఆవిషయము వారిగౌరవమునకే వదలివేయవలెను.

౨. గోవులఅభివృద్ధిపట్ల ప్రత్యేకశ్రద్ధ వహింపవలెను. ఇందుకుగాను గేదెపాలు, నెయ్యి వాడుట మానవలెను.

౩. సహజముగ చనిపోయినపశువులచర్మము వాడుట; వాటి యితర భాగముల నన్నిటిని ఆహారముగా తప్ప ఇతరవిధముల పూర్తిగా ఉపయోగించుకొనుట; తోళ్ళ ఊనుపనిని మంచిస్థితిలోనికి తెచ్చుట.

అభివృద్ధికి కావలసిన సాధనములు జంతురక్షణశాలలలోను, గోశాలలలోను దేశమందంతటను సిద్ధముగనే ఉన్నవి. కాని అచ్చటచ్చట ప్రబలినదురభిప్రాయములను తొలగించి ఈ సంస్థలను సక్రమ శాస్త్రీయ పద్ధతులపై నడపుట ఒక్కటియే ఆవశ్యకము.

౧

తోళ్ల సుంకపువిచారణసంఘమువారి నివేదిక నుండి కైకొనబడినది.

(ఇండియా ప్రభుత్వపు కేంద్రప్రచురణశాఖవారిచే ౧౯౩౦ సం॥న కలకత్తాలో ప్రచురింపబడిన ౧వ సంపుటమునుండి)

(సి) గ్రామములలోను, కమేలాలలోను శవములను సరిగా వినియోగింపనందున కలుగుచున్న చెడుగులు
(ఐ) గ్రామములలో శవములను ఉపయోగించుచున్న విధము.

## జంతువులమరణములకు కారణములు.

హిందూదేశములో లభించుచున్న హెచ్చుభాగము తోళ్లు, వధలకుగాక స్వభావమగు మరణములకుపాల్పడిన జంతువులవే. ఈ దేశములో మాంసాహారులు తక్కువ అయినందునను, హింసపట్ల ముఖ్యముగా పశువులను వధించుపట్ల సహజముగ ప్రతికూలభావముండుటవల్లను, హెచ్చుభాగము పశువులును, కొలదిభాగము మేకలును గొఱ్ఱెలును ముసలితనములోనే స్వభావముగ మరణించుచున్నవి. పశుపోషణమునకు అవకాశములు తక్కువగనున్నచోట్ల, పశువులు ఆహారములేక సగముమాడి, రోగముల పాలై చనిపోవుట తటస్థించుచున్నది. పశువులలో అంటువ్యాధులు ప్రబలినప్పుడు వాటిని నివారించుప్రయత్నములు తక్కువగ నున్నందునకూడ పశువులు హెచ్చుగ మరణించుచున్నవి. తరచుగా సంభవించు అనావృష్టి ఫలితముగ చెలరేగు కరవులవల్ల అనేకప్రదేశములలో పశువులు చనిపోవుచున్నవి. ఇవిగాక ఇతర ప్రమాదములు- పాముకాట్లు, కొండరాళ్ళవలని అపాయములు, రాళ్ళు- కర్రలు విసరుటచే కలుగు అపాయములు, అడవిమృగములవలని అపాయములు ఇవన్నియు మనకు లభించుచున్న తోళ్ళ ఉత్పత్తికి కారణములు. ఆకలిమంటచే చనిపోవుజంతువులలో ఎక్కువభాగము మనుష్యులకు పనికిరానిజంతువులు కాని, వారిపని తీరిపోయిన జంతువులు

కాని అయియున్నవి. సాధారణముగ వీటిమొగము చూచువారెవరును ఉండరు. అక్కడక్కడ లభించు కొలదిపన్నిక మీద నే వీటి ఆధారము. ఈ విషయములో రాయల్ కమిషన్ ఆఫ్ అగ్రికల్చరువారి నిర్ణయము గుర్తింపదగినది. 'స్వభావముగ చనిపోయిన జంతువుల చర్మములు పలుచనై, ఎండిపోయి, కాగితములవలె పటుత్వములేక ఉన్నవి.'

## వధింపబడునట్టియు, స్వభావముగ చనిపోవునట్టియు జంతువుల లెక్క.

ఇట్టి లెక్కలు సరియైనవి తయారుగ లేవు; కాని మనకు లభించుచున్న తోళ్ళలో స్వభావముగ చనిపోవు జంతువులవి నూటికి ౨౫ మొదలు ౭౦ వరకు ఉండుననియు, మిగిలినవి వధింపబడిన జంతువులవనియు, ప్రవీణుల ఏకాభిప్రాయము. కాని సింధు, పంజాబు, పశ్చిమోత్తర పరగణారాష్ట్రములలో వధింపబడిన జంతువుల చర్మములు హెచ్చుగ నున్నవి. ఇవి నూటికి ౭౦ వంతు లున్నవని సాక్ష్యమువలన తెలియుచున్నది

హిందూదేశపు ఆర్థికజీవన విభాగములలో తోళ్ళపరిశ్రమ అత్యంత ప్రాముఖ్యమును వహించుచున్నది. ప్రతిసాలున ఉత్పత్తిఅగుచున్న తోళ్ళవిలువ నలుబది- ఏబది కోట్ల రూపాయలు. ఇందువలన అనేకమందికి వృత్తికలుగుటయేకాక, ముఖ్యముగా హిందూదేశములోని కోట్లకొలది నిమ్నజాతులవారి ఆర్థికసౌష్ఠవమునకు కారణమగుచున్నది. ఈ పరిశ్రమను అభివృద్ధిపరచుటలో ఏమాత్రము శ్రద్ధ వహించినను అది నిమ్నజాతులవారి అభివృద్ధికి కొలదిగానైనను తోడ్పడగలదు. హిందూదేశపు ప్రజలలోకెల్ల వీరు సంఘసౌష్ఠవములేక అధోగతిలో నున్నారు; అందుచేత ప్రభుత్వమువారివల్ల సహాయమును పొందుటకు న్యాయమైన హక్కు వీరికి కలదు.

ఒకప్పుడు ఈ తోళ్ళవ్యాపారమును, తోళ్ళను ఊను పరిశ్రమయు ప్రభుత్వమునకును, దేశమునకును అత్యంతోపయుక్తముగ నుండినవి; కనుక వాటిస్థితిని బాగుచేయుటకుగాను తగు ప్రయత్నములు చేయవలసినదిగా కోరుట ఎంతయు సమంజసమై యున్నది. ఈ పరిశ్రమవిషయములో వివిధశాఖలను అభివృద్ధిపరచుటకు విశేషావకాశములు కలవనియు, అట్టి కృషివలన దేశములోని కర్షకజనుల 'అభివృద్ధికి కారణము కాగలదనియు సహేతుకముగా రుజువు చేయగలిగితిమనియే నమ్ముచున్నాను.

ఇప్పుడు అంతులేని అనాచారము జరుగుచున్నదనుటలో సందేహము లేదు. అనష్టముయొక్క పరిమితిని తెలుపుటకును, దానిని తగ్గించుటకు వలయు సూచనలను చేయుటకును మేము ప్రయత్నించితిమి.

## ౨

## కరెంటు సైన్సు - నవంబరు ౧౯౩౯.

## సంపుటము ౫; సంచిక ౫;

## పుటలు ౨౬౦ - ౨౬౧ నుండి కైకొనబడినది.

ఇండియాలో తోళ్ళపరిశ్రమకు అనేక అవకాశములున్నవి. ప్రపంచములోకెల్ల ముడితోళ్ళు లభించుటకుగల అవకాశములు మనదేశములో హెచ్చు కలవు. ప్రపంచము మొత్తముమీద గోసంపద అరువదికోట్లు; ఇందులో ఇండియాలో ఉన్నవి పదునారుకోట్లు; ప్రపంచములో నున్న గేదెల మొత్తము నాలుగుకోట్ల డెబ్బదిలక్షలలో మూడు కోట్ల నలువదిలక్షలు ఇండియాలో ఉన్నవి; మొత్తము ఇరువదికోట్ల ముప్పదిలక్షల మేకలలో ఇండియాలో అయిదు కోట్ల మూడులక్షలున్నవి. మొత్తము ఏబదిఏడుకోట్ల ఏబది లక్షల గొఱ్ఱెలలో ఇండియాలో నాలుగుకోట్ల పదిలక్షలున్నవి. ఈ పశువులవల్ల ప్రతిసాలున సప్లయి కాఁబడుచున్న తోళ్ళసంఖ్య ఆర్నాల్డుగారిచే మదింపు చేయఁబడినది.

| | | |
|---|---|---|
| ఆవుచర్మములు | ౨,౦౦,౦౦,౦౦౦ | ముక్కలు |
| గేదెచర్మము | 3౫,౦౦,౦౦ | ,, |
| మేకచర్మములు | ౨,౨౦,౦౦,౦౦౦ | ,, |
| గొఱ్ఱెచర్మములు | ౧,౧౫,౦౦,౦౦౦ | ,, |

ఇవిగాక ఇండియాలోని అడవులు సర్పములకును, అడవి బల్లులకును ప్రసిద్ధములు; నీళ్ళలో మొసళ్ళకు తరుగు లేదు; ఈ అడవి జంతువుల చర్మములుకూడ కొంతకాలమునుండి వ్యాపారసామగ్రిగా పరిగణింపబడుచుండినవి.

ఇండియాకు కావలసిన అన్నిరకముల చర్మములను తయారు చేయుటకు ఇవి వీలుగా ఉన్నవి. ఆవుతోళ్లు సామాన్యజనులకు కావలసిన పాదరక్షలకు చౌకగా గిట్టుచున్నవి; మేకతోళ్లు ధనికులగు స్త్రీ పురుషుల పాదరక్షలకుపయోగపడుచున్నవి. ఇవి అతిమృదువుగానుండి ప్రపంచములో నాణ్యమైన తోళ్ళలో ఒకటిగా ఎంచబడుచున్నవి. గొఱ్ఱెతోళ్లు లైనింగుకును, గేదెచర్మములు పాదరక్షల అడుగుభాగములకును, ఇతరపరిశ్రమలకును ఉపయోగపడుచున్నవి. ఆవుచర్మములు ట్రంకుపెట్టెల

కును, నూటుకేసులకును, సంచులకును, పట్టీలకును, పటకాలకునుకూడ ఉపయోగపడుచున్నవి. గొఱ్ఱె, మేక, తక్కిన ప్రాకెడిజంతువులచర్మములు, అందమైన విలువగలవస్తువులకు పనికివచ్చుచున్నవి. తోళ్లను ఊనుటకు కూడ వలయువస్తువులు ఇండియాలో హెచ్చుగా లభించుచున్నవి. అందులో మూడువస్తువులు విరివిగా ఉపయోగమందుచున్నవి ౧ ఉత్తరఇండియా తుమ్మచెక్క, ౨ దక్షిణఇండియా అవార్గం అనగా తర్వారుచెక్క ౩ కరకకాయలు. ఇవి చాలకాలమునుండి ఉపయోగబడుచున్నవి. తోళ్లను ఊనుటలో వేగముగ పనిజరుగుటకు కాని, రంగుయొక్క నాణ్యమునకుగాని తర్వారుచక్క సర్వశ్రేష్ఠము. ఇది అంతసమృద్ధిగ లభించుటలేదు. తుమ్మచెక్క కావలసినంత దొరకుచున్నది. ఈ చెక్కతో ఊనినతోళ్ళు బ్రిటిషు ఓకుతో ఊనినతోళ్ళవలెనుండును. కరకకాయలు ఇండియాకు కావలసినన్ని లభించుటయేగాక విదేశములకు ఎగుమతికూడ చేయబడుచున్నవి. పైని తెలుపబడిన అవకాశములన్నియు ఉన్నప్పటికిని ఇండియాలో తోళ్ళపరిశ్రమ ఊహింపతగినంతగా అభివృద్ధికాలేదు. ఇందుకు కారణములు మూడుకలవు. ౧ సాంఘికము ౨ ఆర్థికము ౩ శాస్త్రీయము - ఈ మూడువిధములుగాఉన్న కష్టములు దిగువ తెలుపబడినవి.

తోళ్ళకు సంబంధించినంతవరకు హిందూదేశములో కావలసినదానికంటె అధికోత్పత్తి ఉన్నదని తలచుచున్నాము. ఇప్పటిస్థితినిబట్టి అదినిజమే; కాని హిందూదేశపు ప్రజల జీవితప్రమాణము పెరిగినయెడల ఇప్పుడు లభించుచున్న చర్మములు ఈ దేశములోని ౩౨ కోట్లు ప్రజలకు మనిషికి సాలుకు ఒకచెప్పుజతవంతునైనను సరిపోజాలవు. ఇవిగాక అనేక పరిశ్రమలకుకూడ చర్మములు అవసరమైయుండును. పారిశ్రామికాభివృద్ధికావలెనన్న ఇదంతయు అవసరము.

ఇండియాలో కొనుగోలుశక్తి చాలతక్కువ; అందుచేత ఇండియాలోని ప్రజలు అనేకసుఖములను పొందజాలక పోవుటయేగాక ఆధునిక జీవితావసరములనుకూడ పొందజాలకున్నారు. పాదరక్షలు నాగరికులైనవారికి వేషములో భాగములు మాత్రమేకావు; ఆరోగ్య సూత్రముల ననుసరించి అవి అందరికిని అవసరములు. ఇండియాలో ఏ కొలదిమందియో పాదరక్షలను ధరించగలుగుచున్నారు. కోట్లకొలది ప్రజలు కొనుటకు డబ్బులేక పాదరక్షలు లేకయే తిరుగుచున్నారు. ఇండియాప్రజల దారిద్ర్యము ఇండియాతోళ్ల పరిశ్రమకేగాక పెక్కు ఇతర పరిశ్రమల బలహీనతకుకూడ కారణమగుచున్నది. దేశములో కొనుగోలుశక్తి బలముగనుండిననేకాని పరిశ్రమలకు మద్దతు చిక్కుట కష్టము. తయారుచేసిన, వస్తువులను విదేశములలో విక్రయింపవలెనన్న అనేకావాంతరములను దాటవలెను; వివిధదేశములలోని సుంకముల విధానములు ఎక్కలేని కోట గోడలవలె నున్నవి.

మన దేశములోని తోళ్లకు విదేశములనుండివచ్చు గిరాకివలన మన ఊనుపరిశ్రమకు కొంత ఒత్తిడి కలుగుచున్నది. విదేశములగిరాకి బాగుగానున్నప్పుడు మన దేశపు ఊనువాండ్రు తాము కొనతగిన ధరలకు తోళ్ళను కొనజాలకుందురు. అట్టిస్థితిలో హెచ్చుభాగముతోళ్లన్నియు విదేశములకు ఎగుమతి అగుచున్నవి. ఎగుమతి కాగా మిగిలినవానినే మనదేశపు ఊనుపనివారు ఖరీదు చేయగలుగుచున్నారు.

యుద్ధమునకు పూర్వము జర్మనీవారు మనదేశపు ఆవుగేదెతోళ్ళను విరివిగా కొనుచుండిరి; మేకతోళ్ళను అమెరికావారు కొనుచుండిరి. ఈ విపరీతపు ఎగుమతులవల్ల ముడితోళ్ళు మనదేశములోని పరిశ్రమలవారికి కావలసినన్ని దొరకుట దుర్లభమయ్యెడిది.

ఇండియానుండి విదేశములకు చేయబడుచున్న ఈఅంతులేని తోళ్ళ ఎగుమతులవలని నష్టములు యుద్ధకాలమున గుర్తింపగలిగిరి. యుద్ధసందర్భమున తోళ్ళు ఎక్కువ అవసరమయ్యెను. ఇండియానుండి సప్లయి చేయుమని కోరిరి. తోళ్లనుజాగ్రతపరచవలసిన ఆవశ్యకతయు, ఊనుపరిశ్రమకు ఇండియాలోను, బ్రిటిషుసామ్రాజ్యములోను అభివృద్ధిపరపవలసిన అవసరమును, అప్పుడు గుర్తింపబడెను.

'హరిజన్'

(పై విషయములను గుర్తించి జీవకారుణ్యసంఘములవారును, తక్కిన భూతదయాపరులును, తెనుగునాటిగోవులను, తక్కినపశువులను, తమకన్నకొన్నువలెనే కాపాడి అహింసాతత్త్వమును పెంపొందింతురుగాక!) సం॥

# లోక వార్తాలహరి

## స్పెయినుయుద్ధ కల్లోలము.

స్పెయిను దేశములోని యుద్ధకల్లోలము యథావిధిగ సాగుచున్నది. మేడ్రిడ్ పట్టణపు ముట్టడి మాసములయినను ముగింపునకు వచ్చు చిన్నెలు కానరావు. తిరుగుబాటుదారుల సైన్యములు పట్టణమును వశపరచుకొనలేక పట్టణమునకువచ్చురహదారీలనునిరోధించునట్టిప్రయత్నము గట్టిగా చేయుచున్నారు. మేడ్రిడ్ వెలెంషియా రోడ్డును నిరోధించుప్రియత్నమందు నిమగ్నులై యున్నారు.

* * * *

స్పెయిను దేశపు విదేశాంగమంత్రియు యుద్ధనాయకులును నైన అల్వారుడెల్ వేయో మేడ్రిడ్ సంరక్షణకు తత్పూరు డొక్కొక్కడును నడుముగట్టి నిలువవలసిన ముహూర్తము పైబడినదని హెచ్చరించినాడు. వేరు వేరుగుంపులుగా పనిచేయుట కికముందు వీలులేదనియు తనసంపూర్ణాధికారమున కాటంకము కలిగిన యెడల తాను రాజీనామానిచ్చుననియు ముఖ్యమంత్రి కాబల్లెరో ప్రకటించినాడు. ప్రైజెక్యమును పూర్తిచేయుటకు తగినచర్య వీరు తీసికొనినారు.

* * * *

స్పెయిను ఉత్తరతీరమున ఒవడోలో బ్రహ్మాండమైన యుద్ధమయినది; వేలకొలది భటులిరువైపులను చచ్చిరి. ఇరువైపులవారును గెలిచితిమను చున్నారు. ఈ గెలుపోటముల కర్థము లేదు. తిరుగుబాటుదారులు ప్రభుత్వమువారి ముఖ్యస్థానమగు మేడ్రిడుపై అగ్నివర్షము కురియుటకు ప్రతిగా ప్రభుత్వమువారు ఒవిడోపై అగ్నివర్షము కురిపించుచున్నారు.

* * *

ఇతర దేశములు స్పెయిను కలవరమునందు జోక్యము కల్పించుకొనరాదని నిషేధించు ప్రయత్నమును ఇంగ్లండు ఫ్రాంసులు గట్టిగా సాగించినవి. గడచిన ఫిబ్రివరి 16 వ తేదిని సర్వరాష్ట్ర సమితివారి తాటస్థ్యపు కమిటీవారు తాటస్థ్య స్వభావమును విరళతరము చేయ నంగీకరించిరి. ఇతర దేశములనుండి స్పెయినుకు యుద్ధసామగ్రి ఆయుధములు పంపకయుండుటయే గాక యితర దేశములభటులెవ్వరును స్పెయినులో ఇరువాగులను సేవకు ఒప్పుకొనకుండ నిరోధింపవలసినదని ఆకమిటీవా రంగీకరించిరి. ఆ నిరోధము ఆనెల 20 వ తేదినుండి అమలులోనికి వచ్చినది. దానిని అమలులో పెట్టుటకు సాధనము లాలోచింపబడినవి. స్పెయినుకు భూమార్గముగా రెండు దేశములతోనే సంబంధ మున్నది.

పోర్చుగలు ఫ్రాంసు - ఈ రెండు దేశముల పొలిమేరలలోను బ్రిటిషుమేటీదారులు కాపలా కాయుట కేర్పాటులు జరిగినవి. అట్టివారు 130 గురు పోర్చుగలువైపునను, 130 గురు ఫ్రాంసువైపునను నియమితు లగుదురు. ఈ కాపలా సముద్రముమీదను కాయుటకు నిర్ణయములు జరిగినవి. స్పెయిను ఉత్తరతీరమున బ్రిటను పోర్చుగలులయుద్ధనావలు, పశ్చిమోత్తరమున ఫ్రాంసురుష్యాలు, దక్షిణమున కొంత భాగము బ్రిటను, కొంత భాగము జర్మనీ యిటలీలు, ఇవీజా మెజార్కా దీవులను ఫ్రాంసు, మైనార్కాదీవిని ఇటలీ, స్పెయినుకు చెందిన

మొరాకోను ఫ్రాన్సు, కానరీసు రయోడోరో దీవులను బ్రిటను, కాపలాకాయున స్లేర్పరచినారు. ఇప్పటికి రుష్యామాత్ర మంగీకరించలేదు. కారణము మరేమియు కాదు. తనకు నిర్వచించిన కాపలా ప్రాంతము తన నావికాధార భూములకు దూరము కావున తా నాజవాబుదారీ వహింప వీలు లేదట! తాటస్థ్యము కమిటీవారు ఏదో మార్పుచేసి, రుష్యాను అంగీకరింపచేయ కలిగేయెడల ఈ విధానము ఖచితముగా అమలులోనికి వచ్చేయెడల స్పెయిను దేశపు కల్లోలమునకు అంతము దృష్టిపథములోనికి రావచ్చును.

## ముడిపదార్థముల మోహామే లోకపుముప్పునకు మూలాధారము.

ఇటలీ అబిసీనియా నాక్రమించుట యాదిగా పడమటి దేశాలలో - పడమటి దేశాలలో నన నేల, ప్రపంచములోనే - ముడిపదార్థముల సౌకర్యపు ప్రశంస చాల ఎక్కువగా జరుగడ మారంభమైనది. తన దేశమునకు మిక్కుటమైన ప్రజకు తావుచేయడమునకును కర్మాగారాలకు కావలసిన ముడివస్తువులు సేకరించుకొనడానికి తాను ఇథియోపియా నాక్రమించెదనని అత డుపక్రమించినస్వరమును జర్మనీ యెత్తుకొని ఉచ్చకంఠమున పాడ నారంభించినది. తన వలసరాజ్యాలు తనకు స్వాధీన పడడము ఈసమస్యా పరిష్కారమున కత్యవసరమని ఆ దేశము ఘోషించినది. జర్మనీ వలస రాజ్యాలను 1914-18 యుద్ధానంతరము జపానుతో గూడ అన్ని ప్రముఖరాష్ట్రాలు పంచుకొనినవి. ఒక్కడును వానిని త్రిప్పియిచ్చుట కంగీకరించుట లేదు. కాబట్టి ఇంగ్లండు ఆ ప్రశంస నెక్కువగా పెట్టుకొనక ముడిసరకులయనుకూలత అన్ని రాష్ట్రాలకు సమముగా కల్గించడ మవసరమని శ్రుతిపాడుచు తదర్థమయి సర్వరాజ్యసమితిద్వారా విచారణలు జరుప మొదలిడినది.

* * * *

ఆ సమితివారు కడచిన జనవరి 25వ తేదీని తజ్ఞులకమిటీనేర్పరచిరి. అందులో బ్రిటను, జపాను, స్విడ్జర్లాండు, రుష్యా, అమెరికాసంయుక్తరాష్ట్రములు, దక్షిణాఫ్రికా, జెకొస్లొవేకియా, బెల్జియము, బ్రెజీలు, ఫ్రాన్సు, మెక్సికో, హాలండు, పోలండు, పోర్చుగలు, స్వీడనుల పండితులున్నారు. ఒక్క జపానుతప్పితే ప్రాచ్యరాష్ట్రాల ప్రాతినిధ్యమిందులో లేదనడం గోచరింపగలదు. అవసరమైతే ఇతరులను కమిటీలోచేర్చే అధికారము సర్వరాష్ట్రసమితి అధ్యక్షునికిని రిపోర్టరుకును ఇచ్చినారుగాని జర్మనీ ప్రతినిధిని చేర్చుకోడానికే యీ అధికార ముద్దేశింపబడిన దనడం స్పష్టమే.

* * * *

కమిటీ నిర్మాణం మాటకేమిగాని కమిటీనేర్పరచేటప్పుడు పోలండు ప్రతినిధి హెచ్చరిక చేసినాడు. ఇదివట్టిముడిసరకుల సమస్యేయనుకోరాదు. వలసదేశాలస్వామ్యము, వలసపోవు ప్రజల సమస్యలు, నాణ్యాములు వ్యాపారముల సమస్యలు, ప్రముఖరాష్ట్రప్రతిష్ఠలు ఇన్నిటితో కూడ ఇది ముడిపడియున్న దని గట్టిగా సూచించినాడు. ఇటీవల పోలండుకు వలసరాజ్యాలు కావలెనను సామ్రాజ్యాకాంక్ష కలిగిన దనడం ఈ సందర్భంలో మరచిపోరాదు.

* * * *

జర్మనీ యిటలీ లీయేర్పాటులోనికి వచ్చే మార్గాలు కన్పించడం లేదు. ఇటీవల హిట్లరు

వలసరాజ్యాలు మరల్చుకొని తెచ్చుకొనదగునని ఉపన్యాసం చేస్తుండగనే ఇంగ్లండువారు జర్మనీ ముడివస్తువులకోరిక తీరడానికి మార్గాలుసూచిస్తే తామాలోచింప గలమని ప్రకటిస్తుండినారు. ఎంతప్రోత్సహించినా జర్మనీ యిటలీలు ఈ కమిటీలో చేరదల్చుకొనవని కన్పించుచున్నది. అవసరమైతే యీ కమిటీ సిఫార్సులను తిరస్కరించడమే జర్మనీ ప్రధానంగా పెట్టుకొనినదనుకొనుచున్నారు.

* * * *

ముడి సరకుల సమస్య యిప్పుడే తీరునదిగా కన్పించదు. పడమటి దేశాల ఫేక్టరీ నాగరికం మారిపోయి దాని మూలకంగా సామ్రాజ్యాకాంక్షలు తరిగి సంతుష్టనాగరికం తలయెత్తితేనే ఈ కష్టం తరింపవచ్చును. తమ నాగరకపు హంతకస్వరూపాన్ని అంగీకరిస్తూకూడ పాశ్చాత్య రాజకీయవేత్తలు భావపరివర్తనము ఇంకను చేసుకొనలేక యున్నారు. శుభోదయం ఎప్పుడగునో చెప్ప రాదు. భారతీయప్రతిభయే దానిని సాధింపవలయునేమో?

## యుద్ధసామగ్రికి 150 కోట్ల సవరనుల అప్పు

కడచిన మాసమునందు ఇంగ్లీషుపార్లమెంటువారు అయిదు సంవత్సరముల మీద యుద్ధోపకరణములకయి కర్చు పెట్టుటకుగాను ఇంగ్లీషు ప్రభుత్వము 150 కోట్ల సవరనుల అప్పు తీసుకొన దగునను ఏర్పాటును అంగీకరించిరి. ఇది అద్భుతమగు ప్రతిపాదన. ఆనిమిషమున కానిమిషము బూడిదయై పోవు యుద్ధసామగ్రి నిర్మాణమున కప్పు తీసుకొని పని జరపుట లోకమిదివరలో నెన్నడును ఎరుంగదు. కాని విధిలేని సందర్భములలో ఈ పని చేయవలసి వచ్చినదని నెవిల్ ఛేంబర్లేనుగారు కామన్సు సభలో తెలియజేయుచు ఇంతటి పరిణామమునకు లోకమును లాగుకొని వచ్చిన నేటి నాగరికమునెడల సిగ్గును ఏవగింపును ప్రకటింపకతీరదని హృదయ సంవేదనను బయటికి పొరలించి యుబుసుతీర్చుకొనిరి. లోకశాంతి సంరక్షణకును, ఇంగ్లండు రాజ్యపు జవాబుదారీల నిర్వహణమునకును ఈబరువు ధరింపక తప్పదనిరి. హిమవన్నగముతో కూడ సర్వభూభారమును మోయునట్టి ఆదిశేషుని మెడ విరుగునట్లున్నది గదా నేటి పరిస్థితి! దీనికి ప్రతీకారము జంకు కళం కెరుంగని యహింసాధర్మముగాని వేరు గాదనుట నిజము. ముమ్మాటికి నిజము. కాని అందుకు కావలసిన ధైర్యము జాతులకు కలుగలేదే! సామ్రాజ్యాకాంక్షలుకల నాళులలో ఆ ధైర్య మలవడుటెట్లు! మార్షల్ గ్రేజియానీని ఇథియోపియనులు ఎవ్వరో చంప జూచిరని గుంపులుగుంపులుగా అబిసీనియనులను అరెస్టుచేసి ఆయుధము చేతనున్న ప్రతివానిని ఇటలీసామ్రాజ్యనిర్మాతలు గుండుపెట్టి కాల్చివైచుట యొకవైపు జరుగుచుండగా లోకమునకు నీ ధైర్యము కలుగుట సంభవించునా?

* * * *

## జపా నీదారే తొక్కినది

జపానులోను ప్రభుత్వము ఈ మార్గముననే నడచుచున్నారు. సైనికనాయకులకును యుద్ధమంత్రికినివిభేదములుకలిగిహిరోటామంత్రివర్గము రాజీనామా నిచ్చినది. క్రొత్త మంత్రివర్గమేర్పడినది. వీరు క్రొత్తబడ్జెట్లేర్పరచుటకు వ్యవధి లేదు. కాబట్టి హిరోటామంత్రివర్గము

ముల వైరుధ్యము ! జర్మనీ ఏమిఎత్తు వేయునో! సిద్ధముచేసినబడ్జెట్టునే మంత్రియూకీ ప్రవేశ పెట్టినాడు. అందులో అసలు 303 కోట్ల 80 లక్షల ఎన్నులకర్చు అంచెనా వేసినారు. (ను రు ఎన్నులు 79 రూపాయిలకు సరిపోవును) 26కోట్లు మాత్రము యూకీ మంత్రివర్గము వారు తగ్గించ గల్గినారు. జపాను దేశమునకు సంబంధించిన బహిరంతర పరిస్థితులనుబట్టి సంరక్షణోపాయ ములకయిబ్రహ్మాండమగు వ్యయమవసరమయిన దనియు ఆ వ్యయముకొరకు సర్కారువారు అప్పుపత్రములను జారీచేయుదురనియు మంత్రి యూకీ తెలియజేసినాడు. ఇకేమి కొరత !

* * * *

## ఫ్రాంసువారి ప్రావీణ్యము

జర్మనీ యుద్ధశక్తిని అపరిమితముగా పెంచు టకు ఆరంభింపక ముందు ఫ్రాంసువలె బలమగు సైనికశక్తికల రాష్ట్రము రుష్యా తక్క వేరొకటి యుండినదిగాదు. ఇప్పటికిని ఫ్రాంసు వెనకబడలేదు. ఇటీవల ఫ్రెంచి వైమానిక మంత్రి ప్రసంగించుచు ఆరుమాసములలో అగ్ర శ్రేణి యుద్ధవిమానములు నూటికి 37 వంతు నను మందుగుండు సామగ్రి 37 వంతునను ఆయు ధసామగ్రి 70 వంతునను హెచ్చినవని శ్రుత పరచెను. అంతేకాదు. ఇదివరలో ఇతరులకుకూడ మందు గుండు సామగ్రులను అమ్ముచుండిన స్కోడరు కార్యాలయమును ఫ్రెంచి ప్రభుత్వమువారు రాష్ట్రీయాధికారమున నడప నిశ్చయించినారు. ఈకార్యసంఘము ఫ్రాన్సులో 182 ఫేక్టరీలను నడపుటేగాక బయట 230 ఆయుధ సామగ్రి కార్యాలయములపైనను అధి కారము కలదయియున్నది. జెకోస్లెవోకియా లోని 'స్కోడా' కార్యాలయ మిందులోనిదే. అచ్చట తయారగు ఆయుధసామగ్రి ప్రపంచము లోని ఆయుధవ్యాపారమున నాల్గవ వంతు సరఫరాయని అంచెనావేయుదురు. ఇట్టి అపారమైన అవకాశములు కల స్కోడరు కార్యాలయము నిష్పాక్షికముగా ఫ్రాంసుకు జర్మనీకి రెంటికిని ఆ యు ధ సా మ గ్రి ని అమ్ముచుండినది. ఇంకముందీనిష్పాక్షిక కార్య క్రమము సాగదు. జర్మనీసరఫరాను అరికట్టుటకు ఫ్రాంసు దేశ ప్రభుత్వమునకు అధికార ముండ గలదు. ఫ్రాంసు జర్మనీలకే కదా లాభనష్ట

---


# ప్రకృతి - బెజవాడ

ఆరోగ్యవిషయిక సచిత్ర వైద్యమాసపత్రిక.

మానవుడు ఆరోగ్యవంతుడుగ నుండుట, రోగములు రాకుండుట, నీరు, గాలి, మట్టి, సూర్యకిరణ, స్వాభావి కాహార, యోగవ్యాయామ, ఉపవాస, విద్యుత్కాంతశక్తి, మొదలగువాని సహాయమున రోగములను కుదుర్చువిధా నములను తెలుపును. చందాదారులకు ప్రకృతివైద్యపుస్తకములన్నియు తగ్గింపుధరల కియ్యబడును. చందా రు 3 లు.

# పడవలు - రాకపోకలసౌకర్యములు

గతనవంబరుమాసము సంచికలో పడవలు - రాకపోకల సౌకర్యములు అను విషయమును గురించి వ్రాయుచు శ్రీమారేపల్లి రామచంద్ర శాస్త్రిగారు పడవలసంఘమువారు ప్రభుత్వము వారికి పంపిన అర్జీని గురించిన ప్రశంస చేసిరి.

*    *    *    *

మన దక్షిణరాజధానిలో సముద్ర తీరము నంటి పొడుగుగ దక్షిణమునుండి ఉత్తరమువరకు చిన్న పడవలు ప్రయాణము చేయుటకుగల గొప్ప సౌకర్యము బకింగుహాముకాలువ. దీనికి తోడుగా, గుంటూరు, కృష్ణ, పడమటి గోదావరి, తూర్పుగోదావరి మున్నగు తీరపు జిల్లాల లోనికి ప్రవేశించి రాకపోకలు నడుపుటకు కృష్ణా గోదావరుల వంటి మహానదులును, వాని కాలువలును, చక్కని రాదారులుగ నున్నవి. తుదకుతుంగభద్ర కాలువలోగూడ రాకపోకల కనుకూలత ఉండెడిది. ఇప్పుడా యనుకూలత అంతరించినది.

*    *    *    *

మన దేశము నదులను కాలువలనుబాటలుగా వినియోగించుకొనుపరిశ్రమ చాల ఎక్కువగా సాగించవలసి యున్నది. లోకమునందు మహా ప్రసిద్ధిగాంచిన రాష్ట్రము లెన్నియేని యీవిధ మగు రాకపోకల సాధనమును చాల విరివిగా నుపయోగించుకొని ఫలము పొందుచున్నవి. ఆక్సుఫర్డు కేంబ్రిడ్జి విశ్వవిద్యాలయాలవిద్యార్థులకు పడవల నడుపు ప్రావీణ్యము కలుగజేయు చున్నారు. అమెరికాలో సంయుక్త రాష్ట్రములునుకనడాయును గ్రేటులేకులను మహా సరోవరపరంపరలకును సముద్రమునకును నడుమ దీసిన కాలువలలో స్టీమరులు నడపి మహత్తర వ్యాపారము చేయుచున్నవి.

*    *    *    *

నీటిమీద రాకపోకలు సలుపుటకు కర్చు పట్టదు. రోడ్లు వేయనక్కరలేదు. రైలుబాటలు నిర్మించ పనిలేదు. మరమ్మతులెక్కువకావు. యానపాత్రయొక్కటే కావలసినది. అందుచేతనే ఇంగ్లండునుండి ఇండియాకువచ్చు సామానున కగుచార్జీ యిండియాలో ప్రాంతమునుండి ప్రాంతమునకు పోవు చార్జీకి తగ్గియున్నది.

*    *    *    *

మనకు ఆలోచించుటకుగూడ స్వాతంత్ర్యము లేక ఇంగ్లీషురైళ్లకంపెనీలు లాభములు పొందవలసిన దినములలో మనకు పడవల వ్యాపారము నశించినది. మరల దానియందు అభిలాష జనింపజేసి దానిని అభివృద్ధి పరచుట కొంత కొంత స్వాతంత్ర్యము కలుగుచున్నదను కొను ఈ దినములలో అత్యవసరము. మన విశ్వవిద్యాలయవిద్యార్థులకు పడవలనడపు దేహ పరిశ్రమమీదిదృష్టియైనను లేకపోవుట మన మనుభవించుచున్న దౌర్భాగ్యములలోనొక్కటి. ఇప్పటికైనను ఈ విషయమునందు సంస్కారము జరుపుట మేలు. మన వ్యవసాయాభివృద్ధికి కాలువలు తప్పనిసరి. వానిని నిర్మించుటలో రాకపోకలదృష్టికూడ కొంత వ్యాపింపచేసి పని చేసినయెడల చాల మేలగును. ఏనాటికైనను మనము స్టీమరువ్యాపారము జాతీయపరిశ్రమగా చేయక తప్పదు. అప్పుడుగాని మన జీవితముక్రమ మార్గమున పడదు. సంవత్సర సంవత్సరమును ఇండియా అసెంబ్లీలో మన దేశపుతీరము ననుసరించు నౌకావ్యాపారసమస్య విమర్శకు వచ్చి విలుప్తమగుచునే యున్నది. ప్రజలలో ఇట్టి ముఖ్య విషయమునెడ అభినివేశము కలిగిననే దీనికి పటుత్వము రాగలదు.

*    *    *    *

నీటి రాదారులసమస్యలో ఇటీవల పడవల సంఘము వారిచ్చుకొనిన అర్జీవిషయము చాల కొద్దిదైనను, అభివృద్ధిలేని మన దేశములో నేటి కదే గొప్పదిగా నెన్నదగి యున్నది.

* * * *

బక్కింగుహాముకాలువ విషయములో ఒక్క పడవల సంఘమువారే కాక దక్షిణఇండియా వ్యాపారసంఘమువారును ఆంధ్రవ్యాపార సంఘమువారు కూడ ప్రభుత్వముతోను త్తరప్రత్యుత్తరములు జరిపినారు. ప్రభుత్వమువారియుత్తరువు జనవరిమాసముఆఖరున ప్రకటితమయినది.

* * * *

అందరు పంపిన అర్జీలలోను ముఖ్య సమస్యలు పదునారు కలవు (౧) సముద్రతీరమున గట్టులు పడకుండ మార్గము తీసియుంచుట (౨)లాకులు సరియైన స్థితియందుంచుట (౩) కాలువకు గండ్లు పడినప్పుడు వెంటనే మూయుట (౪) వండు తీయుట (౫) కాలువను క్రమస్థితి యందుండుటను కనిపెట్టుటకు గాంగుమేనుల నేర్పరచుట (౬) కాలువ చార్జీలో నుండుటకు ప్రత్యేకము ఎగ్జిక్యూటివు ఇంజనీరును నియమించుట (౭) లైసెన్సు ఫీజుల తగ్గింపు (౮) నాలుగు వాయిదాలు (౯) యీ ప్రాంతపు లాకుసూపరింటెండెంటుకు కెనాలు ఆఫీసరుఅధికారములు సంక్రమింపజేయుట (౧౦) వార్ఫుటిక్కెట్ల కాలమితి (౧౧)ఎన్నూరుమద్రాసుమధ్యలబెర్మ్గుత్తమాఫీ (౧౨) నీటివసతి దీపములు పాయిఖానా వగైరాలు (౧౩) బార్బర్సు బ్రిడ్జివద్ద బేసినుకట్టుట (౧౪) ఆరువారాల పెర్మిట్లు సంవత్సరపు పెర్మిట్లుగా మార్చుకుంటే తగిలేదండుగలు (౧౫) వార్ఫుస్టేషనులు హెచ్చించుట (౧౬) సలహా సంఘము నేర్పరచుట అను అన్ని విషయములను వేరువేరుగా నాలోచించి ప్రభుత్వమువారు అన్నిటికిని జవాబు లిచ్చినారు. ఒక్కొక్క విషయమును ప్రత్యేక వ్యాఖ్య పొందతగినదైనను ప్రభుత్వమువారి ప్రత్యుత్తర మంతటిని నిచ్చుట నియ్య సక్కరలేదు.

* * * *

కాలువ తగినంత లోతుండునట్లుగా పూడిక తీయుట లేదని ప్రభుత్వమువారికి స్థిరపడినది. సంవత్సరమున కొక పర్యాయము పూడికతీయుట చాలనిచోట్ల ఎక్కువ పర్యాయములు తీయించుటకుఛీఫ్ ఇంజనీరు ఏర్పరచినదియు చాలదుకాన ఆయిల్ ఇంజనుల సాయమున ఈపని నెరవేరునేమో పరిశీలింప వలసినదని నిర్ణయించినాము.

* * * *

ఆరువారముల లైసెన్సులు సంవత్సరము లైసెన్సులుగా మార్చుకోడంలో కలిగే దండుగలు నావిగేషన్ ఆక్టుకు విరోధమని తీర్మానించి వానిని తోసిపుచ్చినారు. ఈ సందర్భములో నావిగేషన్ ఆఫీసరులకు గవర్నమెంటు వారు చేసిన హెచ్చరిక గమనింపదగినది. ఆక్టు నిబంధనలు పడవలవారి కపకారమగు నట్లుగా ప్రయోగింపక సానుభూతితో ప్రయోగింపదగు నని నారు. పడవలవారు ఈ విషయమున ప్రభుత్వమునకు కృతజ్ఞులని వేరే చెప్పనక్కరలేదు.

* * * *

౬, ౭, ౮, ౧౫, ౧౬. అయిటముల విషయములో ప్రభుత్వమువారు వ్యతిరేక తీర్మానముల నిచ్చిరి. తక్కిన వెట్లున్నను సలహా సంఘము నేర్పరచుట కంగీకరింపకుండుట చింతనీయము.

* * * *

తక్కిన అన్నివిషయములలోను ఛీఫ్ ఇంజనీరుగారు చర్య పుచ్చుకొనిరనియో పుచ్చుకొనుచున్నారనియో తెల్పిరి. పడవల సంఘము వారీ విషయములను కనిపెట్టి పని జరుపుకొనవలసి యుందురు.

* * * *

# పంచదార పరిశ్రమ

హిందూ దేశములో ఇప్పుడు ఇతర దేశముల నుంచి దిగుమతులతో సంబంధము లేకుండా స్వయంసంపూర్ణత్వము కలగడానికి అవకాశము న్నదని ఊహింప తగిన పరిశ్రమలలో పంచదార పరిశ్రమ ఒకటి. ఇప్పుడు మన దేశమందు పెద్ద పెద్ద కర్మాగారములలో పంచదార విస్తారముగ తయారగుచున్నది; ఇతర దేశముల నుంచి దిగుమతులు తీక్షణముగా తగ్గినవి; ఇందుచేత దిగుమతి సుంకముల ఆదాయముకూడ చాలా తగ్గినది. ఈ పరిశ్రమకు సంబంధించిన సంరక్షణగడువు కాలము ౧౯౩౮ సంవత్సరము మార్చితో అంతమగును; పునర్విచారణ చేయుటకు ఈ సంవత్సరములోనే విచారణ బోర్డును నియమించెదరు. ప్రభుత్వమునకు అనుకోనంతటి ఎక్కువగా ఆదాయము తగ్గిపోయినదను కారణమున అన్యథా ఆలోచనలు జరిగి ఇక్కడి ఉత్పత్తిమీద సుంకములు చేయు ప్రయత్నములు చేయునెడల, ఇంకను స్థిమితమైన రూపమునకు రానట్టి ఈ పరిశ్రమకు అంతరాయము సంభవింపగలదు. విచారణ బోర్డును ఏర్పరచే సందర్భమందు ఇండియా ప్రభుత్వము వారు జాగ్రత్తగా సంగతిసందర్భములు ఆలోచించి వారి అధికారములు నిర్ణయింపవలసి యుందురు. లాయడ్ గారు స్టేటుకౌన్సిల్‌లో తెలియచేసిన వివరములవలన హిందూ దేశములో పంచదార పరిశ్రమయొక్క ప్రస్తుత స్థితిగతులు తెలియ వచ్చుచున్నవి. గత సంవత్సరము పంచదార సుంకములవల్ల వసూలైన మొత్తము రు ౧,౫౮, ౫౧,౦౦౦ లు; రైళ్ల చార్జీలవల్ల వచ్చిన రాబడి రు ౧,౫౮,౩౦,౧౦౦ లు పంచదారఫాక్టరీల వల్ల రాబడి ముప్పది లక్షల రూపాయిలు; ౧౯౨౬-౨౭ సం॥లో కంటె ౧౯౩౫-౩౬ సం॥లో సుమారు పదిలక్షల ఎకరములలో ఎక్కువగ చెరకు పంట పండింపబడెను. బ్రిటిషు ఇండియాలో పంచదార యంత్రాలయములలో సగటున ప్రతిదినము పనిచేయుచున్న అన్ని తరగతుల పనివారల సంఖ్య ౭౧,౯౩; ౧౯౩౫-౩౬ సంవత్సరములో యంత్రాలయములలో వినియోగింపబడిన చెరకుగడ ౯,౮౦౧, ౭౪౮ టన్నులు; బెల్లమునకుగాని, తినుటకుగాని, ఉపయోగింపబడినది ౫౧,౩౦౦ ౨౫ ౨ టన్నులు యంత్రాలయములలో ఉపయోగింపబడిన చెరకుగడ ఖరీదు మణుగు ౧ కి రు ౦-౫-౦ చొ॥ సుమారు రు ౮,౩౩,౧౫,౦౦౦ లు; ఇతర విధములుగా ఉపయోగింపబడిన చెరకుగడ ఖరీదు మణుగు ౧ కి ౦-౩-౦ చొ॥ సుమారు రు ౨౫,౬౫,౦౧,౦౦౦ లు; ఈవిధముగా సుమారు రు ౩౩,౯౩,౧౬,౦౦౦ లు మొత్తము హిందూ దేశములోని చెరకు ఉత్పత్తిదారులకు చెంది యున్నది.

[382 వ పేజీ తరువాయి]

ఆంధ్ర దేశమున నీటిమార్గముల సందర్భములో చాల యెక్కువ పరిశ్రమ జరుగవలసి యున్నది. కోస్టలు ట్రాఫిక్ బిల్లుఅని ఇప్పుడొక చిత్తు చట్టము అభిప్రాయార్థము ప్రముఖ సంస్థలకు పంపబడియున్నది. ఆంధ్ర దేశపు పడవల సంఘమువారు ఇట్టి విషయములలోను తమ యభిప్రాయముల నిచ్చుచు నీటి మార్గపు వసతులను గురించిన సర్వవిషయములందును ఆందోళన జరుపవలసి యుందురని హెచ్చరింప తగియున్నది.

# గ్రంథాలయోద్యమము గ్రామస్థుల కెట్లు సహాయపడగలదు?

సంభాషణము

[యథాశక్తి గ్రంథాలయ సేవచేయుచున్న సేవకులు ఇప్పుడు ఆంధ్రదేశమందు పలువు రున్నారు. ఈ నడుమ ఒక గ్రంథాలయాభిమానికిని, మా కార్యనిర్వాహక సంఘాధ్యక్షునకును జరిగిన సంభాషణమును దిగువ పొందుపరచినాము. దీనివలన గ్రంథాలయ సేవకులు గుర్తింపవలసిన అంశములు కలవని ఇది ప్రకటింపనైనది. ఆం॥ గ్ర॥ సం॥]

అభిమాని:-మన దేశములో నూటికి తొంబది మంది ప్రజలు గ్రామములలో ఉన్నారు కదా! గ్రంథాలయోద్యమము వీరి కేమైనా సహాయపడగలదా?

అధ్యక్షుడు:-తప్పక సాయపడగలదు; ఆంధ్రదేశగ్రంథాలయసంఘోద్దేశము అదే.

అభిమాని:- మీ సంఘోద్దేశము అదియనుట నే నెరుగుదును. ఆ ఉద్దేశముయొక్క ఆచరణను గురించియే నా సందేహము. గ్రంథాలయోద్యమ నాయకులలో గ్రామముల పరిస్థితులను తెలిసికొన్నవా రెవరైన కలరా? యని నేను ప్రశ్నింపగోరెదను.

అధ్యక్షుడు:-ఏల లేరు? పెక్కురుఉన్నారు. గ్రామ పరిస్థితులను గుఱించి నాకున్నూ పరిచయము గలదు.

అభిమాని:- గ్రంథాలయోద్యమము క్రింద గ్రామములలో మీరు ఏయే శాఖలను అభివృద్ధిచేయదలచెదరు?

అధ్యక్షుడు:- గ్రామములలోని ఏ శాఖయు గ్రంథాలయోద్యమమునకు సంబంధింపనిది లేదు. ఆ యా గ్రామములలోని సేవకుల పటుత్వమును బట్టి శాఖలు ఎంతవరకైనను అభివృద్ధి చేయవచ్చును. ఇపుడు గ్రంథాలయములు పత్రికాపుస్తక పఠనమునకును తదభిమానమును ప్రజలలో వ్యాప్తిచేయుటకును తోడ్పడుచున్నవి. నిరక్షరత్వ నిర్మూలన ప్రయత్నము లిప్పుడిప్పుడే జరుగుచున్నవి.

అభిమాని:-ఇది కొంత నిజమే కావచ్చును, కాని మొత్తముమీద ఊహలలో ఉన్నంత ఆచరణలో కనబడదు. మీరు చెప్పే పటుత్వము ఎక్కడను లేదని నా తలంపు అక్కడక్కడ ఆవేశముతో కూడిన మాటలు మాత్రము వినవచ్చుచుండును; ఈ ఉద్యమ మందు నాయకులకు లక్ష్యమున్నట్లు కానరాదు. గ్రామానుభవముకల నాయకు లెవరును లేరు; ప్రజలును, నాయకులును, తమ్ము తాము ఆత్మవంచన చేసుకొనుచున్నారని నా అనుభవము. ఇట్టి పరిస్థితులలో మీబోటి అనుభవశాలురు ముందు కర్తవ్యమేదో ఆలోచింపవలసినదని నేను ప్రార్థించుచున్నాను.

అధ్యక్షుడు:-మీ మాటలనుబట్టి మీకు మాటలతో సమాధానము చెప్పుటకంటె ఆదర్శమగు కొంత పనిచేసి ప్రత్యక్షపఱచుటయే తగిన సమాధానమగునని తలచెదను. రాష్ట్రమందక్కడక్కడ జరుగుచున్న పనియుండ, ఒక్కమాసము ప్రత్యేక కృషి సలిపి, గ్రంథాలయోద్యమాదర్శమును ప్రత్యక్షపఱుప ప్రయత్నించెదను. అటు

# సాటిలేని జీత బత్తెములు

ఈ మధ్య జరిగిన అసెంబ్లీ సభలో ప్రశ్నోత్తరముల ఫలితముగా రాజప్రతినిధిగారికి ముట్టే అలవెన్సులను గురించి ఈ దిగువ వివరములు అధికారరీత్యా తెలియజేయబడినవి.

| | |
|---|---|
| రాజ ప్రతినిధిగారికి సం॥ ముట్టేజీతము. | రు. ౨,౪౮,౦౦౦ |
| అదనపు అలవెన్సు. | ౪౦,౦౦౦ |
| కంట్రాక్టు అలవెన్సు. | ౧,౪౧,౮౦౦ |
| వాహనములు మోటార్ల అలవెన్సు. | ౪౩,౦౦౦ |
| కానుకలు, ధర్మముల అలవెన్సు. | ౧౦,౦౦౦ |
| దిగుమతివస్తువుల సుంకపుఅలవెన్సు. | ౮,౦౦౦ |
| గృహోపకరణములు, దుస్తుల అలవెన్సు. | ౧౬,౦౦౦ |
| ప్రయాణపు ఖర్చుల అలవెన్సు | ౪,౨౦,౦౦౦ |
| మొత్తము. రు. | ౯,౨౬,౮౦౦ |

ఇవికాక వీరి యింటిలోని నౌకర్లు చాకర్ల జీతములు, బ్యాండు, బాడీగార్డుల జీతములు ప్రత్యేకము ప్రభుత్వము వారే భరించుచున్నారు. ఇంతటి జీతములు బత్తెములుపొందు అధికారి ప్రపంచములో ఎచ్చటను కానరాదు.

---

[384 వ పేజీ తరువాయి]

పైన మీకు సందేహము లుండుచో తెలుపవచ్చును.

అభిమాని:-తమ సమాధానమునకు సంతసించుచున్నాను. మీబోటివారు దీక్ష పూనిన యెడల కార్యసాఫల్యమున కెట్టి ఆటంకములును ఉండబోవు. ఒక మాసము గడచిన తరువాతనే నేను తమరిని కలసికొందును. మరియొక విషయము. ఈ మధ్య శిక్షణ నిలయముక్రింద యువకులకు శిక్షణ మిచ్చెదమని ప్రకటించి యుంటిరే? దాని సంగతేమైనది?

అధ్యక్షుఁడు:-నలుగురు శిక్షణార్థులవద్ద నుండి మాత్రము దరఖాస్తులు వచ్చినవి. ఇంకను పది దరఖాస్తులైన వచ్చినఁ గాని పని ప్రారంభింప వీలుకాదు. అర్హులగు యువకులచే దరఖాస్తులు పంపించుటకు మీరు కూడ ప్రయత్నము చేయుఁడు. ఇందును గురించి కూడ ముందు మాట్లాడవచ్చును.

# బ్రిటిషుఇండియాలో ప్రజల ఆరోగ్యస్థితి - వైద్యసహాయము.

ప్రభుత్వారోగ్యశాఖవారి ౧౯౩౪ సం॥ నివేదిక ప్రకటితమైనది. బ్రిటిషుఇండియాలో ప్రజల ఆరోగ్యము ఎట్టి దుస్థితిలో ఉన్నదో ఈనివేదిక తెలియచేయుచున్నది. ఇందలి లెక్కలు ౧౯౩౪ సం॥ను సంబంధించినవై యున్నవి.

హిందూదేశములో స్వదేశసంస్థానములుగాక బ్రిటిషు పరిపాలనమందున్న రాజ్యపువిరివి సుమారు ౮౯౦ లక్షల చదరపుమైళ్లు; జనసంఖ్య ౨౭ కోట్ల ౬౦ లక్షలు; ఈ సంవత్సరాంతమునకు పుట్టువులు ౬౨౫ లక్షలు; చావులు ౬౭౫ లక్షలు; చావులు నిరుటికంటె హెచ్చు.

## పుట్టువులు.

౧౯౩౩ సం॥న పుట్టువులు చ॥ మైలుకు ౩౫.౫ లెక్క వచ్చె: ఈ యేడు అవి ౩౩.౭కి దిగినవి. నిరుటిలెక్కలను బట్టి చూచిన అన్నిరాష్ట్రములలోను పుట్టుకలు తగ్గినవి.

| | | |
|---|---|---|
| పంజాబులో | నూటికి | ౧౦ వంతున |
| మధ్యపరగణాలలో | | ౭ |
| బీహారు - ఒరిస్సాలలో | | ౬ |
| మద్రాసులో | | ౪ |

పుట్టుకలలెక్క సగటున చ॥ మైలుకు ౧౭.౫ మగపిల్లలు: ౧౬.౧ ఆడుపిల్లలు; మొత్తముమీద ఆడుపిల్లలకంటే మగపిల్లల పుట్టుకలు నూటికి ౮ వంతున హెచ్చుగనున్నట్లు తేలుచున్నది.

## చావుల లెక్క.

ఈ యేడు చావులు చ॥ మైలుకు ౨౪.౯; అనగా నిరుటికన్న చ॥ మైలుకు ౩ చొప్పున పెరిగినవి.

## హెచ్చుగా వచ్చిన జబ్బులు.

ఈయేడు కలరావల్ల మరణించినవారి సంఖ్య సుమారు రెండులక్షలు; నిరుటికంటె మూడురెట్లుహెచ్చు; ప్లేగువల్ల మరణించినవారిసంఖ్య ఎనుబదివేలు; నిరుటికంటె రెండు రెట్లు హెచ్చు; మశూచివల్ల మరణించినవారిసంఖ్య ఎనుబది నాలుగువేలు; జ్వరములవల్ల చనిపోయినవారిసంఖ్య నలుబదిలక్షలు; ఈసంఖ్య నిరుటికంటె నాలుగులక్షలు పెరిగినది. జ్వరములవలన చావులు పల్లెటూళ్లలో ఎక్కువగనున్నవి. మొత్తముమీద చ॥ మైలుకు గ్రామములో చావులు౨౪.౯; పట్టణములలో ౨౪.౪; ౧౫ మొదలు ౫౦ ఏండ్ల వయస్సుకల స్త్రీలలో ఆవయస్సులోని పురుషులలోకంటె హెచ్చు చావులు కలుగుచున్నవి. పురుటిలో స్త్రీలచావులు మిక్కుటమైనవి. మొత్తము చావులలో చ॥ మైలుకు మరణించిన పురుషులసంఖ్య ౧౦.౭; స్త్రీలసంఖ్య ౧౨.౪.

## పసిబిడ్డల చావులు.

నిరుటికంటె ఈ ఏడు చంటిబిడ్డలచావులు నూటికి ౯ వంతున హెచ్చినవి. వాని మొత్తము ౧౭ లక్షలు; పుట్టిన పసిబిడ్డలలో ౧౦౦౦కి ౧౮౭ వంతున చనిపోయిరి. పిల్లల తల్లులకు పుష్టికరమగు తిండిలేమియు జనసమ్మర్దముకల ప్రదేశములలో కాపురములును, తల్లుల చావులును, బాల్యావస్థలోనే తల్లులగుటయు, ఊపిరితిత్తుల జబ్బులును, మూర్ఛలును, సున్నెపుజ్వరములును, వీనికితోడు పసిపాపలను పెంచుటలో నేర్పులేమియు కలసి శిశుమరణములసంఖ్యను నానాటికి హెచ్చుచేయుచున్నవి. పుట్టుకలును, పసిపిల్లల చావులును బీదవారిలోనే ఎక్కువ.

## పై దేశముల తో పోలిక.

జననముల విషయమున బ్రిటిషు ఇండియాతో పోల్చ తగినవి జపాను, ఈజిప్టు, రుమేనియా దేశములు. మరణముల విషయమున ఇండియాకంటె కూడ అధోగతిలో ఉన్నది ఈజిప్టుదేశము. శిశుమరణముల విషయములో రుమేనియా, హంగెరీ, ఈజిప్టు, పోర్చుగల్, జెగోస్లోవేకియా, జపానుదేశములు మాత్రము ఇండియాతో సమతూగుచున్నవి.

## జనసంఖ్య.

హిందూదేశపు జనసంఖ్య నానాటికి పెరుగుచున్నది. ౧౯౩౩ సం॥ నివేదికలో ౧౯౪౧ సం॥కు హిందూదేశపు జనసంఖ్య నలుబది కోట్లు కాగలదని అంచనావేసిరి. ఇప్పటిలెక్కలనుబట్టి ఈ సంఖ్య అంతకుముందే పూర్తికాగలదని తోచుచున్నది.

## ఆహారసమస్య.

జనసంఖ్యవిషయము ఎటులున్నను మరణములసంఖ్యను తగ్గించుటకు పుష్టికరమగు ఆహారముఅవసరము. కూనూరు మొదలగు ప్రదేశములలో ప్రభుత్వమువారి పరిశీలనము క్రింద శాస్త్రజ్ఞులు పరిశోధనలు చేయుచున్నారు. ఫలితములు ప్రజలకు తెలియచేయుచుందురు. ఏయే ప్రాంతములలోని ప్రజలు ఎట్టి ఆహారములను ఉపయోగించు

చున్నరో అవి పుష్టికరములగునో కావో తెలియచేయుదురు.

## గ్రామ పారిశుద్ధ్యము.

హిందూదేశములో గ్రామముల పారిశుద్ధ్యము మిగుల వెనుకపడియున్నది. అభివృద్ధిపరచుట ఎంతయు అవసరము. గ్రామస్థులు విజ్ఞానవిషయములలో వెనుకబడియుండుటయే ఇందుకు కారణము. గ్రామములలో వైద్యసాహాయ్యము కూడ చాలతక్కువ. తల్లులకును పిల్లలకును ఆరోగ్యరక్షణ శాలలు బొత్తుగాలేవు. ఇప్పుడిప్పుడుదీనినిగూర్చి కొంతకృషి జరుగుచున్నది.

## అస్పత్రులు - ఔషధసేవ.

౧౯౩౪ స॥ అంతమునకు బ్రిటిషుఇండియాలో నూతన వైద్యవిధానముప్రకారము పనిచేయుచున్న అస్పత్రులయు, ఔషధశాలలయు సంఖ్య ౬౫౯౭; ఇందులో మద్రాసు రాష్ట్రములోనివి ౧౩౫౬; బెంగాల్ రాష్ట్రములోనివి ౧౩౧౦; పంజాబులోనివి ౯౬౯; బీహార్ ఒరిస్సారాష్ట్రములలోనివి ౬౯౦; మధ్య పరగణాలలోనివి ౬౭౬; బొంబాయిరాష్ట్రములోనివి ౫౩౩; ఈ సంస్థలలో నూటికి ౭౯ వంతులు ప్రభుత్వమువారిచేకాని, స్థానికసంస్థలచేకాని పోషింపబడుచున్నవి. నూటికి ౭ వంతులుమాత్రము పౌరసంఘములయాజమాన్యమున సాగుచున్నవి. ఈ మొత్తము సంస్థలలో ౪౨౫౦ గ్రామములలోను మిగతావి పట్టణములలోను ఉన్నవి. మొత్తముమీద గ్రామములలో వైద్యసాహాయ్యము చాల తక్కువ. ఇండియాలో వైద్యసాహాయ్యము విషయమున అభివృద్ధికాంచిన కూర్గు రాష్ట్రముమాత్రమే.

పైని తెలిపిన వైద్యశాలలన్నిటిలోను ౭౨౦౦౦ మంది రోగులకు మంచములఏర్పాట్లు ఉన్నవి. ౪౬౦౦౦ పురుషులకు; మిగతావి స్త్రీలకు. ఈసాలున వైద్యసాహాయ్యము పొందిన రోగులసంఖ్య ౭౫౫౦౦,౦౦౦; ఇందులో పురుషులు ౪౫౦౦,౦౦౦ మిగతావారు స్త్రీలు. స్త్రీల సంఖ్య తక్కువగా యుండుటచే స్త్రీలు ఆరోగ్యముగా ఉన్నారని తలంపరాదు. స్త్రీలలో ఘోషాపద్ధతి వలననేమి వైద్యశాలల్లో స్త్రీలకు ప్రత్యేక సౌకర్యములు లేనందు వలననేమి వీరు తక్కువగా లెక్కకు వచ్చిరి. స్త్రీలకు ప్రత్యేక వైద్యశాలలు తక్కువగనున్నవి. ప్రభుత్వమువారుగాని, స్థానికసంస్థలుగాని నడపుచున్న స్త్రీల వైద్యశాలలు సంయుక్తరాష్ట్రములలో ౭౭; మద్రాసులో ౪౧; పంజాబులో ౪౦; బెంగాలులో ౧౪; మధ్య పరగణాలలో ౧౧; బొంబాయిలో ౭; బీహారులో ౫; ఒరిస్సాలో ౧; బర్మాలో ౫; పశ్చిమోత్తర పరగణాలలో ౪; ఈ ౨౦౬ వైద్యశాలలలో ౩౦ ప్రభుత్వమువారును ౯౯ స్థానికసంస్థలును ౭౪ పౌరసాహాయ్యమువలనను జరుగుచున్నవి. దాదాపు ఈ వైద్యశాలలన్నియు పట్టణప్రాంతములలోనో, గ్రామకేంద్రములలోనో ఉన్నవి.



## ఆదాయవ్యయములు.

ప్రభుత్వమువారుగాని, స్థానిక సంస్థలుగాని ఏటేట వైద్యశాలలకు ఇచ్చుచున్న విరాళముల మొత్తము రు ౪,౩౦,౦౦,౦౦౦ ఇందు ౧½ కోట్లరూపాయలు ప్రభుత్వవిరాళములు; ౧॥ కోట్లరూపాయలు స్థానికసంస్థల విరాళములు, వైద్యసాహాయ్యముక్రింద ఖర్చుపడుచున్న మొత్తము ౩½ కోట్లరూపాయలు ఇందులో ౯౫½ లక్షల రూపాయిలు ఉద్యోగుల జీతముక్రిందను, ౩౬½ లక్షల రూపాయలు దాదుల జీతముక్రిందను, ౩౦½ లక్షల రూపాయలు పథ్యపానములక్రిందను ౪౯½ లక్షలరూపాయలు ఔషధములక్రిందను ఖర్చుపడుచున్నవి.

## వైద్యోద్యోగులు.

౧౯౩౪ స॥న వివిధరాష్ట్రములలో వైద్యశాఖలయందు ఈదిగువ ఉన్నతోద్యోగులుఉండిరి. ౧౭౯ ఐ. ఎమ్. ఎస్. ఉద్యోగులు; ౯౦ ఇండియన్ మెడికల్ డిపార్టుమెంటు ఉద్యోగులు, ౩౨ స్త్రీ ఉద్యోగులు, ౧౩౫౦ జీతగాండ్రగు మెడికల్ గ్రాడ్యుయేట్లు, ౬౪౩౨ లైసెన్సుడిగ్రీల ఉద్యోగులు వైద్యపట్ట పరీక్షలలో ఉత్తీర్ణులైన వారి గౌరవసహాయముకూడ విరివిగా ఉపయోగించుకొనుచున్నారు.

## దాదులసాయము.

దాదుల ఉద్యోగములకు హెచ్చుమంది చేరుటలేదు. మధ్యతరగతివారలలో ఈఉద్యోగముపట్ల గౌరవభావము అంతగాలేనందున శిక్షణముపొందిన దాదులుదొరకుట కష్టముగాఉన్నది. ఉన్నకొద్దిమందికి హెచ్చుజీతముల యిచ్చుచున్నారు. మద్రాసు, బర్మారాష్ట్రములలో మాత్రము తగినంతమంది దాదులు శిక్షణపొందినవారు లభించుచున్నారు. ఈ రెండు వైద్యశాలలలో పని చేసిన దాదులు ౩౬౯౩ మందిలో ౩౪౭౬ మంది పట్టణముల

లోను, ౨౧౧ మంది గ్రామములలోను పనిచేసిరి. దాదుల సాయమునుపొందిన రోగులసంఖ్యనుబట్టి చూచిన నర్సింగుఖర్చు రోగి ౧కి రు ౩-౪-౬ చొప్పున అయినట్లు తేలినది. ఉపవేతనములపై గ్రామములలో సేవచేయుచున్న వైద్యులసంఖ్య క్రమముగా పెరుగుచున్నది.

## పిచ్చివారి ఆస్పత్రులు.

౧౯౩౧ సం॥పు లెక్కలనుబట్టి బ్రిటిషుఇండియాలో చిత్తచాంచల్యము పొందినవారిసంఖ్య ౯౭,౦౦౦; ఇందులో పురుషులు ౬౦,౦౦౦; స్త్రీలు ౩౭,౦౦౦; ఇట్టివారి చికిత్సకొఱకు ఏర్పడియున్న ఆస్పత్రులు ౧౯: వీటికిగ్రింద ఏటేట అవుచున్న ఖర్చు రు ౩౫,౦౦,౦౦౦ లు వీటిలో ౯,౫౧౭ మంది రోగులుండుటకు మాత్రమే వీలుకలదు. ఈయేడు చికిత్సపొందిన రోగులసంఖ్య౧౩,౫౦౬; ఇందులో పురుషులు ౧౦,౫౦౦; స్త్రీలు ౩౦౦౦; పెఱ్ఱివారు స్త్రీలలో తక్కువగా ఉండుటకుగల కారణములు రెండు. ౧ స్త్రీలు వ్యాధులను మరుగుపరచుట సహజము. ౨ బ్రతుకుపోరాటములో స్త్రీలకంటె పురుషులకు మనోవ్యధ కలుగు కారణములు హెచ్చు, పెఱ్ఱివారిలో ౧౦౦ కి ౪౪ మంది ౨౦—౪౦ ఏండ్లమధ్య యీడువారు; వీరిలో ౧౦౦ కి ౬౦ మంది హిందువులు; ౨౧ మంది మహమ్మదీయులు హెచ్చుమంది స్త్రీలలో పిచ్చి పురుటినొప్పులు పడునపుడు పుట్టుచున్నది; పురుషులలో సంసారబాధలు నెత్తిమీద పడినవారిలో ఈజబ్బు హెచ్చు. పిచ్చివారికి క్రొత్తపద్ధతులనుబట్టి రంచిలోని యూరోపియన్ మెంటల్ ఆస్పత్రిలో చికిత్స చేయుచున్నారు.

## వైద్యవిద్య.

బ్రిటిషు ఇండియాలో మొత్తము ౧౦ వైద్యకళాశాలలు ఉన్నవి: ఇందులో బెంగాలులో ౨; బొంబాయిలో ౨; మద్రాసులో ౨; పంజాబు, ఢిల్లీ, సంయుక్తరాష్ట్రములు, బీహారు ఒరిస్సాలలో ఒక్కొక్కటి. ఈ దిగువ తెలిపినట్లు వైద్యపాఠశాలలు మొత్తము ౨౭ ఉన్నవి: బెంగాలులో ౧౦; మద్రాసులో ౩; బొంబాయిలో ౫; సంయుక్తరాష్ట్రములలో ౨, పంజాబులో ౨, బీహారు ఒరిస్సాలలో ౨; బర్మాలో ౧; మధ్యపరగణాలలో ౧; అస్సాంలో ౧; సెంట్రల్ ఇండియాలో ౧; ఈ పాఠశాలలను గుఱించి ఇండియన్ మెడికల్ సర్వీసు డైరక్టరు జనరల్ గారు ఒక్కటికూడ తృప్తికరముగ లేదనియు కొన్ని మఱింత పాడుగా ఉన్నవనియు తెలిపిరి ఆయన రెండు ముఖ్యలోపములను సూచించెను. (౧) విద్యార్థులు హెచ్చు; (౨) పరికరములు తక్కువ.

## ఇతర శాఖలు.

వివిధప్రాంతములలో ప్రత్యేక పరిశోధన శాలలు కృషిచేయుచున్నవి. పెక్కురకముల ద్రావకములు, ఔషధములు తయారుచేయుచున్నారు. మలేరియా, ప్లేగు, కలరా కుష్ఠము, క్షయ మొదలగువ్యాధుల నివారణములను గురించియు, ఆహారసమస్యలనుగురించియు పరిశోధనలు చేయుచున్నారు. ఆయుర్వేదవైద్యమును గుఱించిన పరిశోధనలు స్వల్పముగ జరుగుచున్నవి. లెఫ్టినెంటుకల్నల్ భోప్రాగారు దీనినిగూర్చి కొంత కృషిచేయుచున్నారు. రోగముల చికిత్సకేకాక రోగములు రాకుండచేయుటకుగల అవకాశములను కనుగొనుటకును సలహాలనిచ్చుటకును ప్రత్యేక శాఖపనిచేయుచున్నది. ఇందు ప్రజారోగ్యాధికారి పబ్లికుహెల్తు కమీషనరుగారి కార్యాలయము ప్రత్యేకము విదేశసంబంధములును, రాకపోకలును హెచ్చినకొలదినిక్రొత్తరకపు జబ్బులుకూడ హెచ్చుచున్నవి. జబ్బుల ఎగుమతిదిగుమలకు ఓడలు విమానములు సాధనములగుచున్నవి. అఫ్రికాలో ఇప్పుడు పసుపుపచ్చజ్వరము (ఎల్లోఫీవరు) అను ఒక భయంకరవ్యాధి చెలరేగుచున్నది. దీనివలన అనేకులు మరణించుచున్నారు. ఇట్టివ్యాధులే అనేక దేశములలో అనేకములున్నవి. ఓడలలోను, విమానములలోను ప్రయాణముచేయు వారివలన ఇట్టి వ్యాధులు దిగుమతి అవుచుండును. ప్రయాణికుల ఆరోగ్యస్థితిని పరీక్షించుటకు హార్బర్లలోను, విమానములు దిగు ప్రదేశములలోను క్వారంటైనులు ఏర్పరచినారు.

# ఇండియా బడ్జెట్టు

నూతన రాజ్యాంగవిధానము పాక్షికముగ నైనను ఈ ఏప్రిల్ నెలనుండి అమలులోనికి రానున్నది. కాబట్టి ఇండియాబడ్జెట్టులో మార్పులు కల్గినవి. నమూనాలు కొన్ని మారిపోయినవి. ఆ వివరములు ప్రస్తుతము అనవసరము. రాష్ట్రములకు సంబంధించిన అప్పుల ఫండు ఇంతటితో రద్దగుచున్నది. దానికి తగినమార్పులు బడ్జెటులో చేయబడినవి. ఆ కార్యనిర్వహణ మిక ముందు రిజర్వుబ్యాంకువారికి చెందియుండగలదు. బర్మాభారతదేశమునుండి విడిపోవును. దానికి సంబంధించిన లెక్కలు విడివడినవి. రాబోవు సంయుక్తరాజ్యనిర్వహణమునకుగాను కొంత వ్యయమువసరమనిఅంచనావేసియుండినారు. సింధు ఒరిస్సా ఇత్యాది రాష్ట్రములకు కేంద్ర ప్రభుత్వము నుండి రమారమి రెండుకోట్లు సహాయము చేయవలసినట్లు నిర్ణయమైనది.

* * * *

రైల్వేకు సంబంధించినబడ్జెటు చాలకాలము క్రిందటనే ప్రత్యేకింపబడినది. కొన్నిసంవత్సరములుగ రైల్వేల ఆదాయము ఇండియా ప్రభుత్వపుటాదాయమునకు ఏమాత్రము లాభము కలిగించునదిగా నుండలేదు.

1937-38 లో రూ15,00,000 లు చేర్చుటకు అవకాశముండునని అంచనావేసినారు. దానిలో కూడ దిగుమతి సుంకములు ఆదాయములమీది పన్నులు, ఇతరాదాయములు అన్నిటిని చేర్చి, 1937-38 సంవత్సరమునందు 79,99,00,000 రూపాయలు ఆదాయముండునని అంచనావేసినారు. వ్యయము అంచనా 83,41,00,000 ఇందులో 44,62,00,000 దేశరక్షణకు సంబంధించిన సైనికవ్యయములు, ఇతరకర్చులునుకలవు. మొత్తముమీద 3,42,00,000లోటు కనిపించుచున్నది. ఈ లోటు పూర్తిచేయుటకు రెవిన్యూ రిజర్వు ఫండులోనిద్రవ్యము కొంతపోగా $1\frac{1}{2}$-$1\frac{3}{4}$ కోటి వరకు ఇతర ఉపాయములచే సంపాదింపవలసియున్నది. దీనికిగాను ఆర్థిక సభ్యుడు పన్నులలో మార్పును సూచించినాడు.

వెండి దిగుమతులమీద ఔన్సుకు అణా వంతున పెంచుటకు నిర్ణయించినాడు. ఇదివరలోనున్న ఆదాయపు పన్నుల హెచ్చుదలను అట్లే ఉంచ దలచినాడు. సమష్టి కుటుంబములోని ప్రత్యేకవ్యక్తులకు సంబంధించి వేయదగిన ఆదాయపు పన్నును గురించి ఇటీవల శాసన సభవారు చేసిన చట్టమును నిష్కర్షగా అమలులో పెట్ట నిశ్చయించినారు. ఈ దేశములో తయారగు చక్కెరమీద ఇప్పుడున్న దానికంటె 11అణాలు సుంకము హెచ్చింప తీర్మానించినారు. దీనికి కారణము విదేశపు చక్కెర దిగుమతులమీద వేయుచుండిన సుంకములు పూర్తిగా పడిపోవుటయే యనినారు. 1930 - 31 లో ఈఆదాయము $10\frac{3}{4}$ కోట్లు ఉండినది. ఇప్పుడేమియు లేదు. $2\frac{1}{2}$కోట్లు లో దేశపు సుంకములతో తృప్తి పడవలసియున్నది. అందుచేత ఇప్పుడు తాను పెట్టదలచిన బరువు బరువుగా ఎంచరాదనినాడు. కాని విషయములెరిగినవారు దీనివలన దేశములోని చక్కెరపరిశ్రమకు గొప్ప విఘాతము కలుగుననియు, చెఱకు పండించు రైతుకు గిరాకీతగ్గి అతడు నష్టపడవలసి వచ్చుననియు, తెలియ జేయుచున్నారు. కోటి పదునైదు లక్షల ఆదాయమును ప్రభు

30

త్వమువారు చూచుకొనుటచే ఈవ్యతిరేక ఫలము కల్గినయెడలమిక్కిలిపశ్చాత్తాపపడవలసివచ్చును.

*  *  *  *

నేటిబడ్జెట్టులో ప్రజాపక్షమైన మార్పు చిన్నది ఒక్కటి మాత్రము కన్పించుచున్నది. బుక్‌పోస్టులకు ఇదివరలో మొదటి ఐదుతులములకు మూడుకానులు తరువాత ఐదైదు తులములకు అర్ధణా యుండినది. ఇప్పుడు మొదటి రెండున్నర తులములకు అర్ధణా చేసి తరువాత ప్రతిరెండున్నర తులములకును కాని వంతున నిర్ణయింప బడినది. ఈవరము ప్రత్యేక లాభముగా గణింపరాదు. దీనిలో సర్కారుకువచ్చు నష్టము పూడునట్లు పార్సెల్ రేట్లు మార్చినారు. మొదటి 20 తులములకు రెండణాలు రేటు ఉండినది. ఈరెండణాలరేటు త్రోసివేసి మొదటి నలుబది తులములలోగా ఎంతఉన్నను నాలుగణాలు ఛార్జీవేయుటకు నిశ్చయించినారు; ఒకచేత పెట్టి ఒకచేత తీసికొనుట యైనది.

*  *  *  *

మొత్తము మీద రానుండు సంయుక్త రాజ్యాంగవిధానమును ఆర్థికముగా నడపగలమని చూపుటకై గిగ్గుగారు చాల అవస్థలపడినారు. వారు వేసిన ఎత్తులలో చక్కెరపన్ను ఎత్తు స్తిమితము కాకపోయినయెడల వారి లెక్కలన్నియు తప్పి చెడుననుటకు సందేహము లేదు.


## ఆంధ్రరాష్ట్ర జీవకారుణ్యసంఘము,

గాంధి విలాసము - బెజవాడ.

బాబు రాజేంద్రప్రసాద్‌గారిచే ప్రారంభింపబడినది

అహింసయు, భూతదయయు ఇహపరశాంతికి పరమసాధనములు!

దేశసౌభాగ్యమునకు ప్రధానసూత్రములు !!

ఆర్థిక నైతికసంపదకు ప్రథమసోపానములు !!!

నోరులేనిజంతువులకు ఏమి సహాయము చేసితిమి ? అని ప్రతిదినమును ఆలోచించుకొనుట ప్రతిమానవునికిని పరమధర్మము.

జీవకారుణ్యసంఘములు స్థాపించినవారును, అందువిషయమై కృషిచేయువారును, తమతమ నివేదికలను మా కార్యాలయమునకు పంపకోరెదము. అవి సమష్టికార్యక్రమమునకు తోడ్పడఁగలవు. అట్టి సంఘములు స్థాపింపనిచోట్ల సానుభూతిగలవారు వెంటనే అవి స్థాపించుటకు ప్రయత్నింప వేడెదము.

# గ్రంథవిమర్శనము

## ఆంగ్లచరిత్ర

కర్త: వేలూరి సత్యనారాయణగారు,
బి. ఏ. బి. ఎల్. భీమవరము.

ఫాహియాను, బౌద్ధమహాయుగము, బౌద్ధాంధ్రము లోనగు అమూల్యగ్రంథములవ్రాసి ఆంధ్రేతిహాసవాఙ్మయమునకు వన్నెదెచ్చిన శ్రీ వేలూరి సత్యనారాయణగారు, ఆంధ్రలోకమునకు చిరపరిచితులు. వీరి రచనా కౌశల భాషాసౌష్ఠవములు ఆంధ్ర ప్రపంచమున ప్రఖ్యాతివడసినవి. వీరు మగల ఆంగ్లచరిత్రమునువ్రాసి, ఆంధ్ర సారస్వతమతల్లి మకుటమునకు మరియొక అమూల్యవజ్రమును జేర్చిరి.

ట్యూడరు వంశజులకాలము నాటి, ఆంగ్లచరిత్రాంశములిందు ప్రస్తరింపఁబడినవి. ఆంగ్లచరిత్రకథనమున ట్యూడరుయుగ మొక అపూర్వఘట్టము. పూర్వపరిస్థితు లంతరించి, ఆంగ్లభూమిని నవ్యయుగోదయమైనకాలమిది. శతఘ్నులు మున్నగు రణసాధనము లుత్పన్నమై బాహుయుద్ధమున నుపకరించిన కార్ముక తనుత్రాణాది ప్రాచీన యుద్ధపరికరముల మూలఁబడవైచి జాగీర్దారుల బలాధిక్యము తుడిచిపెట్టినకాలము. తరతరములనుండి నిద్రాణమైయున్న ఆంగ్లదీవుల నొక అద్భుతచైతన్యప్రభ, ఒకవిచిత్రోద్రేకము గల్పించి ఆంగ్లప్రజలచే సాహసకృత్యముల జేయించి ఆంగ్లరాజ్యమునకు సముద్రాధిపత్యమును గడించి పెట్టిన కాలము. యూరపుఖండమున పరమతవిద్వేషతుపానలమును రగుల్కొల్పి, నిఖిల క్రైస్తవలోకమునకును శాసనకర్తయగు పోపుమతాధికార దుర్గమును బగులగొట్టి, క్రైస్తవప్రపంచమును రెండు భీకరశత్రు శిబిరములుగ జీల్చివైచిన ల్యూథరు, సంస్కరణోద్యమ ముద్భవిల్లిన కాలము. ఆంగ్లవాఙ్మయసామ్రాజ్య శాశ్వత చక్రవర్తియగు షేక్స్పియరు వంటి కవిసార్వభౌము లుదయించినకాలము. ఆంగ్లసామ్రాజ్య మహాసౌధమునకు పునాదులు వైచిన తూర్పుహిందవణిక్సంఘ ముత్పన్నమైనకాలము. అట్టి తేజోమయమగు కాలమునాటి ఆంగ్లచరిత్రమునువ్రాసి, గ్రంథకర్త ఆంగ్లేతిహాసవాఙ్మయమునకు వెలలేని యుపకారము జేసిరి.

గ్రంథమంతయు సెలయేటిధారల పరువుల పురిడించుచు, అనర్గళమై, గంభీరమగు, అత్యంతమంజులమగు తెనుగుభాషలో వ్రాయబడినది. చరిత్రసామగ్రిని సేకరించి ఏర్చికూర్చుటలో గ్రంథకర్త మిగుల నిపుణులు. ఇదియు వీరి భాషా సౌష్ఠవమును, వీరి గ్రంథమందలి విశిష్టలక్షణములు. గ్రంథము ఒడలు పులకరింపజేయు ఘట్టములతోనిండియున్నది. ఎలిజబెత్తు హెన్రి మేరీల గుణ ప్రశంసలు, వుల్సీమంత్రి రాజనీతి, హెన్రీల రాజ్యకాంక్ష, సంస్కరణమహోద్యమవ్యాకులము, ప్రొటెస్టంటు కేథలిక్కుల వైరములు, మేరీరాజ్ఞి రాక్షసకృత్యములు, మతాంతరుల చిత్రవధలు, స్పెయిను ఇంగ్లండుల యుద్ధకలాపములు, ఆంగ్లనావికుల సముద్రచౌర్యములు, నాటి సాంఘికజీవనము, పారిశ్రామిక వ్యవస్థ, పరిపాలనావైఖరులు, మున్నగు చరిత్రవిషయములు, రసవంతముగ వివరింపబడినవి. చదివినకొలదియు ఇంకను చదువవలెననిపించును. మధురమై, గంభీరమై సజీవమగు శైలి, అపురూపమగు రచనాకౌశలము, ఒడలు జలదరించు చరిత్రాంశములు. ఆంధ్రవాఙ్మయమునకు అలంకారప్రాయమగు గ్రంథము వెల: రు 1—4—0 లు.

వలయువారు:— గ్రంథకర్త:
భీమవరము, పశ్చిమగోదావరి,
అని వ్రాయవలయును.

## అభినవచికిత్సా రత్నాకరము

(సూర్యనారాయణీయము)

ఇది శ్రీయుత వైద్యరాజ పాలంకి సూర్యనారాయణ కవిగారు సులువుగా తెలియునట్లు వ్రాసిన చక్కని చికిత్సాగ్రంథము. దీనికి మ. రా. శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు పంతులుగారు, మంచి ఉపోద్ఘాతము వ్రాసినారు. వైద్యవరులు సదభిప్రాయము లిచ్చినారు. కాగితములు మంచివి; అచ్చువ్రాలు పెద్దవి; అట్టలు క్యాలికోతోడివి. పుటలు సుమారు ౩౬౦. మొదట వైద్యరాజుగారి నీడబొమ్మకూడ కలదు.

ఇందు, ఆయారోగములకు పూర్వులు కనుపెట్టిన చికిత్సలేకాక, వైద్యరాజుగారు స్వానుభవమునకనుపెట్టిన చికిత్సలుకూడ తెలిపి, రోగులకు మహోపకారము చేసినారు. అంతేకాదు. పండితులుకాని వైద్యులకును దీని వలన ఎంతో తోడ్పాటు చేకూర్చినారు. కృతికర్తగారు మంచివైద్యులు మాత్రముకాక, మంచికవులు. వీరి శైలి సులభము. అందుచే ఎల్లరకును చికిత్సలు సులువుగా తెలియవచ్చును. తెనుఁగున పద్యరూపమున వైద్యగ్రంథము వ్రాసినవారు ఇప్పటికి శ్రీ సూర్యనారాయణకవిగారు ఒక్కరే. ఇందలి పద్యములు ౧౩౪౨; ఇవి కృష్ణమకుటములు. వీనిలో హెచ్చు గీతకందములే. కాన, అవివల్లె వేయుటకు కడుసులువు. ఇది చదివినవారు వైద్యులతో పనిలేక చికిత్సలు చేసికొన వలంతులగుటయేకాక, వైద్యమందు అభిరుచికలచో తాముకు వైద్యులు కాఁగలరు. కాన, ఈ పద్యవైద్యగ్రంథము ఇంటింటను ఉండుటకు ఎంతయు తగినది. ఇట్టిచో ప్రతిగ్రంథాలయమందును ఉండవలెనని వేఱే చెప్పవలెనా?

కృతికర్తగారు తమ విజ్ఞప్తిలో "అక్కడక్కడ పూరింపవలసిన విషయములున్నను, 'అనిత్యాని శరీరాణి' అను వచనమునుబట్టి అయినంతవఱకు లోకమునకు నివేదించు తలంపున దీని ముద్రింపించితిని." అని వ్రాసినారు. అది మంచిదే. పరోపకారపరాయణులగు శ్రీ సూర్యనారాయణకవిగారికి దీర్ఘాయుర్భాగ్యమిచ్చి సర్వేశ్వరుఁడు రాఁబోవు కూర్పులందు పూరింపవలసిన విషయములు పూరింపఁజేసి, ఈ చికిత్సాగ్రంథము సమగ్రమొనర్చి, దీని పేరు సార్థకము కావించి, తెనుఁగువారికి నిండుమేలు చేకూర్చుఁగాక!

## సులభశైలిని దెలుపుటకు కొన్ని మచ్చు పద్యములు.

తే॥ వేలవేము చిగుళ్లు ముక్కాలుతులము
గచ్చపప్పాకు పావును గలియనూఱి
కందిగింజంత యొసగిన గడియలోన
విడుచు శీత జ్వరంబులు విశ్వరక్ష!

ఆ॥ నిమ్మపులుసు సైంధవమ్మల్లమును జీల
కఱ్ఱ వీని నొకటిగా నొనర్చి
ప్రతి దినంబు దిన్నఁ బాయు నరోచక.
మాము మగ్నిమాంద్య మసురవైరి!

గీ॥ పిప్పలియు మిర్యములు సమమొప్పనూఱి
సతము మాదీఫలంపు రసమ్ములోనఁ
గల్పిసేవింపఁ దొలఁగును గర్భిణులకు
శ్వాసకాసలు త్వరలోన వాసుదేవ!

గీ॥ కరకకాయను దేనితోఁ గలియరాచి
కన్నులకుఁ బెట్టఁ బుసినీరు కండల నటు
దొలఁచి చక్కని దృష్టిని గలుగఁజేయు
బాలకుల నేత్ర తోయముల్ పాపుఁ గృష్ణ!

గీ॥ సమతగలుగఁగ నాగకేసరము, రక్త
చందనము, వట్టివేరును జలముతోడ
నూఱుకొని త్రావుచుండినఁ బాఱు నెన్న
మూర్ఛరోగంబు భక్తసమ్మోద! కృష్ణ!

క॥ ఉదయమున మూత్రమలములు
వదలకమును, రాత్రి స్వర్ణపాత్రము నందుఁ
బదిలముగనుంచి మూసిన
యుదకముఁగొన జరయు రుజయు నొందరు కృష్ణా!

## తాత్పర్య దీపిక.

### శ్రీయోగవాసిష్ఠము

యోగవాసిష్ఠమునకు వాసిష్ఠరామాయణమనియు పేరు కలదు. ఇది వాల్మీకిమహర్షి వ్రాసినది. సులువగు వేదాంత గ్రంథములలో పంచదశితరువాత ఎన్నఁదగిన మహాగ్రంథము ఇదే. ఇపుడు వ్యాసాశ్రమమువారి సంపాదకత్వమున దీని ఆంధ్రానువాదము ప్రకటితమగుచున్నది. మొదటి సంపుటములో మొదటి భాగము పైకివచ్చినది. అభిప్రాయముకొఱకు మా గ్రంథాలయ సర్వస్వ కార్యస్థానమునకు చేరినది.

ఈ అనువాదము శ్రీ మళయాళస్వామిగారి ప్రోత్సాహముచే శ్రీ పూర్ణానందస్వామిగారు, శ్రీ మదానందబోధేంద్ర సరస్వతివ్రాసిన 'తాత్పర్యదీపిక' అను సంస్కృత వ్యాఖ్య ననుసరించి, కలయునెడ స్వతంత్రించుచు తెనుఁగున వ్రాసినారు.

ఈ ఉత్తమ వేదాంతగ్రంథమును ప్రకటింప పూనుకొనిన వ్యాసాశ్రమమువారికిని, తెనిఁగింప కడంగిన శ్రీపూర్ణానందజీకిని, తెనుఁగువారు మిక్కిలి కృతజ్ఞులై ఉండఁదగు. వట్టి

కృతజ్ఞత తెలిపినంతనే వారిధర్మము ముగియదు. ముముక్షులగువారు చందాదారులై, వెలువడించినభాగములు రప్పించుకొని, అవి శ్రద్ధాభక్తులతో చదివి వైరాగ్యోపశమములు పొంది, ముక్తికి అర్హులగునట్లు నడచుకొనవలె.

ఇంతకుముందు తెనుఁగులోనికివచ్చిన జ్ఞానవాసిష్ఠమును, యోగవాసిష్ఠసారమును, దీని సంగ్రహములె, సంపూర్ణగ్రంథములుకావు. కాన, వానితో తనివిపొంద వీలులేదు

ఇందు మొత్తము శ్లోకములు ౩౨,౦౦౦, ప్రకరణములు ౬ (౧) వైరాగ్య ప్రకరణము; (౨) ముముక్షు వ్యవహారప్రకరణము; (౩) ఉత్పత్తి ప్రకరణము; (౪) స్థితిప్రకరణము (౫) ఉపశమ ప్రకరణము; (౬) నిర్వాణ ప్రకరణము;

వ్యాసాశ్రమమువారు మూలశ్లోకములును, తెనుఁగు తాత్పర్యమును,ద్వైమాససంచికలుగాఅచ్చొత్తింపమొదలిడినారు. మొన్నటికార్తికమున మొదటిసంచిక వెలువడినది. సంచిక సైజు రాయల్ ఆవులో ౮ వ వంతు; ప్రతిసంచికలోను ౨౨ ఫారములుండును. గ్రంథమంతయు ౧౬ సంచికలలో ౩౨ నెలలకు ముగియును.

మూలము పెద్దవ్రాలతోను, అనువాదము చిన్నవ్రాలతోను అచ్చగుచున్నది. అనువాదము గ్రాంథికభాషలో సులభశైలిని వ్రాయుచున్నారు; ఇది ఎంతయు బాగుగా ఉన్నది. తేటతెల్లముగాఉండుటకు కొన్నియెడల విసంధులు చేయుచున్నారు ఇదియుమంచిదే కానిఇదికావలసిన అన్నిచోట్లను పాటింపలేదు. రాఁబోవు సంచికలలో ఈ లోటు తీరుగుగాక. అందువలన అనువాదము చదువరులకు మఱింత తేటతెల్లము కాఁగలదు ఇట్టి పొత్తములలో కావలసిన వ్రాఁతమెఱుఁగు ఇదే. ఇందువలన గ్రాంథికభాషయు వాడుకపలుకునకు దగ్గఱగావచ్చును.

ఇందు, అక్కఱలేనిచోట్ల కొన్నియెడల అరసున్నలును జాలును పడినవి. అందందు అచ్చుతప్పులును కలవు; పైసంచికలలో ఇట్టిపొరపాట్లు వొడకట్టనట్లు సంపాదకులు చూచెదరుగాక! ఇటు చేయునెడ అనువాదభాష సులువగు చక్కని గ్రాంథికభాషగా వెలయఁగలదు.

మఱొకమాట: తెలుగు పొత్తమగు దీనిపైని Vol. 1 Part I అనియు, P. O. అనియు, పైపొరటపైకలవు. వానికి మాఱు,సంపుటము ౧. భాగము ౧. పోస్టు – అని వాడతగును. ఇఁకముందు తెనుఁగె వాడుదురుగాక! ఇచట ఇంగ్లీషు అక్కఱలేదు.

ఒక్కొక్కసంచిక వెల రు ౧-౦-౦ మోక్షాపేక్షకల వారెల్లరును చందాదారులై, సంచికలను పోస్టుఖర్చులు హెచ్చుగా తగులని తెఱంగున తెప్పించుకొందురుగాక! వలయువారు క్రింద చిరునామాకు వ్రాయనగు;

మేనేజరు, వ్యాసాశ్రమము,
ఏర్పేడుపోస్టు, చిత్తూరుజిల్లా.

# స్త్రీ నీతి రత్నావళి

శ్రీకల్లూరి రామచంద్రమూర్తిగారు, బీ. ఏ. బీ. ఈడీ.

[కుమారికి జనని యుపదేశించినట్లు భావించి సులభశైలిని రచియింపఁబడినవి]

చ॥ బడలిక నుస్సురుస్సురని వచ్చినభర్తకుఁ దెల్పకమ్మ నీ
యిడుమలు; పాదశుద్ధికొరకిచ్చిజలంబును దాళవృంతమున్
వడిఁగరమందుఁబూని నునుపాన్పునఁజేరిచి సేదదీర్చి నీ
వడుగులనొత్తి సౌఖ్యముల నందఁగఁజేయుము; మానినీమణీ!

చ॥ వరుఁడొకవేళఁ దిట్టినను, పైపడి నీవెదురాడకమ్మ! యె
వ్వరు పతిభక్తినుండుదురొ వారికి ముక్తిఫలించుఁగా! మనో
హరవరు నెల్లయప్డు మనసారభజింపుచుఁ గన్నతల్లి! మం
దిరశుభలక్ష్మినాఁగ నవనిన్ యశమొందుము; మానినీమణీ!

## లౌకికదర్పణము

శ్రీ వసుపులేటి రామస్వామినాయుఁడుగారు.

లౌకిక వ్యాపారలక్ష్మి షోడశకళలచే శోభిల్లుచున్నదో యనునట్లు లౌకికపు పనులయందాచరణలో నుంచుకొనదగిన సూత్రింబులు ౧౬ ఈ క్రింద బేర్కొనబడినవి.

౧. ఉపయోగములేని పనిని మానుట.
౨. ఓర్పు కలిగియుండుట.
3. కార్యదీక్ష కలిగియుండుట.
౪. చురుకుదనము కలిగియుండుట.
౫. జాగ్రత్త కలిగియుండుట.
౬. తనదర్జాకు తగినట్లు నడచుకొనుట.
౭. తనశక్తియు పరశక్తియు నెరిగియుండుట.
౮. తొందర లేకుండుట.
౯. తనవీలు తాను చూచుకొనుట.
౧౦. దూరదృష్టి కలిగియుండుట.
౧౧. దేశకాలపాత్రములనుబట్టి నడచుకొనుట.
౧౨. పరసహాయము కలిగియుండుట.
౧3. ప్రయత్నము చేయుట.
౧౪. విషయమునిర్ధారణము చేసికొనుట.
౧౫. సామదానభేదదండోపాయములు కలిగియుండుట.
౧౬. స్వతంత్రశక్తి గలిగియుండుట.

మేధావంతులగువార లీ సూత్రింబుల కార్యాచరణములోనుంచిన, కార్యసఫలతనొందుట. కవకాశము కలిగియుందు రనుట అతిశయోక్తి గానేరదు.

## ఖురాన్‌షరీఫ్ వాక్యరత్నావళి.

శ్రీమతి వసుపులేటి సత్యవతీదేవిగారు, తణుకు.

(౧) దేవుడొక్కడే. (౨) దేవునికి భయపడవలెగాని మనుష్యులకేరికిని భయపడకూడదు. (3) దేవుని హృదయపూర్వకముగా ధ్యానింపుము. (౪) ఆత్మను నిష్కల్మషముగా నుంచుము. (౫) ధర్మముచేయుచు దైవభీతి కలిగియుండుము. (౬) ప్రాపంచికసౌఖ్యము నాశింపకుము. (౭) సన్మార్గవర్తివిగానుండుము. (౮) గర్విష్టివి కాకుము. (౯) కష్టముతోపాటు సుఖము కలుగునుగాన ఓర్పు కలిగియుండుము. (౧౦) పేదలయందు కనికరముగలిగియుండుము. (౧౧) చెర (కష్టము) లో బడినవానిని ధనమిచ్చి తప్పింపుము. (౧౨) దిక్కులేనిబిడ్డను, బుగ్గిలో పొర్లాడు పేదవానిని, రక్షింపుము. (౧3) అక్రమమునకు ప్రేరేపించువారిని దేవుడు ప్రేమింపడు. (౧౪) మంచి వస్త్రములను ధరింపుచు, మంచి యాహారమును తినుచు, మంచిపానీయమును త్రాగుము. (౧౫) సత్యము పలుకుము. (౧౬) వృద్ధి నాశింపకుము.


## బారిష్టరు పార్వతీశం

మొక్కపాటి నరసింహశాస్త్రి విరచితం

మొదటి భాగం

మళ్లీ ఇన్నాళ్లకు!
క్రొత్తగా ఎక్కువగా రెండోకూర్పు
తయారై ఉంది
ఒక్క రూపాయి ఖరీదు

రెండవ భాగం

త్వరలోనే!
ఎడ్రస్: భవానీ భాండారం
పిఠాపురం
తూర్పుగోదావరిజిల్లా.

# నివేదికలు

## పశ్చిమగోదావరిజిల్లా గ్రంథాలయ సంఘము.

### ౧౯3౬-3౭ సం॥ నివేదిక

౧౯3౫ సం॥రము తాడేపల్లిగూడెం తాలూకా కేశవరము గ్రామమునందు పశ్చిమగోదావరిజిల్లా గ్రంథాలయ సంఘము ఏర్పడినది. ఈజిల్లాలో అన్నితాలూకాలయందును ఇంకను తాలూకా గ్రంథాలయసంఘములు ఏర్పాటు కాలేదు. జిల్లాయంతయు తిరిగి కృషి చేయువారు లేక పోవుటచేతను చందాలవలనగాని, విరాళములవలనగాని ధనము చేరక పోవుటచేతను, ఇది ఇంకను బాల్యావస్థలోనే యున్నది

ఈ సం॥రము తాడేపల్లిగూడెము, భీమవరము, తణుకు, కొవ్వూరు తాలూకా గ్రంథాలయసంఘ మహాసభలు జరుపబడినవి. నర్సాపురము తాలూకా గ్రంథాలయసంఘమును పునరుద్ధరించుటకు పాలకొల్లులో మహాసభ జర్పు నేర్పాట్లు చేయుచున్నారము. ఏలూరు తాలూకా యందు ఈ ఉద్యమముపట్ల శ్రద్ధతీసికొనువారు కనబడరు.

ఈజిల్లా యందు ఈదిగువ తాలూకాలవారీగా గ్రంథాలయములు కలవు.

భీమవరము ౫౮ తాడేపల్లిగూడెము ౫౮ కొవ్వూరు ౧౭
తణుకు ౨౫ నర్సాపురము ౨౯ ఏలూరు ౧౯

హజారా జిల్లా గ్రంథాలయసంఘ కార్యదర్శి శ్రీయుత దత్తుగారును, అం. గ్రం. సంఘ కార్యదర్శిగారును, శ్రీ దత్తుగారి సతీమణియు ఈజిల్లాలో సుమారు 3౦గ్రంథాలయములను దర్శించిరి.

ఈ సంఘమునకు ఆదాయము లేని కారణముచేత భీమవరము తాలూకా గ్రంథాలయసంఘమునుండి స్టేషనరీ వగైరాల నిమిత్తము రు ౨-౧3-౯ అప్పుతీసికొబడినది. తపాలాఖర్చులు వగైరాలకు అగు ఖర్చులు భీమవరము తాలూకా గ్రంథాలయసంఘమువారే భరించిరి.

ముందునుండి సంఘమును నడుపుటకుగాను కొంతడబ్బు అవసరము. అందుకు వేరుగా బీదస్థితిలోనున్న గ్రామ గ్రంథాలయములనుండి చందాలు వసూలుచేయుట కష్టము గాన, గ్రంథాలయ సర్వస్వము చందా రు 3/లులో జిల్లా సంఘమునకు ౦-౪-౦ యును తాలూకాసంఘమునకు ౦-౧౨-౦యున్ను ఇచ్చి యీ సంఘమునుకూడ మార్గమునకు వచ్చునట్లు చేయగలందులకు ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘమువారిని కోరవలసి యున్నది.

మరియు ఇందు ప్రత్యేకముగా సభ్యత్వమును కోరువారు సాలీనా ౧ రూపాయకు తక్కువగాని చందాను చెల్లించునట్లుఏర్పాటు చేయవలెను తాలూకాసంఘమునకు ఒకరూపాయ చెల్లించు సభ్యులు, ఈజిల్లాసంఘసభ్యులను గావించుచు తమ ఆతాలూకాగ్రంథాలయసంఘములు చందాలోనుండి రు ౦-౪-౦ జిల్లా సంఘమునకు చెల్లించుచుండుటకు కోరవలసియున్నది.

కనుక గ్రంథాలయాభిలాషులందరును ఈ విషయములు చర్చించి యీ సంస్థను చిరస్థాయిగా చేసి ప్రజోపయోగముగా నుండునట్లు మార్గములను నిర్ణయించి నడపగలందులకు కోరుచున్నాము.

## తీర్మానములు.

పశ్చిమగోదావరిజిల్లాగ్రంథాలయమహాసభ ది౨౪-౧-3౭ తేదిని శ్రీయుత మారేపల్లి రామచంద్రశాస్త్రిగారి అధిపత్యమున పాలకోడేరు గ్రామంలో శ్రీ మహాదేవ గోవిందరానడే గ్రంథాలయమందు సమావేశమై యీదిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడినవి.

౧. ౧౯3౬-3౭ సం॥ల జమాఖర్చులు ఆమోదంచబడినవి.

౨. ది౨-౭-3౬న సమావేశమైన కార్యనిర్వాహకవర్గమువారిచే ఆమోదింపబడిన ప్రణాళికను ఆమోదింపనైనది.

3. జిల్లా గ్రంథాలయ సంఘమువారు ప॥ గో॥ జిల్లా బోర్డును ది3-౫-3౬ తేదిని పాందువ్వగ్రామములో జిల్లా గ్రంథాలయసభలో ఆమోదింపబడిన నెరరు తీర్మానము ప్రకారము జిల్లాగ్రంథాలయసంఘము వారిచే తయారుకాబడిన ప్రణాళికను ఆచరణలో పెట్టుటకు ధనసహాయము చేయగలందులకు ఏలూరు, నర్సాపురము జిల్లా బోర్డులను కోరనైనది.

౪. ఈ జిల్లాలోని అన్నిబోర్డుగ్రంథాలయములను పరిపాలన నిమిత్తముమాత్రము ఆయా తాలూకా గ్రంథాలయ సంఘమునకు ఇప్పించుచు తాలూకాలో ఒకదానిని కేంద్రగ్రంథాలయముగ నేర్పర్చుటకును, ఈ ప॥గో॥జిల్లా గ్రంథాలయసంఘమువారిచే ఆమోదించబడిన నిబంధనలు సదరు అన్నిబోర్డుగ్రంథాలయములకు ఏర్పరచుటకు ఏలూరు నర్సాపురము జిల్లాబోర్డులను తిరిగి కోరనైనది.

౫. జిల్లాబోర్డులోని పాఠశాలాగ్రంథాలయములను గ్రామస్థు లందరి యందుబాటులోనుండునటుల చేయుటకును, జిల్లాబోర్డులోని అన్నిగ్రంథాలయములకు సాలీనా చందారు ౩/ లనుండి రు౦-౪-౦లకు తగ్గించుటకును అంగడి పుస్తకములు స్థానిక స్త్రీలకును పరిసరగ్రామస్థులకును ఇంటికి ఇచ్చుటకును జిల్లాబోర్డుఉపాధ్యాయులు గ్రంథాలయములలో ఉచితముగాగాని కొంత పారితోషికము మీదగాని గ్రంథభాండాగారి (లయిబ్రేరియన్) గా పని చేయుటకు అనుమతించుటకును, ఏలూరు, నర్సాపురము జిల్లాబోర్డులను కోరనైనది.

౬. గ్రంథాలయములనిమిత్తము రాష్ట్రమొత్తముమీద గవర్నమెంటువా రిచ్చుచున్న రు ౧౦,౦౦౦ లు గ్రాంటు చాలా తక్కువయని యీ మహాసభవారు విచారించుచు ఇక ముందునుండి అయినను సం॥నకు అధమము ఒక లక్ష రూపాయలు అయినను రాష్ట్రములోని గ్రంథాలయములకు గ్రాంటు ఇప్పించుటకు చెన్నరాష్ట్రప్రభుత్వమువారిని కోరనైనది.

౭. ప్రభుత్వమువారి గ్రాంటులచే కొను పుస్తకములన్నియు ప్రభుత్వమువారిచే నిషేధింపబడిన గ్రంథములు తప్ప మిగతా గ్రంథములన్నియు కొనుటకు గ్రంథాలయములకు అధికారమియ్యవలసినదనియు, ఈ విషయములో జిల్లా విద్యాశాఖాధికారి సిఫార్సు అవసరములేకుండ చేయించవలయుననియు, చెన్నరాష్ట్ర ప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

౮. గ్రంథాలయములను ౧౮౬౦ సం॥ నె ౨౧ రు చట్టముప్రకారం రిజస్టరీచేయుటకు చెల్లించవలసినఫీజు రు ౫౦ లు అవసరములేకుండ చేయింపవలసినదని ప్రభుత్వము వారిని యీ సభవారు కోరుచున్నారు.

౯. ఈ జిల్లాలోని అన్నిగ్రంథాలయములకును ప్రభుత్వమువారిచే నిషేధింపబడిన గ్రంథముల పట్టికను నొక దానిని సరఫరాచేయుచు ఇకముందు నిషేధింపబడు గ్రంథములపట్టికనుకూడ 3 మాసములకొకసారి సరఫరా చేయుటకు రాష్ట్రప్రభుత్వమువారిని యీ సభవారు కోరుచున్నారు.

౧౦. లోకలుబోర్డుల యినస్పెక్టరుగారు ఇటీవల పంచాయితీబోర్డులకు వార్తాపత్రికలకు సిబ్బంది జీతములకు అగు ఖర్చునుగూర్చి ముందు అనుమతిలేనిదే ఖర్చుచేయకూడదని జారీచేసిన నె ౨౧౩ రు సర్క్యులరు రద్దుచేయగలందులకు లోకలుబోర్డు ఇనస్పెక్టరుగారిని కోరనైనది.

౧౧. చెన్నపురిలోని కన్నెమరా లయిబ్రరీవలెనే, మన ఆంధ్ర విశ్వవిద్యాలయాధికారులును ఆంధ్రరాష్ట్రములోని గ్రంథాలయములన్నింటెని తీసికొని ఆయా గ్రంథాలయములకు వలయు గ్రంథములను బదులుగాఇచ్చి డబ్బుపుచ్చుకొనుటకై తగుఏర్పాటుచేయగలందులకుఆంధ్ర విశ్వ విద్యాలయమువారిని కోరుటకు తీర్మానింపనైనది.

౧౨. అన్ని గ్రంథాలయములు తమకు కావలసిన గ్రంథములు కొనుటలో సలహాగాఉండుటకు గ్రంథాలయముల పుస్తకములు అనునొక జాబితాను తయారుచేయుటకు ఒక ఉపసంఘమును ఏర్పాటుచేయుచు ఈ దిగువ వారిని ఉపసంఘముగా ఎన్నుకోనైనది.

రాష్ట్రమువారి ఉపసంఘము
శ్రీయుతులు జటావల్లభుల పురుషోత్తంగారు
మంగిపూడి పురుషోత్తమశర్మగారు
శనివారపు సుబ్బారావుగారు

౧౩. ఈ జిల్లాలోని పెక్కుపంచాయతీ గ్రంథాలయములనుండి గ్రంథములకగు ఖర్చులనుగురించి పంచాయతీ ఆఫీసరుగారిద్వారా లోకలుబోర్డు యినస్పెక్టరుగారికి వారి ౨౧౩ సర్క్యులరు ప్రకారము పంపిన దరఖాస్తులు లోకలుబోర్డు యినస్పెక్టరుగారికి పంపక కొన్నిమాసముల నుండి పంచాయతీఆఫీసరుగారివద్దనే ఉంచుకొనుటకు ఈ సభవారు సమ్మతిని తెల్పుచున్నారు.

౧౪. ప్రతిగ్రంథాలయము ను గ్రంథాలయ సర్వస్వము తెప్పించుటవల్ల ఆంధ్రరాష్ట్ర గ్రంథాలయ సంఘములో సభ్యత్వము సంపాదించుటయేగాక అందులకిచ్చు రు౩/ల నుండి రు ౦-౧౨-౦ లు తాలూకా సంఘమునకును, ౦-౪-౦ లు జిల్లాసంఘమునకును ముట్టును గాన వారు తాలూకా జిల్లా సభ్యులుగా ఎన్నుకోబడుదురు. కాన గ్రంథాలయములవారందఱును గ్రంథాలయసర్వస్వమును తెప్పించుకోగలందులకు కోరబడుచున్నారు.

౧౫. జిల్లాలోని అన్నిగ్రంథాలయములను తాలూకా సంఘముద్వారా రు ౦-౪-౦ సాలీనాచందా రూపముగాగాని ప్రత్యేకముగా ఒకరూపాయిగాని చెల్లించి, జిల్లా సంఘములో చేరుటనుగురించిన తీర్మానము నిల్పుచేయనైనది.

౧౬. ౧౯౩౭-౩౮ సం॥కు కార్యనిర్వాహకవర్గము నెన్నుకొనుట. జిల్లాలోని అన్నితాలూకాల గ్రంథాలయ

34



సంఘాధ్యక్ష కార్యదర్శులును ఏలూరు నర్సాపురం జిల్లా బోర్డు అధ్యక్షులును కార్యనిర్వాహక సభ్యులుగా ఉండుటకు అధికారరీతిని నిర్ణయించడమైనది. వీరుగాక,

మ. రా. శ్రీ సామవేదం సత్యనారాయణగారు, వసంతవాడ.

,, వేగేశ్న సూర్యరాజుగారు, పాందువ.

,, పుట్టాసుబ్బారావుగారు, కృష్ణాయపాలెం.

,, భూ. లక్ష్మీనృసింహరాజుగారు, జన్నూరు

,, పోతాప్రగడ రామారావుగారు, తణుకు.

,, తా. కుటుంబ శాస్త్రిగారు, నిడదవోలు.

కార్య నిర్వాహక సభ్యులుగా ఎన్నుకోబడిరి.

ఇందు మ.రా.శ్రీ భూ. తిరుపతిరాజుగారు అధ్యక్షులుగాను జిల్లా బోర్డు అధ్యక్షులు శ్రీయుతులు గ్రంధి వెంకటరెడ్డిగారును, దండునారాయణరాజు గారును ఉపాధ్యక్షులుగాను, శ్రీయుత పాలకోడేటి సత్యనారాయణశర్మగారు కార్యదర్శిగాను, శ్రీయుత తేతలి సత్యనారాయణమూర్తి, తాడిమొలక కుటుంబశాస్త్రిగార్లు సహాయ కార్యదర్శులుగాను ఎన్నుకోడమైనది.

## శ్రీ వీరేశలింగకవి సమాజము

### కుముదవల్లి - భీమవరము తాలూకా.

ఈ సమాజ గ్రంథాలయము నేటికి ౩౯ సంవత్సరముల క్రిందట శ్రీ విక్టోరియామహారాణిగారి డైమండుజ్యూబిలీ మహోత్సవ సందర్భమున, ఆంధ్రభాషా పోషకులును, సంఘసంస్కరణధురీణులును, ఆంధ్రులకు చిరపరిచితులును, అగు కీర్తిశేషులైన రావుబహద్దూర్ కందుకూరి వీరేశలింగముపంతులుగారిపేర స్థాపింపబడినది.

### ము ఖ్యో ద్దే శ ము లు.

• జనులల్లో సద్విద్య వ్యాపింపజేయుట; నీతి మత సాంఘికార్థికాధి సమస్త సద్విషయములలోను శక్తికొలది పాటుపడుట.

### సమాజస్థితిని తెలుపుపట్టిక.

| | ఈ సం॥రం | గత సం॥రం |
|---|---|---|
| సమాజసభ్యులు | ౫౨ | ౪౬ |
| మహాజనసభలు | ౧౨ | ౭ |
| కార్యనిర్వాహకసభలు | ౧౬ | ౭ |
| తీర్మానములు | ౪౨ | ౨౪ |
| పురుషులు యిండ్లకుతీసికొనివెళ్లి చదివిన పుస్తకములు | ౪౭౮ | ౬౯౫ |
| స్త్రీలు ఇండ్లకు తీసికొనివెళ్లి చదివినపుస్తకములు | ౩౬౫ | ౨౫౩ |
| దినమునకు చదువరుల సగటు హాజరు | ౧౮ | ౧౫ |
| మందిరమున చదివిన పుస్తకములు | ౭౫ | ౧౯౨ |
| మందిరమునకువచ్చు వార్తాపత్రికలు | ౧౨ | ౧౧ |
| గ్రంథాలయమున ఉన్న పుస్తకములు | ౧౭౫౧ | ౧౭౦౦ |

ఈ సమాజమునెడలగల దయారణలబట్టి దాతలు మూలధనముక్రింద ఇచ్చినవి రు ౨౩౫౦-౦-౦లు. దీనిపైవచ్చువడ్డీయున్ను, సభ్యు లిచ్చు చందాయున్ను సహకార పరపతి సంఘమువారిచ్చు అద్దెయున్నూ యీ సమాజపోషణమునకు ముఖ్యాధారములై ఉన్నవి. మూలధనములో అసలు రు ౩-౨౫/-లపై వచ్చువడ్డీ బీదల అన్నవస్త్రదానముక్రింద వినియోగపరచగలందులకు దాతల కోరికైయున్నది. అన్నదానముకంటె వస్త్రదానము కొంత శాశ్వతమని తోచి నందున గత మూడు సంవత్సరములనుండియు సమాజమువారు ఆ వడ్డీ మొత్తము బీదలకు వస్త్ర దానముక్రింద వినియోగ పరచుచున్నారు. ఈ సంవత్సరమువచ్చిన వడ్డీ రు ౧౬-౭-౦ బీదలకు వస్త్రదానముక్రిందను ఖర్చుపడినది. ఈ సమాజమువారు ప్రతిసంవత్సరము బీదరోగులకు ఔషధముల నిమిత్తము కొంతఖర్చుపెట్టి ఔషధదానము చేయుచున్నారు. ఈ సంవత్సరము ఔషదములు తయారుచేయుటకు రు ౧౩-౪-౯ లు ఖర్చుపెట్టబడినది.

ఈ సంవత్సరమున సాధారణసభలును, జయంతులును సానుభూతిసభలును కొన్ని జరుపబడినవి. లెక్కలు ఆడిటరుగారిచే తనిఖీ చేయబడినవి.

## శ్రీరామ పుస్తక భాండాగారము
### పూషడం - దివితాలూకా

ఈ భాండాగారము ౨౧-౧౧-౨౯ వ తేదీని స్థాపింపబడినది. ది ౩౧-౮-౩౧వరకు సక్రమముగా నిర్వహింపబడినది. తిరువాత కారణాంతరములచే కొంతకాలము పనిచేయలేదు. తిరిగి ది ౮-౧౨-౩౫ తేదీని పునరుద్ధరింపబడినది. నూతన కార్య నిర్వాహక వర్గపు ఎన్నికలు జరిగినవి. ప్రథమమున ౮౦౪ గ్రంథములుండెడివి. కొంతకాలము పనిచేయక మూలపడి యున్నందున కొన్ని పుస్తకములు పోయినవి; కొన్ని శిథిలమైనవి; ఇప్పుడు ౩౭౫ గ్రంథములే ఉన్నవి. ౧౯౩౬ సం॥రము ఆఖరువఱకు చందాలు వగైరావల్ల రు ౧౧౫-౨-౬ ఆదాయము వచ్చినది. ఇందులో పత్రికలు, భీరువాలు మొదలగు వాటి క్రింద రు ౧౧౦-౩-౬ ఖర్చు పడినది- దిన, వార, మాసపత్రికలు ౯ గ్రంథాలయము నలంకరించుచున్నవి. సంవత్సరాంతమునకు ఇండ్లలో చదువుటకు తీసకొని వెళ్ళిన పుస్తకములు ౮౬౨; సభ్యులసంఖ్య 33; ఈభాండాగార నూతన భవన శంకుస్థాపనము ది ౨౨-౨-౩౭ తేదిని చీరాల వాస్తవ్యులగు రావుబహద్దర్ శ్రీయుత రావుల సుబ్బారావు పంతులుగారు చేసిరి. ఈ భాండాగార ద్వితీయ వార్షికోత్సవము అదే తేదీని శ్రీయుత పచ్చవ పాపయ్యచౌదరిగారి అధ్యక్షతను జరిగెను. పెక్కుమంది ప్రముఖులు ఉపన్యసించిరి. భవన నిర్మాణమునకు రావు బహద్దరు రావుల సుబ్బారావు పంతులుగారు. రు ౨౯౯ లున్ను, శ్రీయుత పచ్చవపాపయ్య చౌదరిగారు రు ౨౧౬ లును, చిన్న పాముల సీతారామయ్యగారు రు ౧౫౬-౦-౦ లును విరాళముల నొసంగిరి. కొందరు విరాళములు వాగ్దానము చేసిరి. కొందరు ఇచ్చివేసిరి.

# మిడుతలదండుపై దండయాత్ర

వ్యవసాయకుని కృషికి విఘాతములు అనేకములు; అందులో మిడుతలదండ్లు ప్రత్యేకము పేర్కొనతగినవి. ఇవి బయలుదేరితే వేలులక్షల సంఖ్యలో బయలుదేరును. అవివాలిన పంటచేలు నాశనమైనవన్న మాటే. ఈ విపత్తునుండి తప్పించుకొనుటకు ఆసియా, ఐరోపా, ఆఫ్రికా మొదలగు అన్నిఖండములవారు ప్రయత్నించుచున్నారు. వీటి పుట్టుక, పెరుగుదల ఎడారులలోమెండు; ఇండియాలో అరేబియా సముద్రతీరమందలి ఇసుకప్రదేశములలోను, మెక్రాను లోను, హిందూదేశపు పెద్దఎడారిలోను ఎక్కువగనున్నవి; ఇవి ఖండాంతరములకుకూడ ప్రయాణము చేయుచుండును. వీటిని ప్రత్యేకముగ గుర్తించుటవలనను, రంగువేసివదలుటవలనను ఇది ఋజువగుచున్నది.

మిడుతలు రసవంతమగు ఆకులను మిక్కుటముగ తినును. పండి ఎండినఆకులకంటె రసవంతమగు ఆకులనుతినినవెంటనే వీటికి ఋతుకాలము త్వరితముగ ఏర్పడును. జొన్న మొక్కజొన్న ఆకులు తినుటవలనకూడ ఇట్లే జరుగును.

మిడుతలబాధనుంచి తప్పుకొనుటకు ఉపాయములను అన్వేషించుటకు కరాచీలో ఒకసంఘమేర్పడియున్నది. ఈ సంఘమువారు మిడుతల స్వభావచర్యలనుగుర్తించి ఏదేశపు మిడుతలు ఎప్పుడు బయలుదేరి ఎక్కడకుచేరునో గుర్తింపకలుగుచున్నారు. ఈవిధముగా వారు ఇండియానుంచి ఇరానుకు,ఇరానునుంచి ఇండియాకు వచ్చిపోవుచున్న మిడుతలదండుల కాలములను నిర్ణయించినారు. ఇతరప్రాంతముల విషయములో కూడ ఇట్లేచేయగలమని తలచుచున్నారు. వివిధ ఖండములవారు పరస్పరసహాయమువల్ల ఈబాధనుంచి బయటపడవచ్చునని ఈ సంఘమువారి అభిప్రాయము.

# గ్రంథాలయ వృత్తాంతములు

## ఆంధ్రజనసంఘము- గ్రంథాలయము, కల్యాణీ.

పై గ్రంథాలయ ౯ వ వార్షికోత్సవము ది ౭-౨-౩౭ తేదీని శ్రీ ప్రతాపగిరి రామమూర్తి ఎం. ఎ., గారి అధ్యక్షతను జయప్రదముగా జరిగెను. బాబు సుభాషచంద్రబోసు గారి పటము బహిరంగపరిచిరి. నూతన సంవత్సరపు ఎన్నికలు జరిగెను.

శ్రీ ప్రతాపగిరి రామమూర్తిగారు, ఎం ఏ. అధ్యక్షులు.
శ్రీ ఎస్. కృష్ణారావుగారు, బి.ఏ. బి.ఇడి. ఉపాధ్యక్షులు.
శ్రీ వాయువేగుల వెంకట సుబ్బారావుగారు. జనరల్ సెక్రెటరీ.

శ్రీ ఆర్. అక్షయముగారు, సహాయకార్యదర్శి.
శ్రీ అశ్వర్థ నారాయణరావుగారు, గ్రంథభాండాగారి.

ఆంధ్రభాషా వ్యాప్తికై పాటుపడుచున్న ఈ సంస్థకు పత్రికాధిపతులును, గ్రంథకర్తలును గ్రంథముల యధికారములును తగిన గ్రంథసహాయము చేయ ప్రార్థించుచున్నారు.

## శ్రీ మహాదేవ గ్రంథనిలయము.

(రిజిష్టర్డు.)

పాందూరు, విశాఖపట్టణము జిల్లా.

ది ౮-౨ ౩౭ తేదీని శ్రీయుత వదగా వేంకటేశ్వర్లు పాందూరు పంచాయతీబోర్డు ప్రెసిడెంటుగారి అధ్యక్షతను ఈ గ్రంథాలయ సామాన్యసభ్యుల సభ జరుపబడి, ఈక్రిందనుదనారించిన ప్రకారము కార్యనిర్వాహకవర్గము ఎన్నుకొనబడినది.

| | | |
|---|---|---|
| శాశ్వతసభ్యులు | మ. రా. | కలగర్ల శంకరమహాదేవశ్రేష్ఠిగారు |
| అధ్యక్షులు | ,, | అల్లంశెట్టి అప్పయ్యగారు |
| కోశాధ్యక్షులు | ,, | మాడుగుల కూర్మయ్యగారు |
| కార్యదర్శి | ,, | అల్లంశెట్టి సూర్యంగారు |
| సహాయకార్యదర్శి | ,, | మాడుగుల అసిరప్పడుగారు |

నలుగురు కార్యనిర్వాహకవర్గ సభ్యులు ఎన్నుకొనిరి.

## ఫ్ర్యాపిల్సు లైబ్రిరి అసోసియేషను,

పెదనిండ్రకొలను

గ్రంథాలయ వార్షికోత్సవములు

పశ్చిమగోదావరి జిల్లా కలెక్టరు

మ॥ రా॥ శ్రీ ఎస్. వెంకటేశ్వరన్ ఎమ్.ఏ.ఐ.సి.ఎస్.

గారధ్యక్షత వహించుట.

తాడేపల్లిగూడెము తాలూకాలో, గ్రంథాలయోద్యమవ్యాప్తికి, ఈసంఘము శ్రీయుత దశిక సుబ్బయ్యగారి ప్రోత్సాహమున, సుమారొక సంవత్సరము క్రిందట నెలకొల్పబడెను. ఈసంఘమును రిజష్టరు చేయించిరి. (౧౮౬౦ సం॥ము ఆక్టుక్రింద) దీనికి శాఖలుగా, జిల్లా యంతటను, గ్రంథాలయములను నెలకొల్పవలెనని యుద్దేశించుచున్నారు. ఇంతవరకు ఉంగటూరు, పెదనిండ్రకొలను, చింతలపూడి గ్రామములలో, గ్రంథాలయములు పెట్టియున్నారు.

ఇవి కమిటి గ్రంథాలయములవంటివే జిల్లా అధికారులు, గౌరవ అధ్యక్షులుగను, గ్రామస్థులు, సభ్యులుగను, గ్రామపాఠశాల ప్రధానోపాధ్యాయుడు కార్యదర్శిగను ఉందురు. ఈ గ్రంథాలయములు, ఉపాధ్యాయులు స్వాధీనములో, పాఠశాలయందే ఉంచబడినవి. పుస్తకములు, విద్యార్థులచే ఇండ్లకు పంపుదురు. రిజష్టరు చేయబడుటవలన, గవర్నమెంటువారు, ఈ గ్రంథాలయములకు, ఏటేట, గ్రాంటులనిచ్చుచున్నారు. ఈ గ్రంథాలయములు, ఉపాధ్యాయుల కృషివలన, చక్కగనే నడపబడుచున్నవి.

## శ్రీ సదాశివరెడ్డి గ్రంథాలయము-ఉంగుటూరు.

ఈ గ్రంథాలయ ప్రథమ వార్షికోత్సవము ది ౨౫-౨-౩౭ వ తేదీని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టరు మ॥ రా॥ శ్రీ. ఎస్. వెంకటేశ్వరన్ ఎమ్. ఏ. ఐ. సి.ఎస్. గారి అధ్యక్షతను జరిగెను. గ్రంథాలయ వార్షికోత్సవములందు కలెక్టరు అధ్యక్షత వహించుట ఈజిల్లాలో ఇదియే ప్రథమము. ఈసందర్భమున డాక్టరు తేతలి సత్యనారాయణమూర్తిగారును, జూనియర్ డిప్యూటీగారును, ఫ్లోర్సుకూలు మాష్టరుగారగు శ్రీసూర్యనారాయణగారును ఉపన్యసించిరి. గ్రంథాలయమునకు ఒక ఖాళీస్థలమును మంజూరు చేయుటకు కలెక్టరుగారు వాగ్దానము చేసిరి.

## శ్రీ రామకృష్ణ గ్రంథాలయము

పెదనిండ్రకొలను.

ఈ గ్రంథాలయ వార్షికోత్సవము ది ౨౫-౨-౩౭ తేదీని పశ్చిమ గోదావరిజిల్లా కలెక్టరుగారి అధ్యక్షతను జరిగెను. బ్యాండువాయిద్యములతో బ్రహ్మాండమగు ఊరేగింపుజరిగెను. నిరక్షరత్వ నిర్మూలనమును గురించి శ్రీ కలెక్టరుగారు ప్రజలను హెచ్చరించిరి. తాలూకా గ్రంథాలయ సంఘాధ్యక్షులగు శ్రీయుత తల్లాప్రగడ భీమేశ్వరరావుపంతులుగారు ఉపన్యసించిరి. అల్పాహారములయిన పిదప ఛాయాపటములతో సభ ఉత్సాహప్రదముగా ముగింపబడెను.

# సంపాదకీయములు

ఖద్దరు సంస్థానమువారి కె. యస్. చార్టరు కంపెనీ, బెజవాడ (వస్తుమార్పిడి శాఖ)లో రిజిస్టరు చేసికొన్న చందాదారులకు వస్తురూపక మగు చందామీఁద మాపత్రిక అందఁగలదు.

మేనేజరు,
గ్రంథాలయ సర్వస్వము.

# గ్రంథాలయ సర్వస్వము

౫—౩—౩౨

## గ్రంథాలయోద్యమమే గ్రామపునర్నిర్మాణోద్యమము

గ్రామపునర్నిర్మాణోద్యమమును గురించిన ప్రయత్నము లనేకములు జరుగుచున్నవి. వ్యాఖ్యలును వ్యాసములును మితిలేక ప్రకటితము లగుచున్నవి. దేశదృష్టి యంతయు ఈయుద్యమముపైనే కేంద్రీకృత మైనది.

* * * *

గ్రామపునర్నిర్మాణోద్యమమునకు రెండు ముఖములు కలవనవచ్చును. మొదటిది గ్రామవాసియొక్క మనస్థితిని పరివర్తన మొనరించి జీవితమునకు ఆదర్శము నేర్పఱచి అనుదిన సౌఖ్యమును అనుభవించుటకు తగినదృష్టిపథమును నిర్మించుట. రెండవది గ్రామసంస్థలను దిద్ది ఈసౌఖ్యసాధనకు పునాదులుగా నొనర్చుట. ఈరెండు ముఖములవర్చస్సును చక్కఁగా తీర్చిననేకాని గ్రామపునర్నిర్మాణము సాధ్యము కాదు.

* * *

నేటిప్రయత్నములలో ఇందలి రెండవభాగమునకే ఎక్కువ ప్రాముఖ్యమీయబడుచున్నది. వీథులూడ్చుట, రోడ్లువేయుట, మురుగుదొడ్లు ఏర్పఱచుట, దీపములు వేయుట, వైద్యసహాయముచేయుట, విద్యాలయము స్థాపించుట, పరపతిసంఘములు నిలుపుట, నవీనవ్యవసాయమార్గముల ప్రదర్శించుట, ఉపకరణముల నొదవించుట, వ్యవసాయముతో కూడ గ్రామపరిశ్రములను — వడకుట, నేత, తేనె సిద్ధముచేయుట ఇత్యాదులను —ప్రోత్సహించుట, విరివిగా ప్రచారమునందున్నవి. శకలములైనచేలను ఏకముగా వ్యవసాయముచేయ ప్రోత్సహించుట, ఆదర్శప్రాయమైన ఇండ్లను నిర్మించుకొనుటకు పురికొల్పుట, తగాదాల పరిష్కారమునకు పంచాయతీల నుపయోగించుకొనుట, త్రాగుబోతుతనమాదిగాగల దుర్వ్యయములను మానుకొనుట - ఇత్యాదిగుణములు గ్రామస్థులకు అలవరచుటకును ప్రయత్నము లగుచున్నవి.

* * * *

ఎన్నిప్రయత్నములు చేసినను ఇదివరలో ఏర్పడిన గ్రామములలోనే, ఘనీభవించినఆచారములు కల ప్రజలమధ్యనే పని జరగవలసియున్నది కాబట్టి ఎంతటిప్రయత్నములును ఎక్కువ ఫలమునియ్య జాలకపోయి ప్రయత్నపడువారు ఒక్కొక్కప్పుడు నిరుత్సాహము పడవలసి వచ్చుచున్నది. పంజాబులో బ్రియెంటు ఆధిపత్యమున జరిగిన మహోద్యమము ఎక్కువ ఫలము నియ్యజాలక పోయినది. దక్షిణమున మద్రాసు ప్రొవిన్షియల్ కో ఆపరేటివ్ సొసైటీవారు చేసిన ప్రయత్నములును ఎక్కువఫలము నీయలేదు. ఇతరప్రయత్నములును ఇట్టివిగనే పరిణమించినవి. ఈకారణముచేత కొందఱు కొందఱు వ్యక్తులు క్రొత్తగా

గ్రామములను కట్టి ఆదర్శప్రాయముగా అచ్చట జీవనము నెలకొల్పి తమదృష్టాంతముచే పరిసరగ్రామముల యభివృద్ధికి తోడుకావచ్చునని ప్రయత్నముల నల్ప నారంభించినారు. ఇవి యన్నియును కర్తవ్యములే. వాంఛనీయములే. శ్లాఘాపాత్రములే.

* * * *

అయిన ఇన్నిటికిని బునాది యగు భావపరివర్తనము, దృష్టిసంస్కారము, చిత్తవికాసము కలుగక పోయినయెడల ప్రయోజన ముండదు. గాంధీజీ సెయోగామ్‌లో ఆదర్శ ప్రాయుడుగా నివాసమేర్పఱచుకొన్నను, మార్తాండములో హ్యాచ్ ప్రయత్నపడినను, గుణదలలో వేంకటకృష్ణయ్య ప్రభృతులు కార్యముసాధింప జూచినను మానవహృదయమును ప్రవేశించి సంవేదనను కలిగించి విజ్ఞానమును వెదజల్లి తృప్తిని స్థాపించి శాంతిని నెలకొల్పి ఆనందమును సిద్ధింపజేయు మనఃపరిపాకమును ప్రవర్తింపజేయుమహాప్రయత్నము చేయకతప్పదు. దానికి గ్రంథాలయోద్యమము తోడ్పడినట్లు, మరియొకయుద్యమము తోడ్పడజాలదు. గ్రంథాలయోద్యమమన పట్టి గ్రంథసామగ్రిని సమకూర్చి బీరువాలు నింపుటకాదు. మానవుని వికాసమును విజృంభింపజేయుటకు చక్షురింద్రియ శ్రోత్రేంద్రియముల మూలకముగా హృదయమునంటి తత్పరివర్తనమును కావించు మహాప్రయత్నము. గ్రంథావలోకనము గ్రంథశ్రవణము సర్వలలితకళానుభవము, సద్గోష్ఠి సత్సహవాసములమూలకముగా గ్రామప్రజను నుత్తేజితులుగా గావించుట గ్రంథాలయోద్యమ మహోద్దేశమగుటచే గ్రామ పునర్నిర్మాణ సమస్యయంతయు నిందిమిడియున్న దనవచ్చును. నేడు జరుగు ప్రయత్నములలో గ్రంథాలయోద్యమమునుగూడ జంటచేసినయెడల అట్లననేల? గ్రంథాలయమును వీని కన్నిటికిని ప్రథమాధారము గావించినయెడల ఫలసిద్ధి కలుగుననుటకు సందేహములేదు! కావుననే గ్రంథాలయోద్యమమే గ్రామ పునర్నిర్మాణోద్యమ మని గట్టిపలుకు పల్కితిమి. శుభం బగుగాక!

## నూతనయుగ చిహ్నములు.

ఫిబ్రవరి 17 వ తేదీనాడు కలకత్తా సర్వకళాపరిషత్తు స్నాతకోత్సవము జరిగినది. అప్పుడు శ్రీ రవీంద్రనాథటాగోరు ఆచార్యత్వ మంగీకరించి యుపన్యసించిరి. ఆప్రాంతపు గవర్నరు సర్ జాన్ ఆండర్సను అధ్యక్షత వహించెను.

* * * *

ఆ సందర్భమున మూడు క్రొత్తమార్పులు ఆ యూనివర్సిటీ జీవితము నందు జరిగినవి. అందులో రెండు మార్పులు మనకు విశేషములుగా దోచవు. కలకత్తా విశ్వవిద్యాలయ పట్టప్రదాన సందర్భమున నుపన్యసించుటకు ఆచార్యపదవికి ఆ సంస్థకు సంబంధింపని వారిని ఇదివరలో పిలిచి యెఱుగరట! ఇప్పుడు రవీంద్రుని పిలిచినది గొప్పయట! రెండవ మార్పు యేమందురా? పట్టభద్రులు ధోవతి కట్టుకొని హాజరగుటకు అనుమతి దొరకినదట! ఎంతో పేరైన కలకత్తా విశ్వవిద్యాలయమునం దింతవరకును ధోవతికే తావులేక పోయినదే! ఎంతటి దాస్యము మనది! దక్షిణదేశమునకీ పరిభవము కలుగలేదు.

* * * *

మూడవ మార్పు అతిముఖ్యమయినది. శ్రీరవీంద్రుడు తన యుపన్యాసమును బంగాళీ భాషలోనే చేసినాడు. విశ్వకళాపరిషత్తు వార్షికోత్సవమున నంతదనుక దేశభాషలకు తావీ

దేశమునందుండలేదు. పేరున కాంధ్రవిశ్వకళా పరిష త్తేర్పడినను మొదటినుండి తుదివరకును ఆంగ్లమే మనకు గతియైయున్నది. సన్మార్గమును పట్టిన కలకత్తా విశ్వవిద్యాలయమును సన్మార్గము నుపక్రమించిన మహా కవియు సర్వభారత దేశాభినందనములకును పాత్రులు. ఇక ముందైనను ఇతర సర్వకళాపరిషత్తులు తెలివినందు గాక! కాంగ్రెసువారి మంత్రిత్వమున నీమార్పు కలుగుగాక! మాతృభాషాధారక బోధయు ప్రోత్సహితమగు గాక!

* * * *

ఈ విషయమును రవీంద్రుడు గట్టిగా నొక్కినాడు. పరభాష మూలకముగా వడియ గట్టిన విజ్ఞానము 'విటమినులు', అనగా ప్రాణాధారక బీజశక్తి, నశించి చెత్తగా పరిణమించుచున్నదనినాడు. మనము పండ్లతో నమలి మన దేహమున పుట్టు జీర్ణద్రవములతో కలియుటకవకాశ మిచ్చినప్పుడే మనము తినునట్టి యాహారము దేహమునకు పుష్టినిచ్చును. అట్లే మాతృభాషా మూలక శిక్షణము వైజ్ఞానిక పుష్టికి బునాది. ఆపునాది పడనందున మనమెంగిలికూడు తినిన వెంగలులైనాము. అంతేకాక ఇతర భాషాధారక విద్యనేర్పడముతో మన మహాజనమును తృణీకరించి పారవేయుటయై పోయినది. ఆంగ్లాధారవిద్యాపోషణ కతమున మనదేశమునందలి విద్యావంతులు సహారా యెడారిలోని పచ్చపట్టులవలె అతిపలుచనైనారు. ఇవి రవీంద్రుని మహోపన్యాసములోనిమణులు.

* * * *

ఇట్టివాక్యములను వెదజల్లి అతడు యువకులను ప్రబోధించినాడు. తామసకప్రవృత్తియైన పరాశ్రయమును విదలించి వైవవలసినది. అంతఃశత్రువులనణంచి మనయందు పెరిగిన దురాచారముల పెకలించి పడవేయునది. బురదలో పొరలు వరాహజీవనము విడిచి స్వశక్తినిర్మాణ కార్యక్రమము నవలంబించునది. అప్పుడు పరుల నెదిర్చినిలుచుట సులువగును అని హెచ్చరించి నేడు ప్రపంచప్రాణహారమయి తోచు పాశ్చాత్య నాగరక పరిణామమును వర్ణించి తద్దాస్యమును నిరసించి గుణమును గ్రహింపవలెనని కోరినాడు.

* * * *

సర్వకళాపరిషదుపన్యాసములలో నీయుపన్యాసము నూతనయుగము నుపక్రమించుచున్నదని వేరుగ వ్రాయనేల?

* * * *

బర్మాశాసనసభవారు మాతృభాషలో నుపన్యసించు నధికారము కోరుటయు గమనింపదగినదే.

## నిరక్షరత్వ నిర్మూలనము

జబ్బల్పూరులోని రాబర్ట్సన్ కాలేజివారు పరిసరగ్రామములలోని ప్రజలయందు అక్షరజ్ఞతను అభివృద్ధిపరచి నిరక్షరత్వమును నిర్మూలించుటకు తమ కాలేజినుండి విడుదలై నిరుద్యోగులుగానున్న విద్యార్థుల నుపయోగించుచున్నారట. వారికి ఏదో కొంత నామకార్థపు భృతి నిచ్చుచున్నారట. స్కీమును సిద్ధముచేసి ప్రచారము నందిడినారట. ఎంత సుదినము! మేమెంతో కాలమునుండి యిచ్చుచుండిన సలహాకు నేడే ప్రత్యుత్తరము మధ్యరాష్ట్రముల నుండి వచ్చినది మన రాష్ట్రమునను ఇట్టి కార్యక్రమమునుపక్రమించువారుందురా?

# ఏలూరు అన్నదానసమాజము — Annadanasamajam, Ellore.

ఏలూరు, అన్న, వస్త్ర, వైద్య, విద్యాదానసమాజము 1913 సం॥ రమున స్థాపింపబడెను. ప్రభుత్వమువారు స్థలము ధర్మముగ నొసంగిరి. మ. రా. శ్రీ బొమ్మా రత్నంగారి ద్రవ్యసహాయమున భవనము నిర్మింపబడెను. ఇందు ప్రతిదినము అశక్తులకు అన్నదానము జరుగుచున్నది. ప్రతిసంవత్సరము 15 డిశంబరున బీదలకు వస్త్రదానము జరుగుచున్నది. వేసవికాలమున మంచినీళ్ల చలివేంద్రలు పెట్టబడుచున్నవి. వైద్యదానము ప్రతిరోజు సాయంకాలము సమాజమువద్ద జరుగుచున్నది.

ఒకరోజు అన్నదానమునకు రు 60 లు ధర్మమిచ్చిన స్థిరాస్తులవల్ల వచ్చే ఆదాతో వారు కోరిన తేది 1 రోజున బీదలకు అన్నదానము జరుగును. వస్త్రదానము శాశ్వతనిధి ధర్మము రు 10 లు లగాయతు ఈయవచ్చును. ధర్మములకు రశీదులను, శాశ్వతనిధి ధర్మములకు రసీదులతోసహా పట్టాలను 5 గురు శాశ్వతధర్మకర్తలు (రు 500 దాతలు) సంతకములతో నిచ్చెదరు. ఎల్లరు సహాయపడ గోరుచున్నాము. ఇతర వివరములకు:—

రావుబహద్దరు, మోతే గంగరాజు జమీందారుగారు
కొత్తమాసు సీతారామయ్యగారు, (సోల్‌ట్రస్టీలు)
పనుమర్తి పురుషోత్తంగారు, (ప్రెసిడెంటు)
మద్దుల వెంకట చినరాజుగారు, (వైస్‌ప్రెసిడెంటు)
నున్నా గంగరాజుగారు, (వైస్‌ప్రెసిడెంటు)
కందుల రామయ్యగారు, (సెక్రటరీ)

} శాశ్వతధర్మకర్తలలోనివారు

---

## ఏలూరు, హిందూ యువజనసంఘము
## Youngmen's Hindu Association, Ellore.

ఈగ్రంథాలయము 1904 సం॥రమున స్థాపింపబడెను. 1918 సం॥రము సంఘమురిజస్టరు అయినది. 1928 సం॥రము మ. రా. శ్రీ రా. బ. మోతే గంగరాజు జమీందారుగారి ద్రవ్యసహాయమున నూతన దివ్యభవనము (రు 50,000 లు వెచ్చింపబడి) నిర్మింపబడినది. ఇందు దిన, వార, పక్ష, మాసపత్రికలు, ఆంగ్ల, ఆంధ్రభాషలయందు వచ్చుచున్నవి. ఆంగ్ల, ఆంధ్ర, సంస్కృత గ్రంథములు సుమారు 13 వేలవరకు గలవు. మ్యాజిక్‌లాంతరు, వ్యాసరచన పోటీపరీక్షలు, విషయనిర్ధారణ సభలు, వక్తృత్వపోటీపరీక్షలు ప్రతిసంవత్సరము జరుపుచు అందుత్తీర్ణులకు బహుమతు లొసంగబడుచున్నవి. ఇంకను గ్రంథములు, పత్రికలు తెప్పించవలసినవి యున్నవి. ఎలక్ట్రిసిటి, రేడియో అవసరము. ప్రతిసంవత్సరము ఆదాయమునకు మించిన వ్యయమగుచున్నది. కాన ఎల్లరు శక్తికొలది సహాయపడుడు. ధర్మములకు రశీదులను శాశ్వత ధర్మములకు రశీదులతోపాటు పట్టాలను, 5 గురు శాశ్వతధర్మకర్తల (రు 500 దాతలు) సంతకములతో నిచ్చెదరు. క్యాటలాగులు అచ్చువేయబడెను.

ఇతర వివరములకు:—

రావుబహద్దరు, మోతే గంగరాజు జమీందారుగారు, (ధర్మకర్తృసభాధ్యక్షులు)
మద్దుల వెంకట చినరాజు శ్రేష్ఠిగారు, (ధర్మకర్తృసభాగౌరవకార్యదర్శి)

RSVM01 A 104

Grandhalaya Sarvasvam—Registered No. M 1714. 64


# ఓ రి యం ట ల్

## గవర్నమెంటు సెక్యూరిటీలైఫ్ అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్

స్థాపితము 1874. హెడ్ఆఫీసు : బొంబాయి.

**1935** నివేదిక — సంగ్రహము.

| | | | |
|---|---|---|---|
| జారీచేసిన క్రొత్త పాలిసీలు | రూ. 8,89,89,149 | చెల్లించిన క్లెయిముల మొత్తం | రూ 17,43,21,855 |
| సాలీనా ఆదాయము | „ 3,49,16,412 | పెరిగిన ఫండు మొత్తములు | „ 17,01,62,491 |
| అమలులోనున్న పాలసీలు | „ 59,25,32,038 | | |

ఈపైన తెలుపబడిన అంకెలు ఓరియంటల్ యొక్క ప్రజాదరణ, కంపెనీస్థిరత్వమునుగూర్చి వేనోళ్ళ చాటుచున్నవి.

ప్రజాదరణబొంది దినదినాభివృద్ధిగాంచుచున్న ఈహైందవ భీమాసంస్థలో మీజీవితము భీమా చేసికొనుటకు ఆలసింపవలదు.

వివరములకు : పి. హెచ్. గుప్త, బార్-ఎట్-లా సెక్రటరీ,ఉత్తరజిల్లాలు,, గొడేవారివీథి, విశాఖపట్టణము. లేక ఈక్రింద ఉదహరింపబడిన కంపెనీ కార్యాలయములకు వ్రాయవచ్చును.

ఆగ్రా, అజ్మీర్, అహమ్మదాబాద్, అలహాబాద్, అంబాల, బెంగుళూర్, బెలియేలీ, బెల్లారి, కలకత్తా కాలికట్, కోయంబత్తూరు, కొలంబో, ఢక్కా, ఢిల్లి, గౌహతీ,గుంటూరు,జల్గాను,జల్పాయిగురి, జబ్బల్‌పూర్ కరాచీ, కోలాలంపూర్, లాహోరు, లక్నో, మాండలీ, మధుర, మెర్కారా, మొంబాసా, నాగపూరు,పాట్నా, పూనా, రాయపూరు, రాజసాహి, రాంచీ, రంగూన్, రావల్పిండి, సింగపూర్, సుక్కూర్, తిరుచునాపల్లి, తిరువనంతపురము, విశాఖపట్టణము.

(Oriental)


# Ellore Gosamrakshana Samithi.

# ఏలూరు గోసంరక్షణ సమితి, స్థాపితము 1918.

ది 22-9-36 న ఈ సంఘము రెజిస్టరయినది.

ఈ సమితియందు దిక్కులేని గోవులు రక్షింపబడును. పాలు ఉన్నయెడల చంటిబిడ్డలకు, దైవపూజలకు, బీదలకు ఉచితముగ నిచ్చెదరు. పచ్చిగడ్డి నిమిత్తము బీడుభూమి కొనవలసియున్నది. మంచిస్థితిలోనికివచ్చిన గోవులను గృహస్థులకు అమ్మెదరు. గోశాలనిమిత్తము స్థిరమైన స్థలము అవసరము. ధర్మములకు రశీదులు, శాశ్వతనిధి ధర్మములకు రశీదులతోసహా అయిదుగురకు తక్కువగాని శాశ్వత ధర్మకర్తల [ రు 500 దాతలు ] సంతకములతో పట్టాలనిచ్చెదరు. అభిమానులెల్లరు శక్తికొలది శాశ్వతనిధిధర్మములేకాక వార్షికమామూళ్లుగను, నెల చందాలుగను వరిగడ్డి, తవుడు, విరాళములుగను సహాయపడి యీ సమితి అభివృద్ధికి తోడ్పడ గోరుచున్నాము.

గోసంరక్షణసమితి ప్రచురణములకు, రూల్సుబుక్కులకు, రిపోర్టులు మున్నగువానికి:—

ఏలూరు
5–10–1936.

రా॥ బ॥ మోతే గంగరాజు జమీందారుగారు, ( ప్రెసిడెంటు, ట్రస్టి. )
మద్దుల వెంకట చినరాజుశ్రేష్ఠిగారు, ( వైస్ ప్రెసిడెంటు, ట్రస్టి. )
పోలిశెట్టి గోపాలస్వామిగారు, ( సెక్రెటరి, ట్రస్టి. )

బెజవాడ ఆంధ్రగ్రంథాలయ ముద్రాక్షరశాలయందు కుందా లక్ష్మీనరసయ్యగారిచే ముద్రింపబడినది.

మవసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

| | |
|---|---|
| పుస్తకం సంఖ్య | RSVM07A 164 |
| పుస్తకం పేరు | [illegible] |
| తారీఖు | 7/6/24 |
| ముందు అట్ట | yes |
| వెనుక అట్ట | yes |
| మొత్తం పేజీలు | 47 |
| పెద్ద సైజు పేజీలు | NO |
| ఖాళీ పేజీలు | NO |
| లేని పేజీలు | NO |
| తయారు చేసినది | Hema |
| పేజీలు విడదీసినది | Hema |
| స్కాన్ చేసినది | Sandhya |
| పరీక్ష చేసినది | pragathi |
| పేజీలు పరిచూసినది | |
| బైండింగు చేసినది | |
| ప్యాకింగు చేసినది | |
| స్కాన్ చెయ్యనివి | |
| తప్పులు | NO |
| పరిస్థితి | Good |